ఈనాడు
ప్రకాశం
శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు

పల్లె నాడి ఎలా ఉంది?



■ రోగులను గుర్తించే యత్నం ■ డిసెంబరులో మొదలు
■ అత్యధికుల్లో రక్తపోటు, మధుమేహం ■ చికిత్స కోసం వైద్యశాఖ కార్యక్రమం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్యశాఖ పల్లెనాడి పట్టేందుకు వినూత్న కార్యక్రమం చేపట్టింది. గ్రామీణ ప్రజల్లో ఏ వయసు వారు ఎలాంటి వ్యాధులతో బాధపడుతున్నారు, వారికి సత్వర వైద్యం అందించడానికి తీసుకోవాల్సిన చర్యలే ప్రధాన లక్ష్యంగా సూక్ష్మస్థాయి నుంచి సమాచారం సేకరించడానికి విలేజ్ హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలు చేయాలని రెండు నెలల క్రితం ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో అందరికన్నా ముందుగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ డిసెంబరు నెలకు సంబంధించిన గ్రామ ఆరోగ్య నివేదికలను రూపొందించి ప్రభుత్వానికి పంపించింది. చంద్రన్న సంచార వాహనాల వద్దకు వైద్యం కోసం వచ్చే వారి నుంచి వ్యాధుల సమాచారాన్ని సేకరించారు. చంద్రన్న వాహనాలు వెళ్లని గ్రామాల్లో వైద్యాధికారుల, ఏఎన్‌ఎంలు, హెల్త్ సూపర్‌వైజర్ల ద్వారా వివరాలు రాబట్టారు.

అందుబాటులో సమగ్ర సమాచారం

గ్రామ ఆరోగ్య నివేదికల్లో వ్యక్తులవారీగా సమగ్ర సమాచారం ఉంటుంది. రోగి ఎలాంటి వ్యాధులతో బాధపడుతున్నాడు? శస్త్రచికిత్స మిగతా 15లో »

గుండె చెరువు!



● ఈ రైతు పేరు బత్తుల మారుతీరావు. హేచరీ నుంచి రొయ్యపిల్లలు తీసుకువచ్చారు. వీటి కోసం రూ. 70 వేలు, విద్యుత్తుకు రూ. 30 వేలు, మేత కోసం రూ. 60 వేలు... ఇంకా కూలీల ఖర్చు... అంతా కలిసి రూ. 2 లక్షల పెట్టుబడితో రెండెకరాల్లో ఆక్వా సాగు ప్రారంభించారు. 23 రోజుల్లోనే పిల్లలన్నీ చనిపోయాయి. సాగు తొలి దశలోనే ఈ రైతు రూ. 2 లక్షలు నష్టపోయి దిగులుగా ఉన్నారు.



● ఈయన పేరు దుగ్గినేని రవి. టంగుటూరు మండలం పసకుదురులో ఆరెకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. ఇప్పటి వరకు అయిదు సార్లు హేచరీల నుంచి రొయ్యపిల్లల్ని తీసుకువచ్చారు. ఒక్కసారి కూడా తగిన నాణ్యత రాలేదు. మొదటిసారి 45 రోజుల్లోను, ఇటీవల 30 రోజుల్లోను చాలా పిల్లలు చనిపోయాయి. హేచరీల్లో తగిన నాణ్యత ప్రమాణాలు పాటించని కారణంగా రెండేళ్లలో రూ. 15 లక్షలకు పైగా నష్టపోయానని ఆయన ఆవేదన చెందుతున్నారు.

● రొయ్యల రైతులకు కన్నీళ్లు
● జిల్లాలో రూ. ౬౦౦ కోట్లకు పైగా నష్టం...!
● సీఏఏ పర్యవేక్షణ లేక నాణ్యత ఇష్టారాజ్యం

ఈనాడు డిజిటల్‌– ఒంగోలు: జిల్లాలో ఒకప్పుడు తిరుగులేని విధంగా సాగిన ఆక్వాసాగు ఇప్పుడు తిరోగమనంలో ఉంది. ప్రకృతి పగ పట్టడం ఓ కారణమైతే, వచ్చిన ఉత్పత్తికి ధరలు అందకపోవడం... ఆక్వాసాగుపై పర్యవేక్షించాల్సిన శాఖలు సమన్వయం చేయకపోవడం మరో కారణం. రొయ్యపిల్లల్లో తగిన సామర్థ్యం, నాణ్యత లేకపోవడం జిల్లాలో ఆక్వాసాగుకు పెద్ద దెబ్బగా మారింది. ఏడాది కాలంలో రూ. 600 కోట్లకు పైగా పెట్టుబడులను ఈ కారణంగానే రైతులు నష్టపోయారు.

ఎంపెడా... సీఏఏ... మత్స్యశాఖ... ఎవరికీ పట్టదే!

ఆక్వా రైతులకు అండగా నిలవాల్సిన శాఖలు పట్టించుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించాల్సిన మత్స్యశాఖ కాగితాల లెక్కలకు..., అనుమతుల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన సీఏఏ(కోస్తా ప్రాంత ఆక్వాసాగు అథారిటీ) పట్టింపు లేక... వీటిని నియంత్రించాల్సిన ఎంపెడా (మెరైన్ ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ) పర్యవేక్షణ లేకపోవడంతో మిగతా 15లో »



జిల్లాలో మొత్తం హేచరీలు : 26
హేచరీల ఉత్పత్తి సామర్థ్యం : ఏటా 6 వేల మిలియన్లు
జిల్లాలో రొయ్యలసాగు విస్తీర్ణం : 18 వేల హెక్టార్లు
సాగుకు అవసరమైన పిల్లలు : ఏటా 9 వేల మిలియన్లు

ఈ లెక్కలు గమనిస్తే... జిల్లాలో అవసరాల మేరకు ఉత్పత్తి చేసే సామర్థ్యం హేచరీలకు లేదని అర్థమవుతోంది. అదనంగా ఏటా 3 లక్షల పిల్లలు కావాలి. కానీ ఈ హేచరీలే అదనపు పిల్లల్ని కూడా ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ క్రమంలో నాణ్యత ప్రమాణాలను గాలికొదిలేస్తున్నాయి. వీరు సరఫరా చేసే నాసిరకం పిల్లలు రైతుల పొట్ట కొడుతున్నాయి. వీటన్నిటినీ అదుపులో పెట్టాల్సిన సీఏఏ వార్షిక తనిఖీలకు తప్ప... ఇతర విషయాల్లో పర్యవేక్షణ ఉండడం లేదు.

ఉసురు తీసిన వ్యసనాలు



రాజేశ్వరరెడ్డి, సౌమ్య(పాతచిత్రం)

■ ఇద్దరు పిల్లలు సహా దంపతుల ఆత్మహత్య
■ విశాఖలో దుర్ఘటన... మృతుడిది కనిగిరి
■ అన్న కూతురి కిడ్నాప్ కేసులో నిందితుడు
■ ఆర్థిక ఇబ్బందులతో విషాదాంతం

కనిగిరి, న్యూస్‌టుడే: ఉన్నత కుటుంబం... తండ్రి విశ్రాంత ఉపాధ్యాయుడు... అన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు... ఆర్థికంగా కూడా ఫర్వాలేని స్థితి. ఇన్ని అనుకూలతలు ఉన్న ఆ కుటుంబంలో చిన్నకొడుకు దారి తప్పాడు. చెడువ్యసనాలకు లోనై జీవితాన్ని గుల్ల చేసుకున్నాడు. చివరకు భార్యాపిల్లలతో సహా విశాఖలో బలవన్మరణం చెందాడు. విశాఖపట్నంలోని ఆరిలోవ ప్రాంతంలో నివసిస్తున్న దేవిరెడ్డి రాజేశ్వరరెడ్డి గురువారం రాత్రి భార్యతో సహా ఉరి వేసుకుని మృతి చెందాడు. వీరికి ఏడేళ్ల కుమారుడు, ఐదేళ్ళ కుమార్తె ఉన్నారు. పిల్లలిద్దరికీ ముందే విషమిచ్చి చంపినట్లు స్పష్టమవుతోంది. రాజేశ్వరరెడ్డి స్వస్థలం కనిగిరి. స్థానిక కొత్తపేటలోని సొంత ఇంట్లో అతడి తల్లితండ్రులు, అన్న ఇక్కడే నివసిస్తున్నారు. ఉన్న డబ్బంతా కాజేసుకుని చివరికి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి ఊరు కాని ఊరిలో భార్యాపిల్లలతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా కలకలం రేపింది. కనిగిరి కొత్తపేటకు చెందిన దేవిరెడ్డి అనంతరెడ్డి, మహాలక్ష్మమ్మల రెండో కుమారుడు రాజేశ్వరరెడ్డి కనిగిరిలో ఐటీఐ చదివాడు, తర్వాత అతడి తల్లితండ్రులు పట్టణంలోనే ఓ దుకాణం పెట్టించారు. నర్సరావుపేటకు చెందిన సౌమ్యనిచ్చి వివాహం చేశారు. కానీ రాజేశ్వరరెడ్డి బెట్టింగులు, జూదం ఇతర అలవాట్లకు బానిసై అప్పుల పాలయ్యాడు. క్రమంగా ఆర్థిక సమస్యలతో



అన్న కుమార్తెను కిడ్నాప్ చేసిన సమయంలో పోలీసుల అదుపులో రాజేశ్వరరెడ్డి(మధ్యలో వ్యక్తి)

దుకాణం కూడా మూసేసి, విజయవాడకు మకాం మార్చాడు. అక్కడ ఓ ప్రయివేటు కంపెనీలో పని చేసేవాడు. అయినా చెడు అలవాట్లు మానుకోలేకపోయాడు. డబ్బు కోసం కుటుంబ సభ్యులతో ఘర్షణకు సిద్ధపడ్డాడు. తనకు ఆస్తి అంతా పంచలేదని, సోదరుడు శ్రీనివాసరెడ్డి(ప్రభుత్వ ఉపాధ్యాయుడు)కే ఇచ్చారని ఆరోపిస్తూ తరచూ తల్లితండ్రులతో గొడవ పడేవాడు. గతంలో డబ్బు కోసం విజయవాడకు చెందిన మిత్రుల సాయంతో మిగతా 15లో »

పిల్లల్ని చంపేశాం... మేమూ చనిపోతున్నాం...

◆ చివరిసారిగా సౌమ్య ఫోన్

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పిల్లలిద్దర్నీ చంపేశాం... మేమూ చనిపోతున్నాం...' అంటూ రాజేశ్వరరెడ్డి భార్య సౌమ్య చివరిసారిగా చెన్నైలో ఉన్న తన కన్నవారితో ఫోన్లో మాట్లాడిందని సమాచారం. కాసేపటికే దంపతులిద్దరూ ఉరి వేసుకుని మృతి చెందారు. ఆరిలోవ ముస్తాఫా కాలనీలో గురువారం సాయంత్రం ఈ విషాదం చోటు చేసుకుంది. కనిగిరి ప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చిన వీరు ఇరుగు పొరుగు వారితో అంటీ ముట్టనట్లే ఉండేవారని సమాచారం. భార్యాభర్తలు గొడవ పడిన దాఖలాలు ఎప్పుడూ లేవని చుట్టుపక్కల వారు చెబుతున్నారు. ఆత్మహత్యలు జరిగిన ఇంటిలో పోలీసులు పరిశీలించగా, రాజేష్ మద్యం తాగినట్లు ఆనవాళ్లు కనిపించాయి. ముందుగానే పిల్లల్ని చంపినట్లు తెలుస్తోంది. సౌమ్య తల్లితండ్రులు తమ కుమార్తె నుంచి ఫోన్ రాగానే ఆందోళనతో ఆరిలోవ సీఐకి ఫోన్ చేసి సమాచారం అందించారు. దీంతో రాత్రి ఏడున్నర గంటల ప్రాంతంలో పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. చిరునామా తెలియక చాలా సేపు వెతికారు. ఎట్టకేలకు తొమ్మిది గంటలకు ఆ ఇంటిని కనుక్కున్నారు. తలుపులు వేసి ఉండడంతో పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. భార్యాభర్తలు ఎదురెదురుగా ఉరికి వేళ్లాడుతుండగా, మంచంపై నిద్రిస్తున్న స్థితిలో పిల్లలిద్దరి మృతదేహాలు ఉన్నాయి. సౌమ్య తన తండ్రికి మిగతా 15లో »

పెద్దల చెలగాటం... బాలుడికి అపాయం

● విద్యార్థి అపహరణతో ఒంగోలులో కలకలం
● రూ.70 లక్షలు డిమాండ్ చేస్తున్న కిడ్నాపర్
● అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే



ప్రణవ్ (పాతచిత్రం)

పెద్దల మధ్య వ్యాపార విభేదాలు ఓ బాలుడికి అపాయంగా పరిణమించాయి. డబ్బు లావాదేవీల్లో తలెత్తిన కక్షలు అభం శుభం తెలియని పసివాడి అపహరణకు దారి తీశాయి. తమకు సొమ్ము ఇస్తేనే బాలుడిని వదులుతామని కిడ్నాపర్లు ఫోన్లో బెదిరిస్తుంటే... పిల్లవాడి తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. ఒంగోలులో ఒక విద్యార్థిని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన గురువారం తీవ్ర కలకలం రేపింది. జిల్లావ్యాప్తంగా పోలీసులను అప్రమత్తం చేసింది. స్థానిక లాయర్‌పేట సాయిబాబా గుడి వెనుక వైపు నివసించే డెయిరీ నిర్వాహకుడు గుర్రం ప్రసాద్ కుమారుడు ప్రణవ్(11) గురువారం సాయంత్రం 4.30 గంటల సమయంలో అపహరణకు గురయ్యాడు. పెళ్లూరులోని సాయిబాబా సెంట్రల్ స్కూల్‌లో చదువుతున్నాడు. గురువారం సాయంత్రం ప్రణవ్ పాఠశాల బస్సు దిగి ఇంటికి నడిచి వెళ్తుండగా అగంతకుడు ఒకరు ఆ కుర్రాడిని అపహరించాడు. కొద్దిసేపటి తర్వాత బాలుడి తండ్రికి గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. మీ కుమారుడిని తాము అపహరించామని, రూ. 70 లక్షలు ఇస్తేనే వదిలి పెడతామని అల్టిమేటం జారీ చేశాడు. ఈ విషయం పోలీసుల దృష్టికి తీసుకెళ్తే ప్రణవ్‌ను చంపేస్తామని తీవ్రంగా బెదిరించాడు. దీంతో ప్రసాద్ కుటుంబీకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వెంటనే రంగంలోకి దిగారు. నగర డీఎస్పీ బి. శ్రీనివాసరావు హుటాహుటిన ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. బాలుడి కుటుంబీకుల నుంచి వివరాలు సేకరించారు. నగరంలోని మిగతా 15లో »

నీరొదిలారా! గుండె జారినట్లే!!

అద్దంకి బ్రాంచి కెనాల్ ఆధునికీకరణ పనులు ముందుకు సాగక సాగర్ నీరు వదిలినప్పుడల్లా అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. చివరి సాగుభూములకు నీరందించాలనే తపనలో అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు. నీరు చివరికి వెళ్లకపోతే రైతుల ఒత్తిడి.. గండ్లు పడితే ఉన్నతాధికారుల మందలింపులు, నిరంతరంగా వారి పరిశీలనల మధ్య తలలు పట్టుకుంటున్నారు. బలహీనంగా ఉన్న సాగర్ కాలువ గట్లు ప్రవాహ ఒరవడికి ఎప్పుడు గండ్లు పడతాయో, ఎగువ రైతులు ఎప్పుడు ఏ గట్టుకు ఎక్కడ గండి కొడతారోనన్న ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. ఆధునికీకరణ పనులు పూర్తయితే గట్లు పటిష్టం అవుతాయని, ఈ ఒత్తిడి కొంతైనా తగ్గుతుందని వారంటున్నారు.



సాగర్ కాలువలో ప్రవాహం జోరు

- ❖ సాగర్ కాలువ ఆధునికీకరణ లేక ఇక్కట్లు
- ❖ ఒత్తిడితో తల పట్టుకుంటున్న అధికారులు


అద్దంకి, న్యూస్‌టుడే :

సాగర్ కుడికాలువ పరిధిలో ప్రకాశం జిల్లా సరిహద్దు 18/0 నుంచి 37/0 వరకూ ఉండగా సంతమాగులూరు మండం అడవిపాలెం నుంచి మార్టూరు మండలం బొల్లాపల్లి మధ్య అక్కడక్కడా ఆధునికీకరణ పనులు చేయించారు. ఇంకా 25 కి.మీ. మేర పనులు చేయాల్సి ఉంది. ఇందుకు ఎన్నెస్పీ అధికారులు రూ.వంద కోట్లతో ప్రతిపాదించినా నిధులు మంజూరు కాలేదు. ఈ నేపథ్యంలో ఎపుడు నీరు అధికంగా విడుదలైనా అధికారులు, సిబ్బందిలో ఆందోళన పెరిగిపోవడం సాధారణమైంది.

◗ 2011లో రూ.1100ల కోట్లతో సాగర్ కాలువ ఆధునికీకరణ పనులను ప్రారంభించారు. అద్దంకి మేజరు కాలువ 18/0 రాయి నుంచి 37/0 రాయి వరకూ విస్తరించి ఉంది. ప్రారంభం నుంచి 28/0 రాయి వరకూ ఇంకా 25 కి.మీ పనులు చేయాల్సి ఉంది.

ఎలుక కలుగులే గండ్లుగా...

పనులు జరగని ప్రాంతంలో ఎలుకల కలుగులు, తుమ్మచెట్ల వేళ్ల రంధ్రాలు అధికంగా ఉన్నాయి. వీటి నుంచి కాలువలో నీరు లీకవుతోంది. అవి క్రమంగా పెరిగి పెద్దవైతే గండ్లు పడుతున్నాయి. గండి పడినపుడు తాత్కాలికంగా పూడ్చి వేసి, నీటిసరఫరా పునరుద్ధరించినా... తరువాత పట్టించుకోకపోవడమే ఈ దుస్థితికి కారణమని రైతులు అంటున్నారు.



కొమ్మినేనివారిపాలెంలో గండి పడి నీరు వృథాగా పోతున్న దృశ్యం (పాతచిత్రం)



ఇసుక బస్తాలు వేయడంతో నీటిధాటికి నిలిచిన కాలువగట్టు

నీరు వృథా అవుతోంది



సాగర్ కాలువ సిమెంటు లైనింగ్ పనులు పూర్తి కానందున ఎన్నోపర్యాయాలు గండ్లు పడ్డాయి. తొలుత మేమే చూసి అధికారులకు సమాచారం ఇస్తున్నాం. కాలువ సామర్థ్యానికి మించి నీరు సరఫరా అయినపుడల్లా గండ్లు పడుతున్నాయి. దీనికి సరైన పరిష్కారం ఆధునికీకరణే.

–మర్రెడ్డి రాఘవరెడ్డి, రైతు, వల్లాపల్లి

తీరని నష్టం



గండ్లు పడిన సమయంలో రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. మేజరు కాలువల్ని ఆధునికీకరించ లేదు. మైనరు కాలువల్లో పూడిక, పిచ్చిచెట్లు పెరిగి నీరు అందడం లేదు. అన్ని కాలువల్ని ఆధునికీకరించాలి.

–చింతా వెంకటేశ్వరరెడ్డి, నీటిసంఘం అధ్యక్షుడు

రూ.వంద కోట్లతో సిఫార్సు

సాగర్ కాలువ ఆధునికీకరణ పనులు ఇంకా 30 కి.మీ. వరకు పూర్తి చేయాలి. 18/0 నుంచి 37వ మైలు వరకు అద్దంకి బ్రాంచి కాలువ పరిధి విస్తరించి ఉంది. ఒక్కోసారి గుంటూరు జిల్లా రైతులు వినియోగం నిలిపివేయడంతో నీరు మొత్తం అనుకోకుండా అకస్మాత్తుగా వస్తుంది. ఇలాంటి సమయాల్లో కాలువల పనులు పూర్తయి ఉంటే... ఎలాంటి ఇబ్బందీ ఉండేది కాదు. రూ.100 కోట్లతో పనులకు ప్రతిపాదించాం. ప్రపంచ బ్యాంక్ బృందం పరిశీలించి వెళ్లింది. అయినా ఇంకా మంజూరు కాలేదు.

–మూర్తి, డీఈఈ, ఎన్నెస్పీ, అద్దంకి

గిరిజనుల వృత్తి నైపుణ్య శిక్షణకు ఆహ్వానం

ఒంగోలు సంతపేట: నెల్లూరు ఐటీడీఏ, ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిణి కంబంపాటి రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీషియన్‌లో మూడు నెలలు, ఫ్రొంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ విభాగంలో రెండు నెలలు, రిటైల్ ట్రైని అసోసియేట్‌గా 45 రోజుల పాటు నెల్లూరు ఐటీడీఏలో ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. 18 నుంచి 30 సంవత్సరాలలోపు వయసున్న గిరిజనులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, రేషన్ కార్డులు, రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలతో ఈనెల 8వ తేదీన నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం ఎర్రగుంటలోని శిక్షణ కేంద్రంలో హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలకు 81878 99877 ఫోన్ నెంబరులో సంప్రదించాలన్నారు.

కార్మికుల ప్రయోజనాలకు పెద్దపీట

◗ ఏఐటీయూసీ నేత కృష్ణారావు

చీరాల, న్యూస్‌టుడే : సమస్యల పరిష్కారానికి సమ్మె అనేది చివరి అస్త్రమని, తామెప్పుడూ కార్మిక ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ కార్మికుల యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎస్. కృష్ణారావు పేర్కొన్నారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 279 జీవో విషయంలో తాము చేపట్టిన కార్యక్రమాలతో ప్రభుత్వం దిగి వచ్చిందని పురపాలక కార్మికులకు న్యాయం చేసే విధంగా ఒప్పందం కుదిరిందన్నారు. వారిపై క్రమశిక్షణ చర్యల విషయంలో కమిషనర్‌దే తుది నిర్ణయమని, కార్మికుడికి అనారోగ్యం చేస్తే మరొకరిని పనిలో పెట్టుకొనే వెసులుబాటు, పెరిగిన జీతాలను గుత్తేదారుడు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని చర్చల సందర్భంగా అధికారులు అంగీకరించారన్నారు. దీంతో 279 జీవోలో కార్మిక వ్యతిరేక విధానాలు పూర్తిగా పోయినట్లేనని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఏఐటీయూసీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. అయితే దీనిపై సీఐటీయూ అనవసరపు ప్రచారం చేస్తోందని విమర్శించారు. చర్చల సందర్భంగా డీఎంఏ కన్నబాబు తాము చెప్పిన అన్ని డిమాండ్లను అంగీకరించారని అయితే ఆదివారం కావటంతో సోమవారం దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఇస్తామని చెప్పారన్నారు. అయితే దీన్ని వ్యతిరేకించిన సీఐటీయూ నాయకులు సమ్మెలోకి వెళ్లారన్నారు. తమపై ఆరోపణలు చేసిన చివరకు వారు సాధించింది ఏమీ లేదన్నారు. దేశంలో ఎన్నో కార్మిక ఉద్యమాలకు ఏఐటీయూసీ నాయకత్వం వహించిందన్నారు. ఇప్పుడు కూడా యూనియన్ల మధ్య అభిప్రాయ భేదాలు రాకూడదనే ఉద్దేశ్యంతో జాయింట్ యాక్షన్ కమిటీ పేరుతో ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్నామన్నారు. అదే విధంగా ఏఐటీయుసీ రాష్ట్ర కార్యాలయాన్ని విజయవాడలోని గొల్లపూడిలో ఈనెల 7న ప్రారంభిస్తున్నామని, దీనికి చీరాల ప్రాంతం నుంచి కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్డీ సర్దార్, చీరాల అధ్యక్ష కార్యదర్శులు ఏ.బాబురావు, శామ్యూల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణారావు

డీఎల్‌డీఏగా మారిన పీఎల్‌డీఏ

◗ నేడు కొత్త కమిటీ సమావేశం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ పశుగణాభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం(పీఎల్‌డీఏ)ను గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం(డీఎల్‌డీఏ)గా మార్చారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తయ్యింది. 2001లో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఏర్పడింది. అప్పట్లో కమిటీ సభ్యుల ఏకాభిప్రాయం మేరకు అద్దంకి మండలం ధేనువుకొండ గ్రామానికి చెందిన అవనీంద్ర ప్రసాద్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ఆయన పదవీకాలం ముగియడంతో ఎన్నికలు నిర్వహించాలంటూ 2009లో కోర్టు ఆదేశించింది. కానీ ఎన్నిక నిర్వహణలో జాప్యం కారణంగా ఇప్పటికీ అవనీంద్రప్రసాద్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లా పశుగణాభివృద్ధి సంఘంలో జిల్లా పశుసంవర్ధకశాఖకు చెందిన ఏడుగురు అధికారులతో నూతన కమిటీని నియమించారు. ఇప్పటి వరకు కొనసాగిన పాత సంఘం(పీఎల్‌డీఏ)ను రద్దు చేస్తూ, గుంటూరులోని ప్రధాన కార్యాలయానికి చెందిన ఏడీ సీహెచ్.శ్రీనివాసరావును నూతన కమిటీ తాత్కాలిక ఛైర్మన్‌గా నియమిస్తూ ఆదేశాలు వచ్చాయని ఈవో ప్రసాద్ తెలిపారు. స్థానిక రంగారాయుడు చెరువు సమీపంలోని జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నూతన కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. డీఎల్‌డీఏ ఛైర్మన్‌గా పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకుడు రవీంద్రనాథ్‌ఠాగూర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ మేరకు మరో వారం రోజుల్లో అధికారిక ఉత్తర్వులు వెలువడుతాయని తెలిసింది.



జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యాలయం

జాతీయ స్థాయి సదస్సుకు జిల్లా విద్యార్థులు

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: శ్రీవేదిక మిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'రాష్ట్రీయ కథ షివిరో' పేరుతో గుజరాత్‌లోని రాజ్‌కోట్ జిల్లా ప్రనోస్లాలో ఈనెల 6వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే జాతీయ సదస్సులో జిల్లాకు చెందిన 20మంది విద్యార్థులు పాల్గొననున్నారు. జాతీయ సమైక్యత, సంస్కృతి, వ్యక్తిగత అభివృద్ధి, దేశభక్తి, మానవహక్కులు, ఆధ్యాత్మికత, రహదారి భద్రత, ప్రథమ చికిత్స తదితర అంశాలపై విద్యార్థులకు సదస్సులో అవగాహన కల్పిస్తారు. ఇందులో పాల్గొనే విద్యార్థులు, దర్శి పాఠశాల పీడీ అజయ్‌కుమార్, వేటపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని జానమ్మ గురువారం నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌లో గుజరాత్ బయల్దేరి వెళ్లారు.

నేటి నుంచి ప్రరసం సాహితీ సభలు

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు సాహిత్య సభలు నిర్వహించనున్నారు. తెలుగుభాష పునరుత్తేజం కోసం చేస్తున్న కృషిలో భాగంగా ఈ సభలో నిర్వహిస్తున్నట్లు ప్రరసం అధ్యక్షుడు బి.హనుమారెడ్డి, కార్యదర్శి పొన్నూరు వేంకట శ్రీనివాసులు తెలిపారు. రోజూ సాయంత్రం 6 గంటలకు కేశవస్వామిపేట తాతా లక్ష్మీప్రసాద్ కల్యాణమండపంలో ఈ సభలు జరుగుతాయని చెప్పారు. శుక్రవారం ప్రారంభయ్యే తొలి సభలో డాక్టర్ గరికపాటి నరసింహారావు సాహిత్యోపన్యాసం చేస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షుడు సోమేపల్లి వేంకట సుబ్బయ్య విశిష్ట అతిథిగా పాల్గొంటారు. 6న సుద్దాల అశోక్‌తేజ, 7న తెలుగు భాషోద్యమ సారథి కోట పురుషోత్తం(తిరుపతి) భాషా ప్రసంగాలు చేస్తారన్నారు. కళాశాల యువత, చిన్నారులు, తల్లి దండ్రులు సమావేశానికి హాజరై భాషాభివృద్ధికి తమవంతు తోడ్పాటునివ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. అద్దంకిలో తరువోజ పద్యపునఃస్థాపన, జిల్లా కేంద్రంలో స్వర్ణోత్సవం నిర్వహించడంతో పాటు విద్యార్థుల్లో చైతన్యం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. డాక్టర్ నాగభైరవకోటేశ్వరావుకు కనకాభిషేకం, డాక్టర్ సి. నారాయణరెడ్డి సమగ్ర సాహిత్య సంపుటి ఆవిష్కరణ, ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సహాయంతో, పద్యప్రకాశం, తరువోజ, జిల్లాకవులు, వారి వివరాలతో కూడిన పుస్తకాల ఆవిష్కరణ తమ సంఘం నిర్వహించిందని గుర్తు చేశారు.



వివరాలు వెల్లడిస్తున్న అధ్యక్షుడు బి.హనుమారెడ్డి

పందాల భూతం.. అద్దంకిలో నర్తనం...

❖ దారి తప్పుతున్న విద్యార్థులు, యువత

❖ అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు



అద్దంకి, న్యూస్‌టుడే:

● రెండు సంవత్సరాల క్రితం జె.పంగులూరు మండలానికి చెందిన ఓ వ్యక్తి అద్దంకిలోని లాడ్జి కేంద్రంగా చేసుకుని క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించారు. ఈ విషయాన్ని పోలీసులు గుర్తించి సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఆయన వద్ద నుంచి చరవాణులు, పుస్తకాలు స్వాధీనం చేసుకున్నారు.

● ఆరు నెలల క్రితం అభ్యుదయనగర్ సమీపంలోని ఓ గృహాన్ని కొందరు అద్దెకు తీసుకున్నారు. అందులో యువకులు టీవీ చూస్తూ క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించారు. పోలీసుల దాడిలో ఆయన చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి నగదు, చరవాణిలు స్వాధీనం చేసుకుని జైలుకు పంపారు.

పందాల భూతం ఇప్పుడు అద్దంకి పట్టణంలో జడలు విప్పి నర్తిస్తోంది. ఈ భూతం బారిన పడి ఎందరో తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. మరెందరో యువకులు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు. అత్యాశకు పోతున్న చిరు వ్యాపారులు, సంపాదన లేని జులాయిలు కూడా మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ ఈ తతంగాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. అద్దంకి పట్టణంలోని బంగ్లారోడ్డు ఈ బెట్టింగ్ వ్యవహారానికి అడ్డాగా మారిపోతోంది. ఈ విషయంలో కొందరు యువకులు కీలకపాత్ర పోషిస్తూ నిఘా వర్గాలకు దొరక్కుండా తప్పుకొంటుండటం గమనార్హం. పది మంది ఒక ముఠాగా ఉన్న ఈ బృందం ఇటీవల శ్రీలంక జట్టుతో ముగిసిన క్రికెట్ పోటీల్లో ఆశించిన దానికంటే అధికంగా ఆదాయం పొందినట్టు వారి సంభాషణల ద్వారా తెలుస్తోంది. శుక్రవారం నుంచి భారత జట్టు దక్షిణాఫ్రికాతో తలపడే టెస్టు, వన్‌డే, టీ 20 మ్యాచ్‌ల్లోనూ భారీగా పందాలకు దిగుతున్నట్టు సమాచారం. అద్దంకి పట్టణం, ముండ్లమూరు, కొరిశపాడు, జె.పంగులూరు మండలాల నుంచి అత్యధికులు బెట్టింగ్ బంగార్రాజులుగా మారి తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు.

నిత్యకృత్యంగా మారినప్పటికీ...

పందాలకు పాల్పడే వారు భారత్- శ్రీలంక మ్యాచ్‌లే కాకుండా నిరంతరం టీవీల్లో ప్రసారం అయ్యే అన్నిరకాల మ్యాచ్‌లపై కాపిస్తున్నారు. బంతికి, ఓవర్‌కు, బ్యాట్స్‌మెన్ సాధించే పరుగులు, బౌలర్ తీసే వికెట్లు, జట్టు విజయం, పరాజయం, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌లు.. ఇలా అన్ని విషయయాలపై పందాలు సాగుతున్నాయి. విజయం సాధించి డబ్బులు సంపాదించడం, లేదంటే పోగొట్టుకుని ఇళ్లకే పరిమితం కావటం కొందరికి నిత్యకృత్యంగా మారింది. విజయవాడ, గుంటూరు కేంద్రాలుగా చేసుకుని ఈ వ్యవహారం చాపకింద నీరులా విస్తరించింది. బెట్టింగ్‌పై ఆసక్తి ఉన్నవారిని గుర్తించడం, వారి సూచనల ఆధారంగా ఏ విషయంపై పందెం కాయాలి అనేది నిర్ధరించుకున్న తరువాత మధ్యవర్తు(బంగార్రుజు)లే సూచనలు ఇస్తుంటారు. గెలిచిన వారు మొత్తం డబ్బుల్ని మరో విషయంపై పందెం కాస్తుండగా, ఓడిన వారు పోగొట్టుకున్న వాటిని తిరిగి దక్కించుకునేందుకు వివిధ ప్రయత్నాలు చేస్తుంటారు. ఇలా పందాలు జోరుగా సాగిపోతూనే ఉన్నాయి. సంక్రాంతి పండుగ సెలవులు రానున్న నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రదేశాల్లో ఉండే యువత స్వస్థలాలకు చేరుకుంటారు. ఎలాగూ పండుగ రోజుల్లో ఎంతో కొంత ఖర్చు చేయాలనే ఆలోచన యువకుల్లో కలుగుతుంది. ఇలాంటి బలహీనతల్ని నగదుగా మార్చుకునేందుకు బెట్టింగ్ బంగార్రాజులు కాచుకుని కూర్చున్నారు.

ప్రాణాలు తీసుకుంటున్న యువత...

పందాల కారణంగా డబ్బులు కోల్పోయి.. అప్పుల ఊబిలోకి కూరుకుపోయి కొందరు యువకులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తేలిగ్గా డబ్బులు సంపాదించాలనే దురాశతో కొందరు ఇటువైపు అడుగులు వేస్తుండగా.. మరి కొందరు వ్యసనంగా మార్చుకుని అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు. వారి పైనే ఆధార పడిన కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగిలిస్తున్నారు. అందిన కాడికి అప్పులు చేయడం, వాటిని తీర్చే స్తోమత, ఆలోచనలు లేని కారణంగా యువకులు తేలిగ్గా ప్రాణాలు తీసుకుంటున్నారు. ఏడాది క్రితం బస్టాండ్ ప్రాంతంలో శీతల దుకాణం నడుపుకునే ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. వ్యాపారపరంగా బాగా రాణిస్తున్నప్పటికీ అనుకోని సంఘటనలతో అత్యాశకు లోనై అప్పుల ఊబిలోకి కూరుకుపోయి ఆత్మహత్యకు పాల్పడటం శోచనీయం.

ప్రత్యేక నిఘా పెడతాం..

అద్దంకిలో పందాలకు పాల్పడే వారిపై నిఘా పెంచాం. ఆర్టీసీ బస్టాండ్, భవానీ కూడలి, రామ్‌నగర్, బంగ్లారోడ్డు తదితర ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది మఫ్టీలో సంచరిస్తున్నారు. గతంలో ఇలాంటి వ్యసనాలకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేశాం. యువకులు విజ్ఞతతో ఆలోచించి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. ఒక్కసారి ఈ ఉచ్చులో ఇరుక్కున్నారంటే బయటకు రావటం కష్టం అని తెలుసుకోవాలి. -ఎం.హైమారావు, సీఐ, అద్దంకి

ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ అభ్యర్థులకు పరీక్షలు

ఒంగోలు అర్బన్ ,న్యూస్‌టుడే: జిల్లాలో జూనియర్ సహాయకులు, టైపిస్ట్ పోస్టులకు సంబంధించి 2014లో ప్రకటించిన షార్టు లిస్ట్‌లోని ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ అభ్యర్థులకు ఈనెల 5,6 తేదీలు పరీక్షలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వినయ్‌చంద్ తెలిపారు. ఎస్టీ అభ్యర్థులకు 5వ తేదీ ఉదయం 10 గంటలకు, టైపిస్ట్‌లకు మధ్యాహ్నం 3 గంటలకు, టైపిస్ట్ ఎస్సీ అభ్యర్థులకు 6వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రకాశం భవన్‌లోని నిక్‌నెట్ అధికారి కార్యాలయంలో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ప్రొఫిసియన్సీ ఇన్ ఆఫీస్ ఆటోమేషన్ విత్ యూసేజ్ ఆఫ్ కంప్యూటర్స్ అండ్ అసోసియేటెడ్ సాఫ్ట్‌వేర్‌పై పరీక్ష నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు విధిగా పరీక్షలకు హాజరుకావాలని తెలిపారు.

విద్యుదాఘాతం... వృద్ధురాలి దుర్మరణం

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఇంటి వద్ద దుస్తులు ఆరవేస్తూ విద్యుదాఘాతానికి గురై వృద్ధురాలు మృతి చెందిన ఘటన స్థానిక గోరంట్ల సినిమాస్ రోడ్డులోని మహేంద్రనగర్‌లో గురువారం జరిగింది. స్థానికంగా నివసించే వెంపరాల రాజేశ్వరి(80) అనే మహిళ ఈ ప్రమాదంలో మృతి చెందారు. మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో రాజేశ్వరి ఉతికిన దుస్తులు ఆరవేస్తుండగా, తీగకు విద్యుత్తు సరఫరా అయి ప్రమాదం జరిగింది. రాజేశ్వరి కుటుంబీకులు ఇచ్చిన సమాచారంతో రెండో పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. రెండో పట్టణ ఎస్సై కె.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాంకేతికత సాయంతో నేరాలకు అడ్డుకట్ట

కనిగిరి, న్యూస్‌టుడే: సాంకేతిక సాయంతో నేరాలకు అడ్డుకట్ట వేస్తున్నట్టు ఎస్పీ సత్యఏసుబాబు పేర్కొన్నారు. కనిగిరి పోలీస్ స్టేషన్‌ను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ- వెరిఫై ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా వేలిముద్రలు సేకరిస్తున్నామన్నారు. వీటి సాయంతో నేరస్థులు, పాత నేరస్థులు, దొంగతనాలకు పాల్పడేవారి కదలికలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పసిగట్టగలమన్నారు. ఈ ప్రక్రియ సాయంతో నేరగాళ్లను త్వరితగతిన పట్టుకునేందుకు వీలుంటుందన్నారు. నే ఉదంతాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా 869 సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 120 కానిస్టేబుళ్ల పోస్టులను భర్తీ త్వరలో చేయనున్నట్టు తెలిపారు. కొత్త వాళ్లు వస్తే మరింతగా నేరాలను అదుపు చేయగలమన్నారు. దీంతోపాటుగా లాక్‌డ్ హౌస్ సిస్టమ్ ద్వారా ఎవరైనా ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో మాకు సమాచారం ఇస్తే మేము ముందుగా వెళ్లి అక్కడ కెమెరా ఏర్పాటు చేస్తామన్నారు. ఎవరైనా అపరిచితులు ఇంటిలోకి ప్రవేశిస్తే వెంటనే మా పోలీస్ స్టేషన్‌లో అలారం మోగుతుందన్నారు. వెంటనే ఆగంతుకులను పట్టుకునేందుకు వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా రాజమండ్రి హత్యకేసులో నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన సీఐ సుబ్బారావును ఎస్పీ అభినంధించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కె.ప్రకాశరావు, సీఐ ఎం.సుబ్బారావు, ఎస్ఐ యు.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ సత్యఏసుబాబు

విద్యుదాఘాతంతో ఇద్దరికి గాయాలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు నగర పంచాయతీలోని శివాజీ లాడ్జి వద్ద గురువారం విద్యుదాఘాతంతో ఇరువురు ప్రయివేటు విద్యుత్తు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు... శివాజీ లాడ్జి సమీప పరివర్తకం వద్ద మీటరు బిగించే పనిని గుత్తేదారుడు కార్మికులకు అప్పజెప్పారు. ఈ మీటరు స్తంభానికి గిద్దలూరు -1, గిద్దలూరు-2 ఫీడర్ల విద్యుత్తు ప్రసారం ఉంది. గుత్తేదారుడు విద్యుత్తుశాఖ అధికారుల నుంచి ఫీడర్-1కు మాత్రమే ఎల్‌సీ తీసుకున్నారు. ఫీడర్-2కు ఎల్‌సీ తీసుకోవడంలో విద్యుత్తు శాఖ అధికారులు, గుత్తేదారులు నిర్లక్ష్యంగా వహించారు. విద్యుత్తు ప్రసారం అవుతున్న విషయం తెలియని ప్రయివేటు విద్యుతు కార్మికులు గడ్డం పుల్లయ్య, గుంత రమేష్‌లు స్తంభం ఎక్కుతుండగా షాక్ తగిలి ప్రమాదానికి గురై కింద పడ్డారు. ఈ ప్రమాదంలో గడ్డం పుల్లయ్యకు నడుము భాగంలో తీవ్రగాయాలు కాగా, గుంత రమేష్‌కు చేతులకు, తలకు గాయాలయ్యాయి. వెంటనే ఇద్దర్నీ గిద్దలూరు ప్రయివేటు వైద్యశాలకు తరలించారు. చికిత్సలందించారు. గడ్డం పుల్లయ్యకు తీవ్రగాయం కావడంతో మెరుగైన వైద్యంకోసం గుంటూరు వైద్యశాలకు తరలించారు.



తీవ్రంగా గాయపడిన గడ్డం పుల్లయ్య



తలకు గాయాలైన గుంత రమేష్

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

● ప్రమాదంలో నలుగురికి గాయాలు

వితలాపురం(తాళ్లూరు), న్యూస్‌టుడే: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన తాళ్లూరు మండలం వితలాపురం కాలనీ సమీపంలో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. అద్దంకి మండలం పేరాయపాలేనికి చెందిన ఢొక్కా ప్రభాకర్ ముండ్లమూరు మండలం ఉల్లగల్లులో పనులు చూసుకొని ద్విచక్రవాహనంపై తళ్లూరు బయల్దేరాడు. ఈ క్రమంలో తాళ్లూరు ఎస్టీ కాలనీకి చెందిన కె.ఆంజనేయులు మరో ద్విచక్రవాహనంపై కుటుంబంతో కలిసి ముండ్లమూరు వెళ్తున్నాడు. వితలాపురం ఆలయ సమీపంలోకి రాగానే రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఘటనలో తీవ్రంగా గాయపడిన ప్రభాకర్‌ను తాళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రథమ చికిత్స చేయించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఆంజనేయులు, అతని అత్త పి.రమణమ్మకు స్వల్ప గాయాలు కాగా, అయన భార్య కె.నాగమణి తీవ్రంగా గాయపడ్డారు. వీరికి స్థానిక ఆర్ఎంపీ వైద్యుని వద్ద ప్రథమ చికిత్స అందించి దర్శి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.



చికిత్స పొందుతున్న ప్రభాకర్



తీవ్రంగా గాయపడిన నాగమణి

నీటి కుంటలో పడి యువకుని మృతి

మేదరమెట్ల, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండంలోని పమిడిపాడులో గురువారం ఉదయం చోటు చేసుకుంది. కొరిశపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. స్థానికంగా నివసిస్తున్న పాలపర్తి అంజయ్య(27) కూలి పనులకు గురువారం ఉదయం వెళ్లారు. ఈ క్రమంలోనే నీటి కోసం సమీపంలోని నీటి కుంట వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. ఆ సమయంలో అటువైపు ఎవరూ రాకపోవడంతో కాపాడలేకపోయారు. నీటి కుంట ఎక్కువగా లోతు ఉండటంతో అంజయ్య మరణించినట్లు అనుమానిస్తున్నారు. అంజయ్యకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. అతని భార్య ఫిర్యాదు మేరకు కొరిశపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



అంజయ్య మృతదేహం

జూదరుల అరెస్టు

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాంలోని రొంపేరు కాలువ వద్ద ఉన్న రొయ్యల చెరువుల వద్ద పేకాట ఆడుతున్న అయిదుగురు జూదరులను గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై కొమరిశెట్టి సురేష్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 22,700లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

గిద్దలూరు

ఘనంగా బ్రెయిలీ జయంతి

గిద్దలూరు పట్టణం: నగర పంచాయతీలోని స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఘనంగా లూయి బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించారు. విశ్రాంత కస్టమ్స్ శాఖ పర్యవేక్షకుడు సీహెచ్. లక్ష్మణ్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లూయి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కోసి విద్యార్థులకు పంచిపెట్టారు. గోపాల్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

అధ్యక్షునిగా నియామకం

రాచర్ల, న్యూస్‌టుడే : నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాచర్ల మండల అధ్యక్షునిగా మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మీగడ గిద్యోన్‌రాజ్ (అంకయ్య)ను నియమిస్తూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వినుకొండ రాజారావు, అట్లూరి రామారావులు ఉత్తర్వులు అందించారు. మండలంలోని దళిత వర్గాల వారికి న్యాయం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

మహిళా సంక్షేమానికి తెదేపా పెద్దపీట



రాచర్ల : పారితోషిక చెక్కు అందజేత

❒ మరుగుదొడ్డి ప్రయోజనాలపై భారీ ర్యాలీలు
❒ ప్రశాంతంగా జన్మభూమి- మాఊరు గ్రామసభలు

అయిదో విడత జన్మభూమి- మా ఊరు గ్రామసభలు మూడోరోజు గురువారం బహిరంగ మల విసర్జన లేని గ్రామాలే ధ్యేయంగా ముందుకు సాగాయి. ఇందులో విద్యార్థులను మమేకం చేసి గ్రామస్థులకు అవగాహన కలిగేలా వారితో ర్యాలీలు చేయించారు. మరుగుదొడ్డి ప్రయోజనాలేమిటో నినదించారు. చెంబుకు పాడె కట్టి శవయాత్ర నిర్వహించారు. రానున్న రోజుల్లో బహిరంగ మలవిసర్జన చేసేవారికి రూ.500లు జరిమానా విధించ నున్నట్లు అధికారులు ప్రకటించారు. మహిళలకు మంజూరైన రుణాలు, పేదలకు మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. రెవెన్యూ అధికారులు చంద్రన్న కానుక, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. వెలుగు ఆధ్వర్యంలో పింఛన్లు అందజేశారు.

మోడంపల్లె (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే : మహిళా సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే ఎం. అశోక్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం గిద్దలూరు నగర పంచాయతీ 15వ వార్డులోని మోడంపల్లెలో జన్మభూమి- మా ఊరు గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించిన ఆయన ఓ మొక్కను నాటారు. నగర పంచాయతీ అధ్యక్షురాలు బండారు వెంకట సుబ్బమ్మ, ప్రత్యేకాధికారి కె. ఖాదర్‌బాషా, కమిషనర్ పి.కృష్ణమూర్తి, వార్డు కౌన్సిలర్ ఆగోలు వెంకటేశ్వర్లు, గిద్దలూరు పట్టణ, మండలపార్టీ తెదేపా అధ్యక్షులు మస్తాన్‌వలీ, బండి వెంకటస్వామి, గృహ నిర్మాణ శాఖ డీఈ శ్రీనివాసప్రసాద్, పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు వేణుగోపాల్, స్థానిక నాయకులు పుల్లయ్య, చాగం శ్రీనివాసరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

కంభం : ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత ఆ గ్రామస్థులదేనని ఆర్డీవో కిశోర్ అన్నారు. గురువారం రావిపాడు, హజరత్‌గూడెం సర్పంచులైన కోటయ్య, సాజిదాల అధ్యక్షతన గురువారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు గ్రామసభల్లో మాట్లాడారు. తహసీల్దారు ఉషారాణి పాల్గొన్నారు. ఎంఈవో మాధవకృష్ణారావు ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. ప్రత్యేకాధికారి సుధాకర శర్మ, ఎంపీడీవో గాలెయ్య, వ్యవసాయాధికారి మీరయ్య, గృహనిర్మాణ శాఖ ఏఈ సురేష్ బాబు, ఉద్యానశాఖ ఎంపీఈవో జ్యోతి, బీమా మిత్ర, వైద్య సిబ్బంది, పశువైద్యాధికారి శివారెడ్డి, వెలుగు రామయోగయ్య, ఎంపీటీసీ సభ్యుడు పుల్లయ్య, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గలిజేరుగుళ్ల (బేస్తవారపేట) : జడ్పీటీసీ సభ్యుడు తాతపూడి ఐజయ్య ఆధ్వర్యంలో గలిజేరుగుళ్ల, కోనపల్లి



అర్థవీడు : రంగాపురం గ్రామ సభ వద్ద చిన్న పరదా చాలక ఎండలో కూర్చున్న అధికారులు



అర్థవీడు : అర్జీలను అధికారులకు అందజేయకుండా వెనుదిరగడానికి సిద్ధమైన గ్రామస్థులు

గ్రామాల్లో గురువారం జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో దస్తగిరి మాట్లాడుతూ గ్రామంలో రూ. 4.60 లక్షలతో చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్పంచి నాదెళ్ల శ్రీనివాసులు ప్రాథమికోన్నత పాఠశాల, వైద్యశాఖ సబ్‌సెంటర్, గోపాల మిత్ర భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. తహసీల్దారు నాగేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి షాజహాన్, సర్పంచి వెంకట కొండయ్య, ఎంపీటీసీ సభ్యుడు దేవభూషణం, జన్మభూమి కమిటీ సభ్యుడు రామలింగారెడ్డి, సీడీపీవో ధనలక్ష్మి, ఎంఈవో వెంకటేశ్వర్లు, వైద్యులు చంద్రశేఖర్, కోటేశ్వరరావు, అక్తర్‌రసూల్, పశువైద్యులు బాలచంద్రుడు, రామకృష్ణారెడ్డి, జేఈ, ఏఈలు శ్రీనివాసనాయక్, గోరంటయ్య, వెంకటనరసయ్య, పట్టు పరిశ్రమ అధికారి బాలసుబ్రహ్మణ్యం, ఈవోఆర్డీ అన్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

సత్యవోలు, యడవల్లి (రాచర్ల) : ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకుని మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని మండల ప్రత్యేకాధికారి జి.నాగేశ్వరరావు అన్నారు. గురువారం సత్యవోలు, యడవలి గ్రామాల్లో ఆయన ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. యడవల్లి ఉన్నతపాఠశాల విద్యార్థులు 'చెంబు చచ్చింది ఆత్మగౌరవం బతికింది' అనే నినాదంతో చెంబు శవయాత్ర చేపట్టారు. యడవల్లిలో 79, సత్యవోలులో 64 మందికి ఒక్కొరికి రూ.1,200 ప్రకారం పారితోషకాల చెక్కులు పంపిణీ చేశారు. యన్నం సాలమ్మకు చంద్రన్న భీమా కింద రూ.30వేల చెక్కు అందించారు. సత్యవోలులో, యడవలి గ్రామాల్లో 46 గ్రూపులకు రూ.5.89 లక్షల వడ్డీలేని రుణాలు అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సత్యవోలులో పౌష్టికాహార ప్రదర్శన, యడవల్లిలో గర్భిణులకు సీమంతాలు చేశారు. ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి, తహసీల్దారు కె.ఎలిజెబెత్‌రాణి, ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి, ఏఈ భవానీ, సర్పంచులు బి.వెంకటలక్ష్మమ్మ, షేక్ మహబూబ్‌బీ, ఎంపీటీసీ సభ్యురాలు బి.కవిత, ఏపీఎం రఘునాధబాబు, పలుశాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. రెండు పంచాయతీల్లో 122 అర్జీలు అందించారు.

నల్లగుంట్ల (కొమరోలు గ్రామీణం) : వ్యవసాయాన్ని పండుగల చేస్తామని అందుకు చెక్‌డ్యాంలు, నీటి కుంటలు, చెరువుల పూడికతీత పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే ఎం. అశోక్‌రెడ్డి తెలిపారు. నల్లగుంట్లలో అయిదో విడత జన్మభూమి-మాఊరు అయిదో విడత గ్రామసభను సర్పంచి వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఎంపీపీ కామూరి అమూల్య మాట్లాడారు. నియోజకవర్గంలో నూతనంగా 38 రహదారుల అభివృద్ధికి గాను రూ.55 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వివిధ శాఖల స్టాళ్లను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. 18 సామాజిక ఫింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు, స్కాలర్ షిప్‌లను పంపిణీ చేశారు. గృహ నిర్మాణ డీఈ పెరుగు శ్రీనివాస ప్రసాద్, ఈవోపీఆర్డీ ప్రసాద్, డీటీ వెంకటేశ్వర్లు, ఏపీడీ పద్మావతి, ఏపీయం శ్రీరాం, ఏవో మెర్సీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గిద్దలూరు సీఐ శ్రీరాం, హెచ్‌ఎస్‌వో ఇమ్మానియేల్‌లు బందోబస్తును పరిశీలించారు.

అర్థవీడు : రంగాపురం, యాచవరం గ్రామాల్లో గురువారం అధికారులు నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామ సభల్లో రేషన్ కార్డులు, ఈ పాస్ స్తుకాలు, చంద్రన్న బీమా బాండ్లు, చంద్రన్న సంక్రాంతి సరుకులను ఎంపీపీ రవి కుమార్ యాదవ్, తహసీల్దారు ప్రసాద్, ఎంపీడీవో సుకుమార్, గ్రామాల సర్పంచులు కాశయ్య నాయక్, కోటపాటి రంగమ్మ అందజేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆలస్యంగా సభల నిర్వహణ

రంగాపురంలో ఉదయం 9.30కు కాకుండా గ్రామసభ 11 గంటలకు నిర్వహించారు. నీడ, తాగునీరు లేక జనం ఇబ్బందులు పడ్డారు. 4 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేసి పక్క ఊరికి పయనమైపోయారు. యాచవరానికి 2 గంటలకు రావాల్సిన అధికారులు 3కు వచ్చారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి రంగాపురం, పోతురాజుటూరు, యాచవరం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలతో గంట పాటు గడిపారు. విసుగుచెందిన ప్రజలు వెంట తెచ్చుకున్న అర్జీలను సభలో ఇవ్వకుండానే వెనుదిరిగారు. సభ నిర్వాహనపై మండిపడ్డ ప్రజలు సోమవారం తమ అర్జీలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని సభా ముఖంగా తెలిపారు.





గిద్దలూరు : ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, కార్యక్రమానికి హాజరైన మహిళలు



కంభం : రావిపాడులో గర్భిణిని ఆశీర్వదిస్తున్న ఆర్డీవో కిశోర్



బేస్తవారపేట : గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు, అధికారులు

గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలి

పాపినేనిపల్లి (అర్థవీడు), న్యూస్‌టుడే : గెలుపు, ఓటమిలను సమానంగా తీసుకోవాలి తహసీల్దారు ప్రసాద్ అన్నారు. గురువారం పాపినేనిపల్లి రామయోగితాత తిరునాళ్ల సందర్భంగా నిర్వహించిన డివిజన్ స్థాయి క్రికెట్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాపినేనిపల్లి, దొనకొండ జట్ల మధ్య మొదటి మ్యాచ్ మొదలైంది. మొత్తం 11 జట్లు పోటీల్లో పాల్గొంటాయని రామయోగి తాత స్వామి కమిటీ సభ్యులు తెలిపారు. రైటర్ కొండలరావు, విశ్రాంత ఎంఈవో బీరం రంగారెడ్డి, క్రీడాకారులు, గ్రామస్థులు, కమిటీ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



క్రికెట్ క్రీడాకారులను అభినందిస్తున్న అధికారులు

500 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు

కొమరోలు, న్యూస్‌టుడే : కొమరోలు ఎస్‌బీఎన్‌ఆర్‌ఎం ఎయిడెడ్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని 500 మంది విద్యార్థులకు గిద్దలూరు ప్రభుత్వ ఆస్పత్రి కంటి వైద్యులు సుదర్శన్‌రెడ్డి శుక్రవారం కంటి వైద్య పరీక్షలు చేశారు. 8 మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లుగా గుర్తించి వారి వివరాలు నమోదు చేసినట్లు చెప్పారు. ఆ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అవసరమైన కళ్లద్దాలు అందచేయనున్నట్లు తెలిపారు. ఏవిటవిన్ ఇచ్చే పండ్లు, ఆకు కూరలు తినాలని ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు సూచించినట్లు కంటి వైద్యులు చెప్పారు. ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

గిద్దలూరు

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర - ఎంసీఏ, నటరాజ్– 2 కంట్రీస్ కృష్ణ - హలో, శ్రీనివాస - ఒక్క క్షణం, బేస్తవారపేట : కళ్యాణి - ఎంసీఏ, ఊర్వశి - హలో , కంభం: వెంకటేశ్వర : హలో! , స్టార్ : 2 కంట్రీస్, విక్టరీ : ఎంసీఏ

విద్యార్థులకు ఆటల పోటీలు



కొమరోలు : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఖోఖో పోటీలు

తిమ్మాపురం (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే : అయిదో విడత జన్మభూమి- మాఊరు గ్రామసభల సందర్భంగా అధికారులు గురువారం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గిద్దలూరు తహసీల్దారు పి.ఖాదర్‌వలీ, సర్పంచి కోటా రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం తిమ్మాపురంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఉద్యానశాఖ అధికారిణి ప్రత్యూష, ఏపీవో రమణి, ఇన్‌ఛార్జి ఏపీఎం శిరీష, ఏఈ రఘురామిరెడ్డి, ఉయ్యాలవాడ సర్పంచి బి.గోపాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కొమరోలు : జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం కొమరోలు పంచాయతీ పాఠశాలల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో పీటీ సుబ్రహ్మణ్యం, విజయకుమార్ ఖోఖో పోటీలు నిర్వహించారు. హనుమంతరాయునిపల్లె ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల నృత్యప్రదర్శన అలరించింది. హెచ్.ఎం. సీవీ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయుడు జనార్దనరెడ్డి పాల్గొన్నారు.

బాదినేనిపల్లె (కొమరోలు గ్రామీణం) : జన్మభూమి- మా ఊరు గ్రామసభల్లో భాగంగా బాదినేనిపల్లె, రాజుపాలెం, రెడ్డిచెర్ల, తాటిచెర్ల, తాటిచెర్ల మోటు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉపాధ్యాయులు వివిధ రకాల ఆటలు, పాటల పోటీలను నిర్వహించారు. తాటిచెర్ల మోటు, నల్లగుంట్ల గ్రామాల్లోని ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీలను నిర్వహించారు. ఎంఈవో కావడి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు శేషుకుమార్, దస్తగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

(కంభం), న్యూస్‌టుడే : రావిపాడు, హజరత్‌గూడెం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల సందర్భంగా గురువారం విద్యార్థులు చేసిన నృత్యాలు, నాటికలు అలరించాయి. భారీ స్థాయిలో హాజరైన గ్రామస్థులు విద్యార్థుల నాటిక, పాటలు, నృత్యాలకు మంత్రముగ్ధులయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల బాలికలు చేసిన పల్లె సీమ నృత్యం, ఆడపిల్ల నమ్మ బాధపడకమ్మ పాట, మరుగుదొడ్డి ఉంటేనే పెండ్లి



కంభం : అందరూ సమానమే పాటకు విద్యార్థినుల నృత్యం

నాటిక అందరినీ ఆలోచింప చేశాయి. చిన్నారులకు పలువురు అధికారులు నగదును ప్రోత్సాహకంగా ఆర్డీవో కిశోర్ చేతుల మీదుగా అందిచారు.

జేపీచెరువు (రాచర్ల) : జేపీచెరువు ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని నినాదాలు చేశారు. ఆకవీడు, గౌతవరం ప్రాథమికోన్నత, పలుగుంటిపల్లి ప్రాథమిక పాఠశాలలతో పాటు పలు పాఠశాలలో ఖోఖో, ఇతర ఆటల పోటీలు నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్.ప్రభుదాసు, ఎస్‌వీ భాస్కరరెడ్డి, ఆదినారాయణ, శాయన్న, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గిద్దలూరు : విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేస్తున్న అధికారులు



కొమరోలు గ్రామీణం : బాదినేనిపల్లె పాఠశాలలో ఆటలాడుతున్న విద్యార్థులు



రాచర్ల : జేపీచెరువులో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రాథమిక ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు



నేతలతో సమావేశమైన భాజపా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నాగేశ్వరరావు

వెలుగొండ ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని భాజపా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గోలి నాగేశ్వరారవు కోరారు. ఆయన గురువారం స్థానిక భాజపా కార్యాలయంలో స్వచ్ఛభారత్ కమిటీ ఎంపిక నిర్వహించారు. ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టుకు రూ.3000 కోట్లు కేటాయించాలని, పనులు త్వరిగతిన చేపట్టేలని కోరారు. పశ్చిమ ప్రకాశంలో నీటిఎద్దడిని పరిష్కరించాలని కోరారు. గిద్దలూరు నగర పంచాయతీ, కొమరోలు, బేస్తవారపేట, కంభం మండలాల స్వచ్ఛభారత్ మండల ప్రముఖ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. బేస్తవారపేటకు పసుపుల గోపాలకృష్ణ, కొమరోలు మండలానికి జాజం సుబ్బారావు, గిద్దలూరు మండలానికి చిక్కుల ఆంజనేయులు, నగర పంచాయతీకి ఏనుగుల పవన్‌కుమార్, కంభం మండలానికి పల్లెం శ్రీనివాసులును ఎన్నుకున్నారు. నియోజకవర్గ కన్వీనర్ బ్రహ్మేశ్వరప్రసాద్, జిల్లా కార్యవర్గసభ్యురాలు ఏనుగుల పద్మావతి, సారె ఓబులపతి, నాయకులు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

అచ్చంపేట (రాచర్ల) న్యూస్‌టుడే : అచ్చంపేట, చోళ్లవీడు గ్రామాల మధ్య బుధవారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఒకరికి తీవ్రంగా, మరొకరికి స్వల్పంగా గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం... ఆకవీడుకు చెందిన శ్రీనివాసులు చోళ్లవీడు నుంచి ఆకవీడు వస్తుండగా ఆకవీడు నుంచి గిద్దలూరు వైపు మరో ఇరువురు వెళుతున్నారు. ఈ వాహనాలు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో శ్రీనివాసులుకు తలకు తీవ్రంగా, మరో వ్యక్తికి స్వల్పంగా గాయాలయ్యాయి. శ్రీనివాసులును ఉన్నత చికిత్సల నిమిత్తం నంద్యాల తలించారు. మరొకరికి గిద్దలూరులోని ప్రయివేటు వైద్యశాలలో చికిత్సలు నిర్వహించారు.

కూరగాయల ధరలు

టమోటా- 10, పచ్చిమిర్చి- 35, దొండకాయలు- 20, బంగాళదుంపలు- 20, బెండ- 30, బీట్‌రూట్- 50.

గ్యాస్ సమాచారం

గిద్దలూరు పట్టణం: విష్ణునారాయణ గ్యాస్ ఏజెన్సీలో జనవరి 4న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు.

◗ శ్రీరామ భారత్ గ్యాస్ ఏజెన్సీలో జనవరి 4న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు. **అర్ధవీడు:**జగదీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 04 వరకూ నమోదు చేసుకున్న వారికి సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకుడు రఘురామ్‌రెడ్డి తెలిపారు. **బేస్తవారపేట:** అనితా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ 28 వరకు నమోదు చేసుకున్న వారికి శుక్రవారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకురాలు దేవదానమ్మ తెలిపారు. **కంభం:** స్థానిక రంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 1 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకురాలు కనకదుర్గాదేవి తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీల అందజేత

గలిజేరుగుళ్ల (బేస్తవారపేట), న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాలకు వసతులు సమకూర్చడం అభినందనీయమని సీడీపీవో ధనలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని గలిజేరుగుళ్ల పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచి వెంకటకొండయ్య పంచాయతీ పరిధిలోని పది కేంద్రాలకు సొంత నిధులు రూ. 8 వేలు ఖర్చుచేసి ఒక్కో కేంద్రానికి కుర్చీ, బిందె అందజేశారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు సమకూర్చేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. తహసీల్దారు నాగేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.




అంగన్‌వాడీ కార్యకర్తకు బిందె అందజేస్తున్న సర్పంచి కొండయ్య

కందికట్టె దగ్ధం

ఓబులరెడ్డిపల్లి (రాచర్ల) న్యూస్‌టుడే : ఓబులరెడ్డిపల్లి గ్రామంలో సూరా రామచంద్రారెడ్డికి చెందిన కందిపంట కుప్ప గురువారం ప్రామాదవశాత్తు దగ్ధమైంది. రామచంద్రారెడ్డి తన 3 ఎకరాల పొలంలో కందిపంట కొట్టి కుప్పగా వేశాడు. గుర్తుతెలియని వ్యక్తులు సిగరెట్ తాగి రోడ్డు పక్కగా గడ్డిలో విసరడంతో నిప్పంటుకుని 4 ట్రాక్టర్ల కంది కట్టె దగ్ధమైంది. రైతుకు సుమారు రూ. లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు గ్రామస్థులు తెలిపారు. సమాచారం అందుకున్న గిద్దలూరు ఫైర్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

గ్రంథాలయాల్లో ఇంటర్‌నెట్ ఏర్పాటుకు కృషి

బేస్తవారపేట, న్యూస్‌టుడే : గ్రంథాలయాల్లో ఇంటర్‌నెట్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లాగ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెన్నా పోలిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రాల్లోని సౌకర్యాలు, పుస్తకాలపై ప్రచారం నిర్వహించాలని చెప్పారు. విద్యార్థులు, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారి కోసం పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పలు రకాల దస్త్రాలు పరిశీలించారు. గ్రంథపాలకుడు సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



దస్త్రాలు పరిశీలిస్తున్న పోలిరెడ్డి

అర్ధవీడు : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాల సంస్థ జిల్లా కార్యదర్శి వెన్నా పోలిరెడ్డి అన్నారు. గురువారం వార్షిక తనిఖీలో భాగంగా అర్ధవీడు గ్రంథాలయాన్ని పరిశీలించారు. పలు దస్త్రాలను తనిఖీ చేశారు. భవనం నుంచి గ్రంథాలయాన్ని ఖాళీగా ఉన్న ప్రాథమిక పాఠశాలకు మార్చాలని తెలియజేశారు. గ్రంథపాలకుడు శ్రీధర్‌రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

కృష్ణమాదిగ అరెస్టుకు నిరసనగా దీక్ష

కందులాపురం కూడలి (కంభం), న్యూస్‌టుడే : ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ అరెస్టుతో ఉద్యమాలను ఆపలేరని రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాలేంరాజు అన్నారు. గురువారం కందులాపురం కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. మంద కృష్ణ మాదిగ అరెస్టును తీవ్రంగా వ్యతిరేకించారు. ఉద్యమాన్ని ఉద్ధృతం చేసి వర్గీకరణ సాధన సాధించుకుంటామన్నారు. ఆయన అరెస్టుకు నిరసనగా ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన దీక్షలు చేపట్టారు. దీక్షలో జిల్లా కార్యదర్శి జయరాజు, నియోజకవర్గ నాయకుడు రమేష్ , మండల నాయకులు రాజు, శ్రీకాంత్, అజయ్, శ్యాం, అరుణ్, సాగర్ పాల్గొన్నారు.



దీక్షలో ఎంఆర్పీఎస్ నాయకులు

CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



AGRIBUSINESS

రొయ్యలు (ఒనామి) ఏకౌంట్ అయిన స్పాట్ క్యాష్‌కి కొనబడును. రైతులు, మీడియేటర్స్, మేత (Feed) కెమికల్స్ వ్యాపారస్తులకు పెట్టుబడి సౌకర్యం కలదు. 7306233333

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపు ఒత్తులు మీ ద్వారా తయారు చేయించి By Back తీసుకోబడును రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73973 21499, 99401 39053.

EDUCATION

M.B.A., M.A., M.Sc. (All Sub), B.Com., B.A., B.Sc. (All Sub), Diploma. B.Tech., M.Tech., M.Phil., Ph.D, D-Parmacy, Paramedical Courses. Blise, Mlise, Clise. Noble Institute of Education, Dargamitta, Nellore. 0861-2330812, 80083 03655

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

HOME TUTIONS

Wanted Lady Teacher for Home Tution for 7th & 8th Class Opp: D-Mart Shopping Mall, Ongole. Call: 7013640817.

Advertisement Enquiry
9701112824
8008709902
9652666030
8008709971

HEALTH CARE



MARRIAGE SERVICES

నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలతో యాదవ వివాహ పరిచయ వేదిక : ప్రతి నెల 6వ తేది 9AM - 2PM. స్థలం : యాదవ భవన్, దిబ్బమిట్ట రోడ్డు, ఆర్.టి.సి బస్టాండ్ ఎదురు వీధి, ఒంగోలు టౌన్. ఫీజు : 1000/- సుందరయ్య యాదవ్. సెల్: 99497 12838.

PEOPLE CARE

OLD AGE HOME

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

రాజధాని అమరావతి రాయపూడి మందడం, ఉద్దండరాయునిపాలెం వెలగపూడికి అతి దగ్గరలో గ॥ 7500/- అపార్ట్‌మెంట్ ప్లాట్ 15 లక్షలు. బ్యాంక్‌లోన్ కలదు. 92464 70909.

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

PLOT FOR SALE

7 **లక్షలు** కలది 6.10 లక్షలు మాత్రమే. అమరావతి కొత్త రైల్వే లైన్‌కు 2 KM, ఔటర్‌కి 100 మీ, ఐకాన్ బ్రిడ్జికి 2 KMలో సొంత ఇంటి స్థలం. (నో బ్రోకర్స్). ✆ 95507 63551.

JOBS

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

DS-MAX నందు 27 సం॥ లోపు ఇంటర్ to PG యువకులు 15,000/- పైన వెంటనే కావలెను. ఉచిత వసతి కలదు. ✆ 80964 25651, 90323 23256.

లేడీ (వైశ్యకులస్తులు) వంట మనిషి కావలెను. ఒంగోలు, నిజామాబాద్‌లలో ఇంటి, వంటపనిచేయుటకు (అన్ని వసతులు కల్పించి) 25 సం॥ నుండి 45 సం॥లోపు వారు మరియు ఒంగోలులోని అపోలో ఫైప్స్ నందు పనిచేయుటకు వర్కర్ కావలెను. ✆ 9440265171.

లలితా బ్రాండ్‌రైస్ ఒంగోలుకు అనుభజ్ఞులైన అకౌంటెంట్ (టాలీ), స్టోర్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, అప్పి ఆటో డ్రైవర్స్, డెలివరి బాయ్స్ కావలెను. మంచిజీతం. 9885741410.

ఒంగోలులో HR GROUP All Home Needs Store & షోరూమ్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ & గోడౌన్ ఇన్‌ఛార్జి, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ కావలెను. Q: 10th - డిగ్రీ, జీ: 9 -11,500, A: 22- 45y, . Send Your Resume Mail Id:hrgroups997@gmail.com. ✆ 94415 46479

ఒంగోలు, నంద్యాలలో మా కంపెనీ యందు జరుగుచున్న పనులను నిర్వహించుటకు 2-3 సం॥ల అనుభవంగల సివిల్ ఇంజనీర్ / ఒంగోలులోని మా ఆఫీసు యందు పనిచేయుటకు పర్చేజ్ మేనేజర్ 2 సం॥ల ఇతర కన్‌స్ట్రక్షన్ కంపెనీలలో పనిచేసిన అనుభవం కలవారు కావలెను. Email అడ్రస్. bramanjicontractor@gmail.com ✆ 7995557832- 33.

షేర్లు ఆపరేటింగ్ చేయుటకు లేడి కంప్యూటర్ ఆపరేటర్స్ -2 కావలెను. సంబందిత రంగంలో అనుభవము & ఒంగోలు లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర: ఇస్మాయిల్ గ్రూప్ ✆ 8886999993.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



TVS టూవీలర్ కంపెనీకు అకౌంటెంట్స్ -2, Q: B.Com/ M.Com with Tally, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ -2, Q: 10th, కన్‌స్ట్రక్షన్ మేనేజరు -1. అనుభవము కలవారు కావలెను. సం॥ విష్ణుప్రియ TVS, గుంటూరురోడ్డు, ఒంగోలు. సెల్: 9392048667, 08592 -235551.

కందుకూరు, మేదరమెట్ల, నరసరావుపేట పరిసర ప్రాంతాలలో సెక్యూరిటీ గార్డ్స్ అర్జంటుగా కావలెను. జీ: 10,000/- ఫ్రీరూం, సబ్సిడీ భోజనం. ✆ 77020 87713, 99661 90918.

ప్రముఖ ప్లైఉడ్, పేపర్, సిమెంట్ ఫ్యాక్టరీలకు సెక్యూరిటి గార్డ్స్, హెల్పర్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ M/F కావలెను. జీతం: రూ. 13 వేలు - 18 వేలు. రూమ్ + మీల్స్ ఫ్రీ. ✆ 91336 11487, 80968 01953.

లారీ డ్రైవర్స్ కావలెను. విజయవాడ సిటీలో ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో AP & కర్ణాటక తిరుగుటకు లైసెన్సు కల్గిన లారీ డ్రైవర్లు సంప్రదించండి. ✆ 83338 23528.

MARKETING / SALES

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpop-corn.com) for Vizag Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

ప్రముఖ దినపత్రికకు ప్రకాశం జిల్లాలో ప్రకటనలు సేకరించుటకు యువకులు కావలెను. వయస్సు: 19-26 సం॥లు అర్హత: ఇంటర్ / డిగ్రీ తెలుగు చదవడం, వ్రాయడం ఇంగ్లీష్ భాషపై అవగాహన, రూ. జీతం: 10,645/-+ టి.ఏ + డి.ఏ, ఇన్‌సెంటీవ్స్. సంప్ర: 8008555132.

SECURITY GUARDS

అద్దంకి ప్రాంతము నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ 12 గం॥ జీతం: 9500-10,000 రూమ్ మరియు భోజన సదుపాయము కలదు. 81062 99599, 97030 50011.

TOURS & TRAVELS

గోవా కర్ణాటక 20 క్షేత్రాలు ఈనెల 19న, శిరిడి + 21 క్షేత్రాలు ఈనెల 29న, శివరాత్రికి రామేశ్వరం + 30 క్షే॥ ఫిబ్రవరి 7న, ఫిబ్రవరి 27న 5 రో॥ పూరియాత్ర. ✆ 98662 46466.

నెల్లూరులో జనవరి 21న బలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక



బలిజ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ నెల్లూరులో జనవరి 21న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : డి.ఎస్.ఆర్. కళ్యాణ మండపం, డోర్ నెం. 23-1219, శోధన్‌నగర్, ఆర్.టి.సి.బస్టాండ్ దగ్గర, నెల్లూరు.

ప్రత్యేకతలివీ.....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 11-01-2018.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, 24-384ఎ, 2వ అంతస్తు, పి.ఎస్.ఆర్.ఎన్‌క్లేవ్, సరస్వతినగర్, నెల్లూరు. ఫోన్స్ : 8897511778, 9704671294, అనంతపురం : 8008551134, కర్నూలు : 8008551140, తిరుపతి : 9121178837, కడప : 8008551141, ఒంగోలు : 9121178837.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ID Proof (Aadhar / Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా మా WhatsApp Number : 8008550212 కు పంపగలరు. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

న్యాయబద్ధమైన పరిహారం ఇవ్వాలని ధర్నా

పొదిలి, న్యూస్‌టుడే: నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయబద్ధంగా నష్టపరిహారం ఇవ్వాలని పొదిలి ప్రాంతీయ సీపీఎం నాయకులు ఎం.రమేష్ అన్నారు. ఈ మేరకు పొదిలి తహసీల్దారు కార్యాలయం ఎదుట భూములు కోల్పోతున్న రైతులతో కలిసి గురువారం ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోతున్న వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ ధరకు నాలుగు రెట్లు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అధికారులు ఆ ప్రకారం పరిహారం ఇవ్వకుండా నామమాత్రపు ధర ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పొదిలి ఎంపీపీ కె.నరసింహారావు మాట్లాడుతూ కరవుకాటకాలతో అల్లాడుతున్న ఈ ప్రాంత రైతులకు... న్యాయమైన పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. సెటిల్‌మెంట్ భూములకు సమానంగా అసైన్‌మెంటు, పశువులబీడు, వాగు పోరంబోకు భూములకు పరిహారం ఇవ్వాలన్నారు. అనంతరం తహసీల్దారు పి.విద్యాసాగరుడుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపాటి సాల్మన్‌మాదిగ, ప్రజాహక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సాయిదత్, రాజుపాలెం, కంభాలపాడు, పొదిలి, పోతవరం, పెదారికట్ల, చినారికట్ల, మల్లవరం గ్రామాల రైతులు పాల్గొన్నారు.



పొదిలి తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

దిగంబరస్వామికి ఘన స్వాగతం

ఒంగోలు సాంస్కృతిక విభాగం, **న్యూస్‌టుడే:** జైన సంప్రదాయానికి చెందిన దిగంబర స్వామి విశ్వేశ్వర ముని మహారాజ్‌కు ఒంగోలులో ఘన స్వాగతం పలికారు. గురువారం... తమిళనాడు నుంచి బిహార్ వెళ్తున్న ఆయన కొద్ది సేపు ఒంగోలులో ఆగారు. గాంధీనగర్ వద్ద... ఆయన శిష్యులు దినేష్ తదితరులు స్వాగతం పలికారు.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 3, 2018 విజేతలు

1. పి. పద్మజ, బెంగళూరు; 2. ఇ. నాగకుమారి, నందికొట్కూరు; 3 ఏ. జ్యోత్స్న, శ్రీరాంనగర్ కాలనీ; 4. వకుళా దేవి, గుంటూరు; 5. కె. దుర్గామీనా, కాకినాడ; 6. జి. విజిత, యర్రగుంట్ల, కడప; 7. టి. కళ్యాణి, ప్రొద్దుటూరు; 8. టి. వల్లీసాయి, ఉయ్యూరు; 9. టి. అనురాధ, గుంటూరు; 10. టి. విజయలక్ష్మి, చిలకలూరిపేట. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

చెంబుకు శవయాత్ర

కంభం, న్యూస్‌టుడే : జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు చెంబుకు శవయాత్రను చేపట్టారు. పాడె తయారు చేసి శవం తరహాలో చెంబును ఉంచి బాలికలు, బాలురు దాన్ని నాలుగు వైపులా భుజాన ఎత్తుకుని మోశారు. నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ చేపట్టారు. కళాశాల నుంచి వ్యాపార కూడలి మీదుగా ఆర్టీసీ బస్టాండ్, కందులాపురం కూడలి వరకూ ఇది కొనసాగింది. అక్కడ మానవహారంగా ఏర్పడి బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. చెంబును పట్టుకుని బయటకు వెళ్లే సంస్కృతి వద్దు, మరుగుదొడ్డే ఆరోగ్యవంత మని నినాదాలు చేశారు. ప్రోగ్రాం అధికారి మురళీకృష్ణ, అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

◗ తురిమెళ్లలో జరిగిన జన్మభూమి - మా ఊరులో భాగంగా జూనియర్ కళాశాల విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టి గ్రామంలోని పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. ప్రిన్సిపల్ సైమన్ విక్టర్ ఆధ్వర్యం వహించారు. మరుగుదొడ్ల ప్రాముఖ్యత, బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు.



చెంబు శవయాత్రలో పాడెను మోస్తున్న విద్యార్థులు



ఇసుకలో కలిసిన మట్టి



మేదరవీధిలో నెర్రెలిచ్చిన సీసీ రోడ్డు



మరో చోట అదే తీరు...

కరడు గట్టిన నిర్లక్ష్యం!

- సిమెంటు గడ్డలతోనే నిర్మాణం
- రూ. 1.40 కోట్ల రహదారి నాణ్యతకు తూట్లు
- నిర్మాణ దశలోనే నెర్రెలిస్తున్న వైనం
- నేతల మాటున అధికారుల మౌనం

ఈనాడు డిజిటల్- ఒంగోలు

పనుల్లో నేతల పెత్తనం ఎక్కువైతే...! పనుల్లో అధికారులు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తే...! పనుల కేటాయింపులోనే కాసులు ఊసులు మొదలైతే...! ఆ పని ఫలితం ఇదిగో కంభంలో వేస్తున్న కొత్త రహదారిలా ఉంటుంది. వేసిన రోజునే పాడయ్యేలా.., గడ్డ కట్టిన సిమెంటు వాడేలా.., పనుల ఉద్దేశం మొత్తం దెబ్బతినేలా...!

కంభంలో ప్రస్తుతం రూ. 1.40 కోట్ల అంచనాలతో రహదారి నిర్మాణం జరుగుతోంది. దీనిలో నాణ్యత డొల్లతనం కనిపిస్తోంది. వేసిన కొద్దిసేపటికే రహదారి మొత్తం నెర్రెలిచ్చి పోతుంది. శీలం వీధి, జయప్రకాశ్ వీధి, మేదర వీధి, తెలుగు వీధి, కాపవీధి, సాధుమియా వీధి, కోనేటి వీధి, రంగా వీధి మీదుగా కంభం చెరువుకు వెళ్లే మార్గంలో అంకాలమ్మ గుడి సమీపం వరకు నిర్మాణ చేపడుతున్నారు. పరిధి 1.80 కిలోమీటర్లు, వ్యయం ఆర్‌డీఎఫ్, ఉపాధి నిధుల నుంచి రూ. 1.40 కోట్లు. దీన్ని 14 భాగాలుగా నిర్మించేలా పనులు ప్రారంభించారు. పంచాయతీరాజ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, దిగువ స్థాయి సిబ్బంది పట్టీపట్టనట్లు వ్యవహరించడంతో రహదారి నిర్మాణం జరిగిన కొద్ది గంటలకే నాణ్యత లోపాలు బయటపడుతున్నాయి. చేసిన వెంటనే నెర్రెలిస్తుండడంతో వాటిపై పనివారు మళ్లీ సిమెంటు పూత పూస్తున్నారు. క్యూరింగ్‌కు అనువుగా కట్టలు వేసేందుకు మట్టిని ట్రాక్టర్లతో రోడ్డు పైకి ఎక్కిస్తున్నారు. నెర్రెలిస్తున్నా కేవలం గాలి వల్ల అలా వస్తుందంటూ గుత్తేదారులు, ఇసుక సరిగా లేకపోవడమే నెర్రెలకు కారణమని, ఆ ఇసుకను ఆపేశామని పర్యవేక్షకులు పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. రాజకీయ జోక్యం కారణంగానే నాణ్యత లోపాలున్నా, అధికారులు ఇటువైపు చూడడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.



మేదర వీధిలో నిర్మిస్తున్న సిమెంటు రహదారి



పూర్తిగా గడ్డలు గట్టిన సిమెంటు

ఇసుక, సిమెంటులో నాణ్యత డొల్ల

సిమెంటు కాలం చెల్లిపోవడంతో సంచుల్లోనే గడ్డ కట్టేసింది. దాన్నే నిర్మాణం కానిచ్చేస్తున్నారు. సమీపంలోని దొండపాడు చెరువు వద్ద ఇసుకను తరలిస్తున్నారు. దీనిలో 40 శాతం మట్టి కలుస్తోంది. ఇలా రహదారి నిర్మాణంలో కీలకమైన మిశ్రమాలను కలపడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. నీరు నిల్వ చేసేందుకు ఏర్పాటు చేయాల్సిన మట్టికట్టలకు మట్టిని ముందుగా తోలించి ఉంటే బాగుండేది. రహదారి నిర్మాణం జరిగిన మరుసటి రోజే ట్రాక్టర్‌తో మట్టిని తెచ్చి రోడ్డుపై వేసి కట్టలు వేస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే వేరే దారి లేకపోవడం వల్ల తోలకం తప్పడం లేదని గుత్తేదారు అంటున్నారు. నిర్మాణ సామగ్రిని మిళితం చేసే యంత్రాల వద్ద ఎటువంటి పర్యవేక్షణ లేదు. దీంతో వారికి నచ్చినట్లు వేస్తున్నారు. ఈ పనుల తీరుపై జేఈ సుబ్బారెడ్డిని వివరణ కోరగా, పనులు నాణ్యంగానే చేస్తున్నామన్నారు. సిమెంటు గడ్డ కట్టిన విషయం, ఇసుకలో మట్టి విషయం ప్రస్తావించగా పునరావృతం కాకుండా చూస్తామని చెప్పారు.

ప్రజా సంక్షేమం... అభివృద్ధే ధ్యేయం

☛ రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. ముండ్లమూరు మండలంలోని పసుపుగల్లులో గురువారం సర్పంచి వెంకటనరసమ్మ అధ్యక్షతన నిర్వహించిన 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చి లక్షల కోట్ల రూపాయలు మింగేసిందే తప్ప ఏ ఒక్క ఎకరానికీ చుక్కనీరు ఇవ్వలేదన్నారు. జగన్మోహన్‌రెడ్డికి చెందిన రూ.42 వేల కోట్ల ఆస్తులను ఈడీ జప్తు చేసిందన్నారు. ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్తున్న ఆయన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. నదుల అనుసంధానం, పట్టిసీమ నీటిని కృష్ణ నదికి మళ్లించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పర్చూరు నియోజకవర్గంలో 60 వేల ఎకరాలకు సాగునీరు సరఫరా చేశామన్నారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పత్తి సాధించేలా రైతులకు సూచనలు ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్రాన్ని విభజించి అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. అలాంటి పరిస్థితుల్లో అధికారం చేపట్టిన చంద్రబాబు మూడున్నరేళ్లలోనే రాష్ట్రానికి దేశవ్యాప్త గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని వివరించారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు నీరు-చెట్టు, పంట సంజీవని కుంటలు ఏర్పాటు చేశామన్నారు. దొనకొండ నుంచి రేణంగివరం వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణ్చానికి ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వివరించారు. కార్యక్రమంలో జన్మభూమి-మా ఊరు రాష్ట్ర పరిశీలకుడు ఆనందకుమార్ ఝా, ఎంపీపీ వెంకట్రావు, ప్రత్యేకాధికారి రవికుమార్, మండల ప్రత్యేకాధికారి మాలకొండారెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ చిన్న సుబ్బారావు, జడ్పీటీసీ సభ్యుడు కొక్కెర నాగరాజు, తహసీల్దార్ గంగాధర్‌రావు, ఎంపీడీవో వెంకటరెడ్డి, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుకు మంజూరైన 'రైతు రథం' ట్రాక్టరుపై మంత్రి, తదితరులు

సంక్రాంతి తర్వాత సామూహిక గృహ ప్రవేశాలు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తోందని కలెక్టర్ వినయ్‌చంద్ పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని 9వ వార్డులో 'జన్మభూమి -మా ఊరు' గ్రామసభను గురువారం నిర్వహించారు. ఈ సభకు ఆయన హాజరై మాట్లాడారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు. ఈ సభల్లో అధికారులే మీ దగ్గరకు వచ్చి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తారన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 65 వేల గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 32 లక్షల గృహాలు నిర్మాణంలో ఉన్నాయని, సంక్రాంతి తర్వాత ఏక కాలంలో సామూహిక గృహ ప్రవేశాలు చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రతి నియోజకవర్గానికి జన్మభూమి కార్యక్రమంలో రెండు వేల పింఛన్లు మంజూరు చేశారని, ఇంకా అర్జీలు ఉంటే 3వేల వరకైనా మంజూరు చేయనున్నట్టు తెలిపారు. జిల్లాకు 16 వేల రేషన్ కార్డులు మంజూరైనట్టు చెప్పారు. అభివృద్ధి పనుల్లో అవినీతికి పాల్పడితే గుత్తేదారులను బ్లాక్‌లిస్టులో పెట్టాలని కందుకూరు మున్సిపల్ కమిషనర్‌కు కలెక్టర్ సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పోషకాహారం పంపిణీ చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. చంద్రన్న కానుకలను పరిశీలించి పంపిణీ చేశారు. కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలను అందజేశారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం నివాసంలో కొంతసమయం గడిపారు. అనంతరం 9వ వార్డులో రహదారులకు శంకుస్థాపన చేశారు. రహదారు వెంట విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పోతుల రామారావు, మాజీ ఎమ్మెల్యేలు దివి శివరాం, అదెన్న, ఆర్డీవో మల్లికార్జున, కమిషనర్ శ్రీనివాసన్, ప్రాంతీయ వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పిడికిటి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు శ్రీను, వలేటి రాఘవులు, వీరారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి మొక్క నాటుతున్న కలెక్టర్ వినయ్‌చంద్, చిత్రంలో ఎమ్మెల్యే పోతుల రామారావు, మాజీ ఎమ్మెల్యే శివరామ్

మార్గదర్శి చీరాల శాఖలో చిట్ గ్రూపుల వివరాలు

చీరాల: మార్గదర్శి చిట్‌ఫండ్ చీరాల శాఖలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిట్ గ్రూపుల వివరాలు ఇలా ఉన్నాయి. అదనపు సమాచారం కోసం జి.సురేంద్ర, బ్రాంచి మేనేజరును సంప్రదించవచ్చు.
ఫోన్ నెంబరు: 08594 237707
సెల్‌నెంబరు: 8008442727

క్రమ సంఖ్య	చిట్ విలువ	నెలలు	నెలసరి వాయిదాలు
1.	10,00,000	50	20,000
2.	5,00,000	50	10,000
3.	3,00,000	50	6,000
4.	50,000	40	1,250
5.	2,00,000	40	5,000
6.	20,00,000	40	50,000
7.	1,00,000	40	2,500
8.	1,00,000	25	4,000

తెలివైన వాళ్లకు జీవితమో మధుర స్వప్నం... మూర్ఖులకు అదో నాటకం

మంచి మాటలు

ఏదైనా కోల్పోయిన చోటే వెతుక్కోవాలి

జీవామృత ఫలం

- ఎకరానికి 30 బస్తాల దిగుబడి
- ఆదర్శంగా నిలుస్తున్న చంద్రారెడ్డి



తయారుచేసిన జీవామృతం



అజోల్లా నాచు



ఏరువాక మొక్కలు

రసాయన ఎరువుల విచ్చలవిడి వినియోగంతో భూమి నిస్సారమవుతోంది ... ఫలితంగా అనవసర వ్యయం పెరగడం .. దిగుబడిపై ప్రభావం చూపడం జరుగుతోందని శాస్త్రవేత్తలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఫలితంగానే అన్నదాతలకు నష్టాలు తప్పటంలేదు ... అయితే సుభాష్ పాలేకర్ చూపిన మార్గంలో జీవామృతాన్ని వ్యవసాయంలో వినియోగించి అనేక మంది మంచి దిగుబడి సాధిస్తున్నారు.. ఇదే కోవలో గడిచిన నాలుగేళ్లుగా సేంద్రియ వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తారు యువ రైతు చంద్రారెడ్డి.

– న్యూస్‌టుడే, చీరాల అర్బన్



జీవామృతంతో సాగుచేసిన వరి

ఒక ఆవుతో సుమారు 30 ఎకరాల్లో వ్యవసాయం చేసేందుకు అవకాశం ఉందని సేంద్రియ నిపుణుల అంటారు. దీన్ని చేయటానికి అన్నదాతలు ఇప్పుడిప్పుడే ముందుకొస్తున్నారు. తద్వారా భూమి ఎంతో సారవంతంగా మారటంతోపాటు ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తోంది.. దీనిపై రైతాంగానికి అవగాహన కల్పించేందుకు నవ్యాంధ్ర రాజధానిలో ప్రభుత్వం అవగాహన సదస్సులు సైతం ఏర్పాటు చేస్తోంది.

చీరాల మండలం పాతచీరాలకు చెందిన ఎస్. చంద్రారెడ్డి ఒక సేవా సంస్థను స్థాపించి వ్యవసాయ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో పాటు తనకున్న కొద్దిపాటి పొలంతో పాటు మరికొంత కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. పాలేకర్ ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచుకున్న ఈయన జాండ్రపేటలో కేవలం సేంద్రియ బాటలో నాలుగేళ్లుగా వరి సాగుచేస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు.

జీవామృతం తయారీ ఇలా..

200 లీటర్ల నీరు, పది లీటర్ల ఆవుమూత్రం, పది కిలోల ఆవు పేడ, 2 కిలోల శనగపిండి (లేదా ఉలవ పిండి), 2 కిలోల నల్లబెల్లం, గుప్పెడు మట్టి తీసుకొని దీన్ని తయారు చేయాలి. తొలుతగా నీరు పోసి అందులో ఆవుమూత్రం, పేడ, బెల్లం, శనగపిండి వేసి మిశ్రమాన్ని తయారు చేసుకోవాలి. ఇలా తయారు చేసిన మిశ్రమాన్ని 48 గంటలు నిల్వచేసిన తరువాత పొలంలో పిచికారీ చేసుకోవాలి. సాగునీటిలోనైనా ఈ మిశ్రమాన్ని కలపవచ్చు. ఇలా 20 రోజులకోసారి పంట కాలవ్యవధిలో అందించాలి. పంటకు తెగుళ్లు ఆశించకుండా అప్పుడప్పుడు వేప కషాయం కూడా పొలంలో పిచికారీ సైతం చేస్తున్నారు.



సాగునీటిలో జీవామృతం కలుపుతున్న చంద్రారెడ్డి

పొలం గట్టుపై ఏరువాక మొక్కలు

పొలం చుట్టూ ఏరువాక మొక్కలు సైతం పెంచారు. వీటిని పెంచటం వల్ల ఎలుకల బెడద ఉండదు. గాలిలో ఉన్న నత్రజనిని మొక్క పీల్చుకొని భూమికి అందజేస్తోంది. ఈ మొక్కలు బయోఫెన్సింగ్‌గా పొలానికి ఉపయోగపడతాయి. పచ్చిరొట్ట ఎరువుగా కూడా వినియోగించుకోవచ్చు.

- **అజోల్లా:** ఇదీ ఒక రకమైన నాచు. దీన్ని పొలంలో వేయటం వలన నత్రజని సమూలంగా అందుతోంది. కలుపు పెరగదు.

తక్కువ వ్యయంతో ...

ప్రస్తుతం సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయటం వల్ల ఎకరానికి 30 బస్తాల దిగుబడి వస్తోంది. ఖర్చు కూడా బాగా తక్కువ. ఒకసారి జీవామృతం తయారీకి రూ.300లు వ్యయం చేయాల్సి ఉంది. ఇలా పంట కాలం అంటే ఏడు సార్లు రూ.2100, విత్తనాలు, దుక్కి, కోతకూలి మరో రూ.8000లు ఖర్చు ఉంటోంది. ఈ ధాన్యానికి రసాయనిక ఎరువులతో పండించిన ధాన్యం కన్నా బస్తా రూ.500ల వరకూ మార్కెట్‌లో అధికంగా ఉంటోంది.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులు

ప్రకృతి వ్యవసాయం గురించి తెలుసుకున్న పెద్ద రైతులు కూడా తమ సాగు విధానాలు మార్చుతున్నారు. చిన్నరైతులు మాత్రం ఈవైపుకి రావటంలేదు. ప్రభుత్వం ముందుకొచ్చి దీనిపై ఉచితంగా శిక్షణతోపాటు ఆవులను అందించాలి. దీని ద్వారా పండించిన పంటకు గుర్తింపు ఇవ్వాలి. మార్కెటింగ్ వసతి కల్పించాలి. ఇలా చేస్తే అన్నదాతలకు సరైన మార్గనిర్దేశం లభిస్తుంది.

– చంద్రారెడ్డి, పాతచీరాల



జాతీయ, రాష్ట్రీయ చిహ్నాలు



కస్తూర్బా గాంధీ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో ...

గోడల పాఠాలు

- ప్రభుత్వ పాఠశాలల్లో ఆకట్టుకునే బొమ్మలు

ఓ మంచి మాట .. ఆర్యోక్తి .. సూక్తి చిన్నారులపై ఎంతో ప్రభావం చూపుతాయి. ఇక చిత్రరూపంగా చెప్పేవి వారి మదిలో నాటుకుపోతాయి. అందువల్లే అక్కడి ప్రభుత్వ బడుల్లో గోడలన్నీ విద్యార్థులకు పాఠాలు చెబుతున్నాయి. తెలుగు, ఆంగ్లం మొదలు సాంఘిక, సామాన్య శాస్త్రాల్లోని ప్రధానమైన అంశాలన్నీ స్కూలు గోడలు, ప్రహరీలపై రాయిస్తున్నారు. ఇది వారి జ్ఞాన సంపద పెంపునకు సహకరిస్తోంది.

– న్యూస్‌టుడే, చీరాల పట్టణం



మసీదుకూడలిలో ఉన్న స్పెషల్ మున్సిపల్ ప్రైమరీ పాఠశాల

చీరాలలోని ప్రధానమైన ప్రభుత్వ పాఠశాలల్లోని గదులు, గోడలపై విద్యార్థులకు ఉపకరించే ఎన్నో అంశాలను రాయిస్తున్నారు. జాతీయ నాయకులు, మనదేశ చరిత్ర తదితర ముఖ్యమైన అంశాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గోడలపై ఉన వివిధ రకాల చిత్రాలు, సామెతలు, సూక్తులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. కస్తూర్బాగాంధీ బాలికోన్నత పాఠశాల, మసీదు కూడలిలో ఉన్న స్పెషల్ మున్సిపల్ ప్రైమరీ పాఠశాల, పేరాల ఏఆర్ఎంహెచ్ పాఠశాలలో బొమ్మలు ఆకట్టుకుంటున్నాయి. ఇవేకాక పేరాల శృంగారపేట ప్రాథమిక పాఠశాలలోని సూక్తులు, ప్రముఖుల జీవనచిత్రాలు ఆలోచింపజేసేవిగా ఉన్నాయి. గ్రంథాలయాలు, కార్యాలయం, ల్యాబ్ తదితర గదులలో విద్యార్థుల జీవితంలో ఉపయోగపడే వివిధ సామెతలు, సూక్తులు గాంధీజీ, అంబేడ్కర్, చాచా నెహ్రూ, రవీంద్రనాథ్‌ఠాగూర్, సర్వేపల్లి రాధాకృష్ణ వంటి జాతీయ నాయకులు, తెలుగు తల్లితో పాటు భారతదేశ రాష్ట్రాలు, వాటి విశిష్టత తెలిపే చిత్రాలు పొందుపరిచారు.



వృక్షం ఆవశ్యకతను తెలిపే చిత్రం వద్ద విద్యార్థులు

అయ్యప్ప స్మరణం.. అన్నదాన సంతర్పణం

- ఏడేళ్లుగా నిరాటంకంగా క్రతువు
- ఏటా రూ. లక్షల వ్యయం



మానవ సేవే మాధవ సేవని తలిచారు ఆ సంఘ సభ్యులు. అయ్యప్ప స్మరణలో ఉన్న స్వాములకు అన్నదానం చేస్తే మరింత ఫలితముంటుందని భావించి ఆ దిశగా అడుగులేశారు. పదుగురితో చర్చించి ఆ ఆలోచనను ఆచరణలో పెట్టారు. దాతలు, భక్తుల ప్రోత్సాహం, సహాయ సహకారాలతో ముందుకేగారు. ఒకటికాదు.. రెండు కాదు.. ఏకంగా ఏడేళ్లుగా నిరంతరాయంగా ఈ క్రతువు నిర్వహిస్తూ తమ పెద్ద మనసును చాటుతున్నారు మార్టూరు అయ్యప్ప సేవా సంఘం సభ్యులు.

–న్యూస్‌టుడే, మార్టూరు

మార్టూరు సమీపంలో జాతీయ రహదారి వెంటున్న శ్రీదుర్గామల్లేశ్వర స్వామి ఆలయం అన్నదాన వితరణకు ప్రధాన వేదికగా మారింది. మార్టూరు, యద్దనపూడి, బల్లికురవ, చిలకలూరిపేట, సంతమాగులూరు, జేపంగులూరు తదితర ప్రాంతాల నుంచి విచ్చేస్తున్న అయ్యప్పలు, భవానీలు, శివస్వాములకు ఈ ఆలయ ప్రాంగణంలో నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. అయ్యప్ప సేవా సంఘం సభ్యులు దాతల సహాయ, సహకారాలను అందిపుచ్చుకుని 50 రోజులుగా మాలధారులకు మిఠాయిలతో కలిసిన మంచి భోజనాన్ని అందిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు విచ్చేసిన స్వాములకు లేదనకుండా దీన్ని కొనసాగిస్తున్నారు.


ఏటా ఆరేడు లక్షలు వెచ్చించి...

దుర్గా మల్లేశ్వరుని సన్నిధిలో అయ్యప్ప సేవా సంఘం వారు అన్నదానం చేస్తున్నారు. దూరప్రాంతాల నుంచి వస్తున్న వారిని ప్రాంగణంలో వసతి కల్పించడంతో పాటు అన్నదానం చేస్తున్నారు. గ్రానైట్ యజమానులు, విఘ్నేశ్వర కూరగాయల వర్తక సంఘం ప్రతినిధులు, దాతలు, భక్తుల సాయంతో దీన్ని కొనసాగిస్తున్నారు. ఇందుకు ప్రతి ఏడాది రూ. 6 నుంచి 7 లక్షల వ్యయాన్ని వెరవకుండా దాతలు భరించటం వారిలోని భక్తిభావానికి ప్రతీకగా నిలిచింది. నిత్యం 500కు పైగా మాలధారణ భక్తులు ఇక్కడ అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. ఏడేళ్ల క్రితం 200 మంది స్వాములతో ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు మరింత విస్తరించింది.



ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న అయ్యప్ప సేవాసంఘం ప్రతినిధులు

ఓ మహా క్రతువుని తలపిస్తోంది



దుర్గామల్లేశ్వరుని సన్నిధిలో నిత్యం మాలధారులకు అన్నదానం చేపట్టడం ఓ మహాక్రతువుని తలపిస్తోంది. వందల సంఖ్యలో తరలివస్తున్న స్వాములకు అన్నిరకాల వంటకాలతో లేదనకుండా వడ్డించటం దాతల భక్తి భావాన్ని చాటుతోంది. ఏడేళ్లుగా క్రమం తప్పకుండా అయ్యప్పసేవా సంఘ సభ్యులు మాలధారులకు నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమం ఈప్రాంతానికే గర్వకారణంగా నిలుస్తోంది.

– మృత్యుంజయ శాస్త్రి, ఆలయ ప్రధానార్చకులు

దాతల ప్రోత్సాహంతోనే ముందడుగు



స్వాములకు క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం దాతల ప్రోత్సాహంతోనే సాధ్యమవుతోంది. ప్రతిరోజు 500 మంది వరకు స్వాములు దుర్గామల్లేశ్వరుని సన్నిధిలో అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారు. ఇందుకు భారీగా నిధులను దాతలు, భక్తులు సమకూరుస్తున్నారు.

– కంభంపాటి వెంకటరావు, అయ్యప్ప సేవాసంఘం ప్రతినిధి

మంచు తుంపర! మైమరిపించే జాతర!!



మంచుదుప్పటిలో చీరాల



దీపాలు వెలిగితేనే ప్రయాణం (పర్చూరులో)



పూలరేకులపై తుంపర్లు

పొగమంచు అందాలు అలరిస్తున్నాయి. వ్యవసాయ ప్రధానమైన పర్చూరు, వేటపాలెం ప్రాంతాలను కమ్మేయడంతో ఉదయం 9 గంటలు దాటినా బయటకు రావడం గగనమవుతోంది. చెరువుల్లో పుష్పాలు తుంపర్లతో చూపరులను ఆకట్టుకుంటున్నాయి. జివ్వుమనే పిల్లగాలిలో ప్రయాణం కాస్త ఇబ్బందిగానే ఉంటోందని స్థానికులంటున్నారు. ముందొచ్చే వాహనాలు, రోడ్లు సరిగా కనపడక అవస్థలు పడుతున్నామని వారంటున్నారు. వాహనాల లైట్లు వేసుకుని ప్రయాణాలు చేస్తూ తడిచి ముద్దవుతున్నారు.

– న్యూస్‌టుడే, పర్చూరు, వేటపాలెం



చీరాలలో ఇదీ పరిస్థితి

వృషభ రాజసం.. దశాబ్దాల వైభవం

- బోయినవారిపాలెంలో రాష్ట్రస్థాయి గిత్తల బల ప్రదర్శన
- నందమూరి కుటుంబానికి చెందిన ఎడ్లూ తలపడిన వైనం
- పదిహేనేళ్లుగా నిర్వహణ



ఒంగోలు వృషభ రాజం .. జిల్లాకే తలమానికం! అన్నదాతకు ఆదరువు .. ప్రకాశానికి గర్వకారణంగా నిలిచాయి ఇక్కడి గిత్తలు. అలాంటి మేలుజాతి గిత్తల బల ప్రదర్శన చూడముచ్చటగా ఉంటుంది. ఇదే సదాశయంతో బోయినవారిపాలెంలో ఎన్నో ఏళ్లుగా బల ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు గ్రామస్థులు. ప్రతి ఏటా ప్రతిష్ఠాత్మకంగా చేపడుతూ జిల్లా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెబుతున్నారు.

– న్యూస్‌టుడే, చీరాల గ్రామీణం

చీరాల మండలం బోయినవారిపాలెం అనగానే ఠక్కున పోలురాధా ఎడ్ల బల ప్రదర్శనలే కళ్లముందు కదలాడుతాయి. ప్రతి ఏటా నిర్వహిస్తూ రైతన్నల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతున్నారు. శ్రీకృష్ణయాదవ్ యూత్ ఆధ్వర్యంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నిర్వహిస్తున్న ఈ బలప్రదర్శనకు తెలుగు రాష్ట్రాలకు చెందిన అనేక జతల ఎడ్లు పాల్గొంటూ ఇక్కడి సంప్రదాయాలకు అద్దంపడుతున్నాయి.

ఎన్నో ఏళ్లుగా మమకారం..!

బోయినవారిపాలెం గ్రామ పంచాయతీలో పదిహేనేళ్లుగా పోలురాధ ఎడ్ల బల ప్రదర్శలు నిర్వహిస్తున్నారు. తొలుత పరుగు నిర్వహణతో ప్రస్థానం ప్రారంభమైంది. తదుపరి పోలురాధ అంశానికి శ్రీకారం చుట్టారు. కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కడప, ఖమ్మం జిల్లాలతోపాటు అనేక జిల్లాలు నుంచి పలు జాతుల ఎడ్లు తలపడి తమ సత్తాచాటుతున్నాయి. దీంతో జనవరి నెలలో పండుగ వాతావరణం నెలకొంటోంది.



పోటీలకు తీసుకొచ్చిన వృషభం

ఆద్యంతం... ఆసక్తికరం

ప్రతి ఏటా నిర్వహించే ఈ పోలురాధ ఎడ్ల పోటీల్లో గతంలో నందమూరి హరికృష్ణకు చెందిన ఎడ్లు తలపడ్డాయి. శ్రీకారం చుట్టిన ఏడాది 5 జతలు పాల్గొనగా, ప్రస్తుతం 25 నుంచి 30 జతల ఎడ్లు ఇందులో బరిలోకి దిగుతున్నాయి. ఇటీవల జనవరి 1న నిర్వహించిన బల ప్రదర్శన స్థానికులను అలరించింది. వీటితో పాటు పోలేరమ్మ తిరునాళ్లకు నిర్వహించే పొట్టేళ్ల బల ప్రదర్శన కూడా ఎంతో ఆసక్తికరంగా సాగుతుంది. భారీ బహుమతులుండడంతో వీటిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుకొని ఆసక్తిగా తిలకించడం విశేషం.



బండిని సిద్ధంచేస్తున్న దృశ్యం



రాష్ట్రస్థాయి బల ప్రదర్శనలో ఎడ్లజత

సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నాం



పోలురాధ ఎడ్ల బల ప్రదర్శన బోయినావారిపాలెంలో నిర్వహించడం వెనుక సంస్కృతిని కాపాడాలన్న తాపత్రయమే కన్పిస్తోంది. మన సంప్రదాయాలను మనమే కాపాడుకోవాలి. రైతులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో వీటికి శ్రీకారం చుట్టాం. గ్రామ పెద్దల సహకారంతో వీటిని సుహృద్భావ వాతావరణంలో నిర్వహిస్తున్నాం. – బి. కేశవులు, నిర్వాహకులు



One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithms & square root based calculations for excellent score.

ప్రతిభ

What is 'Compressibility factor'?

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\ nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2} nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of CO_2 = 30.98°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A. \frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

$Z = 1.$ $\qquad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\ H_2O_2 \rightarrow 2\ H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainty. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O}_2$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

$2x + 7(-2) = -2$

$\therefore x = 6$

b) $Ca\underline{O}_2$

$+2 + 2x = 0$

$\therefore x = -1$

(c) $\underline{O}F_2$

$x + 2(-1) = 0$

$x = +2$

d) $K_2\underline{Mn}O_4$

$2(+1) + x$

$+ 4(-2) = 0$

$\therefore x = +6$

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2\ N_2$

$N_1 = \frac{V_2\ N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

$= 0.5$ N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of 0.1 M $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of Δ G°?

A: $\Delta G° = -2.303\ RTlog\ K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atm pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\ CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\ H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

$= -778$ K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\ (g) + 3\ H_2\ (g) \rightleftharpoons 2\ NH_3\ (g)$



Writer:
ANS Sankara Rao
Subject Expert

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\ (s) \rightleftharpoons CaO\ (s) + CO_2\ (g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{36.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

$pH = -\log [H^+]$

$pH = -\log [5 \times 10^{-2}] = -[\log 5 + \log 10^{-2}]$

$= -[0.6990 - 2] = 1.3010$

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\ (10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

$pOH = -\log[OH^-] = -\log[1.1 \times 10^{-7}] = 6.96$

$\therefore pH = 14 - pOH = 14 - 6.96 = 7.04$

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

$pOH = -\log[OH^-] = -\log[10^{-1}] = -(-1) = 1$

$pH = 14 - pOH = 14 - 1 = 13$

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration $pH = -\log [H^+]$

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = p^{k_b} + \log \frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log \frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

$\therefore pH = 14 - pOH$

$= 14 - 5.8 = 8.2$

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net

BANK EXAMS
REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D

3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F

5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.



Writer:

G.Shashi Kumar

Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <

3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <

5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥

4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D

2) D $ F # A $ L # K % B

3) M $ F @ D @ B # K ★ A

4) D % Q $ F # A @ B @ T

5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap

3) pap map cap 4) map zap nap

5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal

2) people goal happiness

3) successful depends focus

4) goal depends happiness

5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD

3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&

3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)


కేంద్రమంత్రి సురేష్ ప్రభుతో ఎంపీ సుబ్బారెడ్డి

పొగాకు రైతుల సమస్యలపై కేంద్రమంత్రికి ఎంపీ వినతి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: పొగాకు సాగును స్వచ్ఛందంగా వదులుకునే రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.పది లక్షలు ప్రోత్సాహకంగా అందజేయాలని ఒంగోలు ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక శాఖ మంత్రి సురేష్ ప్రభుని గురువారం దిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. పొగాకు రైతులు ఏటేటా నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారని, అప్పులపాలైన కొందరు రైతులు ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డారని వివరించారు. రాష్ట్రంలో పొగాకును ఆలస్యంగా కొనుగోలు చేస్తున్న కారణంగా రైతులు ఏటా రూ.300 కోట్లు నష్టపోతున్నారని తెలిపారు.

ఒంగోలులో ఎఫ్‌ఎం ఏర్పాటు చేయాలి...

జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఎఫ్.ఎం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, రేడియో సిగ్నల్స్‌ను మెరుగుపరచాలని కేంద్ర ప్రసార సమాచార శాఖ మంత్రి స్మృతి ఇరానీని ఆయన కోరారు. జిల్లాలో 110 కిలోమీటర్ల పరిధిలో ఉన్న మత్స్యకారులు వేటకు వెళ్లినప్పుడు వాతావరణ పరిస్థితులు తెలుసుకునేందుకు రేడియోనే ఆధారమని గుర్తు చేశారు. విజయవాడ, హైదరాబాద్ కేంద్రాల ప్రసారాలకు సంబంధించిన సిగ్నల్స్ కూడా సరిగా అందటంలేదని వివరించారు.

జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా శిక్షణ

ఒంగోలు సంతపేట: గిరిజన యువతకు భూ సంబంధిత హక్కులపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మూడు రోజుల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిణి కంబంపాటి రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరులోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇస్తామన్నారు. పదో తరగతి ఆపై విద్యార్హత కలిగిన యువకులు అన్ని ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 10వ తేదీన సాయంత్ర 5 గంటలలోపు ప్రగతిభవన్‌లోని గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 క్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 ఢీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ.6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్లకూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (ఆర్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

SVBC

ఉదయం: 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV

ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

జీ తెలుగు

ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

మా

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

జెమిని

ఉదయం: 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO

ఉదయం: 06-00 ది నేక్డ్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, మధ్యాహ్నం: 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్మూర్ఫ్స్: ది గ్రేటర్ గుడ్.

ఈటీవీ అన్నదాతలో...
రేపు ఉదయం 6.30 గం.లకు

1. వేరుశనగలో పొగాకు లద్దెపురుగు నివారణ
2. పోషకాల గని 'బ్రొకొలి' సాగు
3. రబీ వరిపైరును ఆశించే పురుగులు - నివారణ

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ జైకిసాన్‌లో...
నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. పాలీహౌస్‌లో చామంతుల హాసం అధిక దిగుబడులతో రైతుల ఆనందం
2. డీఎన్‌ఏ ప్రయోగశాలకు జాతీయ గుర్తింపు శాస్త్రవేత్తలు, రైతుల్లో సంతోషం

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

నువ్వు సాగులో జాగ్రత్తలు



వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు: గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రాములు కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు: ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు: ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.

– న్యూస్‌టుడే, జీలుగుమిల్లి

ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీనివల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జల్లు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.
★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.
★ పొద్దుతిరుగుడులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.
★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

సమయాభావం... రైతులకు శాపం!



ఏటి వద్ద అసంపూర్తిగా నిర్మాణ పనులు

❖ గడువు ముగిసినా పూర్తికాని కనమళ్ల ఎత్తిపోతల పథకం

❖ వర్షంపై ఆధారపడి 600 ఎకరాల్లో పంటల సాగు

❖ నీరు లేక నిరాశాజనకంగా దిగుబడి



నీరు లేక వెలవెలబోతున్న కనమల్ల చెరువు

న్యూస్‌టుడే, కనమళ్ల(సింగరాయకొండ గ్రామీణం)

అనుకున్న సమయానికి అనుకున్నట్లు పనులు జరగని కారణంగా ఎన్నో అడ్డంకులు ఎదురవుతాయి. ముఖ్యంగా వ్యవసాయం విషయంలో రైతన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. కనమళ్ల చెరువు ఎత్తిపోతల పథకం పనుల విషయంలో ఇదే జరుగుతోంది. మన్నేరు నుంచి నీటిని పైప్‌లైన్ల ద్వారా చెరువుకు మళ్లించి అన్నదాతలకు సాగు నీరు అందుబాటులోకి తేవాల్సిన పథకం పనులు గుత్తేదారుడు సకాలంలో పూర్తిచేయకపోవడంతో చెరువు పరిధిలోని 600 ఎకరాల్లో పంటలు ఎప్పుడు పండుతాయో, ఎప్పుడు చేతికందుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. గుత్తేదారుల నిర్లక్ష్యధోరణికి అధికారుల పర్యవేక్షణ లోపం తోడవడం రైతుల పాలిట శాపంగా మారింది.

వర్షా కాలానికైనా పూర్తయ్యేనా...

9 నెలల క్రితం ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించినా ఇప్పటికీ సగం కూడా పూర్తికాలేదు. వాస్తవానికి గత సెప్టెంబర్‌కు పూర్తికావాల్సిన పథకం అనేక కారణాల వల్ల ఆలస్యం అవడంతో సదరు గుత్తేదారునికి మరో మూడు నెలలు గడువు పెంచారు. డిసెంబర్ ముగిసినప్పటికీ పథకం పూర్తికాకపోవడంతో కనమళ్ల గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం పైప్‌లైన్ల పనులు మాత్రమే జరగడంతో రానున్న వర్షాకాలానికైనా పనులు పూర్తయి సాగు నీరు అందుబాటులోకి వస్తుందో లేదోనని వారు ఆందోళన చెందుతున్నారు.

వర్షాధారంగా 600 ఎకరాలు...

కనమళ్ల చెరువు కింద సుమారు 600 ఎకరాల సాగు భూమి ఉంది. ఇప్పటి వరకు చెరువు నిండే పరిస్థితులు లేకపోవడంతో వర్షాధారంపైనే ఆధారపడి రైతులు పంటలు సాగు చేస్తున్నారు. అయితే వర్షాలు సకాలంలో కురవకపోవడంతో కుంట నిండక పంటలు పండించడం కష్టసాధ్యంగా మారిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాయకుల మాటలు ఏమైనట్టు...?

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీరు-చెట్టు కార్యక్రమం పనులు ప్రారంభానికి కనమళ్ల వచ్చిన సమయంలో పథకాన్ని పూర్తిచేస్తామని తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు రూ.2 కోట్లతో పనులు పారంభించారు. దీనికి దివంగత మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు ఎత్తిపోతల పథకంగా నామకరణం చేశారు. పథకం పనులు ప్రారంభించిన గుత్తేదారులు 3 కిలోమీటర్ల మేర పైపులైను వేశారు తప్ప ఇతర పనులు మాత్రం పూర్తి చేయలేదు. దీంతో రైతులకు సాగు నీరు అందని పరిస్థితి నెలకొంది. ఎన్నికల సమయంలో దీన్ని పూర్తిచేస్తానని ఎమ్మెల్యే స్వామి హామీ ఇచ్చినప్పటికీ దృష్టిసారించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

విద్యుత్తు సమస్య వల్లనే...

పథకం పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలంటే 24 గంటలు విద్యుత్తు సరఫరా అవసరం. దీని కోసం ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు గుత్తేదారుడు దరఖాస్తు చేసినా దానికి చెల్లించాల్సిన సుమారు రూ.23 లక్షల సొమ్మును చెల్లించకపోవడంతో జాప్యం జరుగుతోందని విద్యుత్తు శాఖాధికారులు చెబుతున్నారు.



పైపులైన్లు మాత్రమే ఏర్పాటు చేసిన దృశ్యం



విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ కోసం నిర్మించిన సిమెంట్ దిమ్మె

రైతుల ఇబ్బందులను గుర్తించాలి



వర్షాధారంపై ఆధారపడి పంటలు సాగుచేస్తున్న మాకు ఎత్తిపోతల పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అనుకున్నాం. పథకం పనులు త్వరితంగా చేయాలని గుత్తేదారులకు తెలిపాం. విద్యుత్తు సమస్య వల్ల పనులు కాలేదని వారు చెబుతున్నారు. విద్యుత్తు శాఖాధికారులు తమకు చెల్లించాల్సిన నగదు చెల్లించలేదని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి

– భైరపనేని మోహన్‌రావు, పథకం కమిటీ ఛైర్మన్

కల్లూరు భూములు త్రిపురాంతకేశ్వరునివే?

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: కురిచేడు మండలం కల్లూరులోని దాదాపు 13 ఎకరాల పొలం త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయానికి చెందినవంటూ డీఆర్వో నుంచి దేవాదాయ శాఖకు ఉత్తర్వులు అందినట్లు సమాచారం. తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయాల పేరిట కురిచేడు మండలం కల్లూరులో సర్వే నెం.167లో ఎ.12.08 సెంట్లు, 129-5లో 70 సెంట్లు భూమి ఉంది. ఆ భూములు తమకు చెందినవంటూ త్రిపురాంతకానికి చెందిన ఓ ప్రైవేటు సత్రం నిర్వాహకులు సదరు భూమిని కల్లూరుకు చెందిన 8 మందికి విక్రయించారు. రెవెన్యూ రికార్డుల్లోనూ పేర్లు మార్చి అక్రమంగా అమ్మకాలు జరిపారు. ఈ విషయంపై సత్రం నిర్వాహకులు ఆలయ అధికారుల మధ్య ఐదేళ్ల నుంచి వివాదం నడుస్తోంది. కందుకూరు ఆర్డీవో విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. దీంతో ఆ భూములు త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయానికి చెందినవిగా నిర్ధారిస్తూ డీఆర్వో ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. రూ.కోట్లు విలువ చేసే ఆలయ అన్యాక్రాంతమైన ఆలయ భూములు తిరిగి దేవస్థానానికి అనుకూలంగా తీర్పు రావడంపై గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'విద్యారంగ ప్రైవేటీకరణకు ప్రభుత్వం కుట్ర'

పాపరాజుతోట(చీరాల), న్యూస్‌టుడే : ప్రభుత రంగ విద్యను ప్రోత్సహించాలని, అన్ని వసతులు కల్పించాలని అప్పుడే అందరికి చదువుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని ఎస్ఎఫ్ఐ వ్యవస్థాపక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహారావు, జాలా అంజయ్య పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో గురువారంతో ముగిశాయి. పాపరాజుతోటలోని బాపనమ్మ కల్యాణ మండపంలో జరిగిన ఈ మహాసభలలో నరసింహరావు, అంజయ్య మాట్లాడుతూ విద్యారంగాన్ని ప్రైవేటీకరణకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని, దీన్ని అడ్డుకోవాలన్నారు. విద్యారంగం కొందరి వ్యక్తుల చేతుల్లోకి వెళితే పేదలకు చదువుకోవటం కష్టంగా మారుతుందన్నారు. విద్యార్థి దశలో నాయకత్వ లక్షణాలు పెంచుకోవడానికి ఎస్ఎఫ్ఐ చక్కని వేదికని చెప్పారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్రఅధ్యక్షుడు కె.రమేష్ మాట్లాడుతూ జిల్లాలో విశ్వవిద్యాలయం, ట్రిపుల్ ఐటీ సాధనకోసం విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగంలో ప్రముఖ విద్యాలయాలు రావాలన్నారు. వసతిగృహాలలో విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ ఛార్జీలు, మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వినోద్, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, చిన్నపరెడ్డి, ఆదిత్య, ఓబుల్‌రెడ్డి, రవి, విజయ్, నాగమణిబాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలు తీర్మానాలను ఆమోదించారు.



మాట్లాడుతున్న నరసింహారావు

సంక్రాంతికి ఆర్టీసీ సన్నద్ధం

❖ నేటి నుంచే ప్రకాశం జిల్లాకు ప్రత్యేక బస్సులు

❖ తిరుగు ప్రయాణం 15వ తేదీ నుంచి 21 వరకు

❖ వివరాలు వెల్లడించిన ఆర్ఎం ఆదాంసాహెబ్



ఆర్ఎం ఆదాంసాహెబ్

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాలకు ఏపీఎస్ ఆర్టీసీ సన్నద్ధమైంది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లాంటి దూర ప్రాంతాల్లో ఉంటున్న జిల్లా వాసులను ఇళ్లకు చేర్చేందుకు పెద్ద ఎత్తున ప్రత్యేక బస్సులు నడపనుంది. ప్రకాశం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఆదాం సాహెబ్ గురువారం తన ఛాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు.

❖ హైదరాబాద్ నుంచి..

హైదరాబాద్ నుంచి ఈ నెల 10వ తేదీ నుంచి ప్రకాశం రీజియన్‌లోని ఒంగోలు, అద్దంకి, మార్కాపురం తదితర ఎనిమిది డిపోలకు ప్రయాణికులు క్యూ కడుతుండగా.. తాము మాత్రం 5వ తేదీ నుంచే బస్సులు అందుబాటులో ఉంచుతున్నామని ఆర్ఎం పేర్కొన్నారు. 5, 6, 7 తేదీల్లో హైదరాబాద్ నుంచి ఒంగోలు డిపోలకు ఒక్కో బస్సు నడుపుతుండగా.. 9, 10వ తేదీల్లో అన్ని డిపోలకు ఏడు చొప్పున బస్సులుంటాయి. 11న 11బస్సులు, 12న 9బస్సులు, 13న 3బస్సులు నడపనున్నారు. 9, 10, 11, 12 తేదీల్లో జిల్లాలోని ఇతర డిపోలకు సైతం ఎక్కువ సంఖ్యలోని హైదరాబాద్ నుంచి బస్సులు వస్తాయి. ఒంగోలు డిపోకు 42, అద్దంకి - 28, చీరాల-23, గిద్దలూరు-48, కందుకూరు-42, కనిగిరి-69, మార్కాపురం-54, పొదిలి డిపోకు 35 చొప్పున మొత్తం 341 ప్రత్యేక బస్సులు హైదరాబాద్ నుంచి రానున్నాయి. బెంగళూరు, చెన్నైల నుంచి 11, 12వ తేదీల్లో మొత్తం 12 ప్రత్యేక బస్సులు నడుస్తాయి.

❖ తిరుగు ప్రయాణంలో..

పండుగ కోసం వచ్చిన వారిని తిరిగి వారి గమ్య స్థానాలకు చేర్చేందుకు 15వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్ఎం తెలిపారు. ఒంగోలు డిపో నుంచి హైదబాద్‌బాద్‌కు 45, అద్దంకి -25, చీరాల-27, గిద్దలూరు-41, కందుకూరు-47, కనిగిరి-70, మార్కాపురం-64, పొదిలి-61 చొప్పున మొత్తం 380 బస్సులు నడుస్తాయన్నారు. వీటిలో ఎక్స్‌ప్రెస్‌లు 204, అల్ట్రా డీలక్స్-142, సూపర్ లగ్జరీ-34 ఉన్నాయి.

❖ బెంగళూరు, చెన్నైలకు..

బెంగళూరు, చెన్నైలకు 6 రోజుల పాటు అంటే 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. ఒంగోలు నుంచి బెంగళూరుకు 13, చెన్నైకు 17 బస్సులుంటాయి. రీజినల్ విషయానికొస్తే.. ఒంగోలు నుంచి బెంగళూరుకు 15, చెన్నైకు 26 బస్సులు ప్రయాణించనున్నాయి.

❖ తప్పని ఛార్జీల మోత

సంక్రాంతికి ప్రత్యేక బస్సులను ప్రకటించిన నేపథ్యంలో అదనపు ఛార్జీల మోత మోగనుంది. దీనిపై ఆర్ఎం ఆదాం సాహెబ్ వివరణ ఇస్తూ.. ప్రజా రవాణా అయినా హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలో ఉన్న వారిని ఇక్కడికి తీసుకువచ్చేందుకు ఖాళీ బస్సులు పంపిస్తున్నామన్నారు. ఆ ఖర్చును భర్తీ చేయాలంటే ఛార్జీలు పెంచక తప్పదని, ఇందుకోసం ప్రభుత్వం నుంచి అనుమతి కూడా తీసుకున్నామని పేర్కొన్నారు. విలేకర్ల సమావేశంలో చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

తేదీల వారీగా ప్రత్యేక బస్సుల వివరాలు

తేదీ	ఒంగోలు	అద్దంకి	చీరాల	గిద్దలూరు	కందుకూరు	కనిగిరి	మార్కాపురం	పొదిలి	మొత్తం
15.01.18	09	05	05	15	09	18	14	15	90
16.01.18	09	05	05	05	09	13	14	15	75
17.01.18	09	05	05	05	09	13	14	15	75
18.01.18	07	04	04	06	06	09	08	06	50
19.01.18	02	00	02	01	03	02	03	02	15
20.01.18	02	00	01	01	03	02	03	02	15
21.01.18	07	06	04	08	08	13	08	06	60
	45	25	27	41	47	70	64	61	380

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.


honest - ఆనెస్ట్

honor - ఆనర్



కొన్ని రకాల చెట్లున్నాయి... ఒకటినొకటి అస్సలు ముట్టుకోవు... ఎందుకో ఏమిటో? వెంటనే తెలుసుకోవాలనుందా? ఆలస్యం దేనికి చదివేయండి మరి!

ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్ల కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనొప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.



సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?



పూర్తి చేస్తారా?



గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి




మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి





- ఎఎస్‌విఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట

సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com


ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

జనంలో ఉంటేనే మనుగడ...!

❖ పలువురు నాయకుల తీరుపై ఫిర్యాదులు ❖ వైకాపా ఎమ్మెల్యేలు, బాధ్యుల సమావేశం

ఈనాడు డిజిటల్‌- ఒంగోలు

నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ఎమ్మెల్యేలు పూర్తిస్థాయిలో జనంలోనే ఉండాలని వైకాపా ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకుడు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డితో కలిసి జిల్లాలోని ఎమ్మెల్యేలు, పార్టీ బాధ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులందరితోనూ బృందంగా సమావేశం నిర్వహించారు. ఇది ముగిసిన తర్వాత నియోజకవర్గాల వారీగా విడివిడిగా నాయకులను పిలిచి మాట్లాడారు. ఈ సందర్భంగా కొందరిపై వస్తున్న ఫిర్యాదులు, లోటుపాట్లపై చర్చించినట్లు సమాచారం. పార్టీలో కీలకంగా ఉన్న నాయకుల తీరుపై కొందరు ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది. ముందుగా నాయకులందరితో జరిగిన సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక హోదా అంశాన్ని పూర్తిగా జనంలోకి తీసుకువెళ్లాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేస్తూనే, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. 2019 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని, లేకుంటే పార్టీలో సముచిత స్థానం కష్టమేనని వ్యాఖ్యానించారు. జిల్లాలో ప్రభుత్వపరంగా, తెదేపా నాయకుల పరంగా చాలా లోపాలు ఉన్నాయని వాటిని మనం వినియోగించుకుంటే ప్రజల్లోకి సులువుగా వెళ్లవచ్చని వ్యాఖ్యానించారు.

అంతర్లీన సమావేశం...!

నియోజకవర్గాల వారీగా ఒక్కొక్కరిని పిలిచి మాట్లాడారు. చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి యడం బాలాజీ తప్ప.. మిగిలిన నాయకులంతా హాజరయ్యారు. ఈ క్రమంలోనే కొందరు నాయకుల తీరుపై రామకృష్ణారెడ్డి, బాలినేనిలు సూటిగా చెప్పినట్లు తెలిసింది. నియోజకవర్గాల్లో అమలవుతున్న పార్టీ కార్యక్రమాల వివరాలు, పార్టీ అధ్యయన నివేదికలు దగ్గర పెట్టుకుని కొందరిని జాగ్రత్తగా పనిచేయాలని సూచించారు. మరికొందరికి మార్పు తప్పదంటూ మందలించినట్లు తెలుస్తోంది. అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గరటయ్య కార్యక్రమాల నిర్వహణ తీరు బాగానే ఉందని, ఇంకాస్త వేగం పెరగాలని సూచించారు. దర్శిలో కార్యక్రమాలను చురుగ్గా అమలు చేయాలని సూచించారు. ఇదే సమయంలో పార్టీలో జిల్లా నాయకత్వం సరిగా పనిచేయడం లేదని కొందరు నాయకులు ఆయన దృష్టిలో పెట్టినట్లు తెలిసింది. ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, తెదేపా ఎమ్మెల్యేలపై వ్యతిరేకతను కూడా పార్టీపరంగా సమష్టిగా ఎదుర్కోవడం లేదని, అసలు కొందరు నాయకులు అందుబాటులో ఉండడం లేదంటూ బాలినేనిని ఉద్దేశించి కొందరు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

గొట్టిపాటి భరత్‌కు ప్రశ్నలు

నియోజకవర్గాల సమావేశం సందర్భంగా పర్చూరు ఇన్‌ఛార్జి గొట్టిపాటి భరత్‌తో చర్చించారు. కార్యక్రమాలను మరింత చురుగ్గా అమలు చేయాలని సూచించారు. ఇదే సందర్భంలో భరత్‌ను 'మీరు తెదేపాతో సంప్రదింపుల్లో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి కదా' అని అడిగినట్లు తెలిసింది. దీనిపై భరత్‌ తాను జగన్‌తోనే ఉంటానని, వైకాపాను వీడేది లేదని స్పష్టం చేశారు. మళ్లీ మళ్లీ ఇదే ప్రశ్న వేయడంతో పార్టీలో కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ భరత్‌ సమావేశం నుంచి వచ్చేశారు. ఈ విషయమై గొట్టిపాటి భరత్‌ 'ఈనాడు'తో మాట్లాడుతూ తాను వైకాపాను వీడేది లేదని, ప్రాణం ఉన్నంత వరకు జగన్‌తోనే ఉంటానని చెప్పారు. నియోజకవర్గంలో తనపై జరుగుతున్న ప్రచారం బాధించినట్లు వ్యాఖ్యానించారు.

(మొదటిపేజీ తరువాయి)

పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు. బాలుడి ఆచూకీ తెలుసుకునేందుకు గాలింపులు తీవ్రతరం చేశారు. కిడ్నాపర్‌ జిల్లా దాటిపోయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. సమీప జిజిల్లాల పోలీసులకు సమాచారం ఇచ్చారు. జిల్లా ఎస్పీ భూసారపు సత్యఏసుబాబు ఈ కేసును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

వ్యాపార లావాదేవీల్లో విభేదాలే కారణమా!

ప్రణవ్‌ అపహరణకు వ్యాపార లావాదేవీల్లో విభేదాలే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రణవ్‌ తండ్రి ప్రసాద్‌ తాళ్లూరు మండలం తూర్పుగంగవరంలోని తేజ డెయిరీలో భాగస్వామిగా ఉన్నారు. దీనిలో ప్రసాద్‌ సోదరుడితో పాటు మరికొందరు భాగస్వాములు ఉన్నట్లు తెలిసింది. ఇటీవల కాలంలో ఈ డెయిరీ విషయంలో భాగస్వాముల మధ్య విభేదాలు తలెత్తినట్లు సమాచారం. ఇదే ప్రణవ్‌ అపహరణకు కారణమై ఉండవచ్చని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఈ కోణంలో విచారణ చేపట్టిన పోలీసులు ఇతరత్రా అంశాలపైనా దృష్టి సారించి విచారణ కొనసాగిస్తున్నారు. తనకు ఎవరితోనూ విభేదాలు లేవని ప్రసాద్‌ పోలీసులకు

పెద్దల చెలగాటం...

బాలుడికి అపాయం

చెబుతున్నట్లు తెలిసింది. సున్నితమైన వ్యవహారం కావటంతో దర్యాప్తు ఆసాంతం గుంభనంగా సాగుతోంది. పోలీసులు ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలిస్తున్నారు. సాయంత్రం అయిదున్నర గంటల సమయంలో ప్రణవ్‌ తండ్రికి ఫోన్‌ చేసిన కిడ్నాపర్‌ ఆ తర్వాత మళ్లీ కాల్‌ చేయలేదు. ప్రణవ్‌ కిడ్నాప్‌తో ప్రసాద్‌ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

సీసీ టీవీ దృశ్యాల్లో ఓ కారు...

ప్రణవ్‌ను అతడి ఇంటి సమీపంలోనే కిడ్నాప్‌ చేసినట్లు ప్రాథమిక ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి. గుర్రం ప్రసాద్‌ నివాసం సమీపంలో గురువారం సాయంత్రం ఓ కారు కొద్దిసేపు వేచి ఉన్నట్లు సీసీ టీవీ దృశ్యాల్లో నమోదైంది. అందులో డ్రైవరు, పక్కనే మరో వ్యక్తి కనిపించారు. వెనుక సీటు అద్దాలకు స్టిక్కర్లు అంటించి ఉండడంతో మరికొందరు కూడా అందులో ఉండి, కనిపించకుండా జాగ్రత్త వహించారని అనుమానిస్తున్నారు. బాలుడు ప్రణవ్‌ బడి బస్సు దిగితే రెండు నిమిషాల్లో ఇంటికి చేరుకోగలడు. ఆ వ్యవధిలోనే అతడిని కిడ్నాప్‌ చేసి, కారులో ఎక్కించుకుని వెళ్లిపోయి ఉంటారని పోలీసుల అంచనా.

ఇదీ నేపథ్యం...

గుర్రం ప్రసాద్‌, గురువీర్‌ అన్నదమ్ములు. వీరిద్దరూ గతంలో కొందరు భాగస్వాములతో కలిసి కర్ణాటకలోని సింధనూరులో 12 ఏళ్లపాటు పాలవ్యాపారం చేశారు. ఏడాదిన్నర కిందటే ఒంగోలుకు వచ్చేశారు. తాళ్లూరు మండలం తూర్పుగంగవరంలో ప్రసాద్‌ తేజ డెయిరీ పేరిట మళ్లీ వ్యాపారం ప్రారంభించారు. గురువారం ప్రణవ్‌ కిడ్నాప్‌ సమయంలో ప్రసాద్‌ గంగవరంలోనే ఉన్నారు. కిడ్నాపర్ల నుంచి ఫోన్‌ వచ్చిన వెంటనే ఆయన ఒంగోలులో ఉన్న తన సోదరుడు గురువీర్‌కు ఫోన్‌ చేసి విషయం చెప్పారు. గురువీర్‌ వెంటనే పోలీసులను ఆశ్రయించారు. మీ వల్ల మేం రూ. 70 లక్షలు నష్టపోయామని, గురువారం రాత్రి తొమ్మిది గంటల్లోగా ఆ సొమ్ము ఇస్తేనే మీ కుమారుడిని విడిచి పెడతామని, లేకుంటే చంపేస్తామని కిడ్నాపర్‌ ప్రసాద్‌ను బెదిరించినట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి వారి వ్యాపార భాగస్వాముల మధ్య విభేదాలు దీనికి కారణమని భావిస్తున్నారు.

(మొదటిపేజీ తరువాయి)

పల్లె నాడి ఎలా ఉంది?

అవసరమైతే ఆ వివరాలు, అసంక్రమిత వ్యాధులుంటే వాటి తీవ్రత తదితర సమాచారం పొందుపరుస్తారు. గ్రామంలో మొత్తం జనాభా, గృహాలు, నీటి వనరులు, సమీపంలో ఉన్న ఆస్పత్రి తదితర సమాచారం ఉంటుంది. జిల్లాలో 1024 గ్రామాలు ఉండగా ప్రతినెలా 957 గ్రామాల్లో చంద్రన్న సంచార వాహనాల ద్వారా వైద్యసేవలందిస్తున్నారు. వాహనం వద్దకు వైద్యం కోసం వచ్చిన వారికి అవసరమున్నా లేకున్నా బీపీ, మధుమేహం పరీక్షలు చేస్తారు. ఇతర ఆరోగ్య సమస్యల గురించి రోగుల్ని అడిగి తెలుసుకుంటారు.

బీపీ, షుగర్‌లే అధికం

డిసెంబరు నెలలో జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన సమాచారాన్ని బట్టి చూస్తే బీపీ, షుగర్‌లతో బాధపడుతున్న వారు 10 నుంచి 20 శాతం మధ్య ఉంటారని వైద్యాధికారులు చెబుతున్నారు. డిసెంబరులో 1.80 లక్షల మందిని పరీక్షించగా వారిలో 23474 మంది షుగర్‌ వ్యాధితో, 32624 మంది బీపీతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వీటి తర్వాత కంటి చూపు సమస్య ఉన్నవారు ఎక్కువగా ఉన్నారు. ఇదే తరహాలో ఏడాది కాలంలో గ్రామాల్లో నివసిస్తున్న వారందరి ఆరోగ్య సమాచారం సేకరిస్తామని వైద్యశాఖ అధికారులు తెలిపారు. వీటన్నిటి ఆధారంగా ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి వైద్యం అందించాలనేది ఒక అంచనాకు వస్తుంది. స్థానికంగా అధికారులు సమీక్షలు జరిపేటప్పుడు స్పష్టమైన సమాచారంతో నిర్ణయాలు తీసుకుంటారని చెబుతున్నారు.

జన్మభూమిలో కంటి పరీక్షలు

ఈసారి జన్మభూమి కార్యక్రమంలో కేవలం వైద్యశిబిరాలతో సరిపెట్టుకోకుండా కంటి పరీక్షలు, క్షయ(టీబీ) పరీక్షలు చేస్తున్నారు. సమస్యాత్మక గర్భిణులను కూడా గుర్తిస్తారు. గత రెండు రోజుల జన్మభూమి కార్యక్రమంలో 36 టీబీ అనుమానిత కేసులను గుర్తించారు. వారికి సమీపంలోని కేంద్రాల్లో కళ్లె పరీక్షలు చేస్తారు. ఈ కార్యక్రమం వెంటనే చేపట్టి పరీక్ష చేయించినట్లు డీఎంహెచ్‌వో కార్యాలయానికి సమాచారం పంపించాలి. రెండు రోజుల్లో 109 పంచాయతీల్లో గ్రామసభలు జరిగాయి. నేత్ర పరీక్షల కోసం అంధత్వ నివారణ సంఘం కింద పనిచేస్తున్న 15 మంది ఆప్తమాలజిస్టులను, వారి వద్ద పనిచేసే సూపర్‌వైజర్లను నియమించారు. ప్రతి గ్రామంలో కంటిపరీక్షలు చేసి శుక్లాల ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తిస్తారు. కళ్లద్దాలు కావాల్సిన వారికి జన్మభూమి కార్యక్రమం ముగిసేలోపే అందజేయాలని నిర్ణయించారు. జిల్లా అంధత్వ నివారణ సంఘానికి రూ.కోటి నిధులు కేటాయించారు. గతంలో వైద్య శిబిరాల్లో ప్రాథమిక వైద్య సేవలు అందించేవారు. ఈసారి జన్మభూమిలో సమస్యాత్మక వ్యాధులున్న వారికి వెంటనే చికిత్స అందించేలా వైద్యులు, సిబ్బందికి బాధ్యత అప్పగించారు. ఈ జన్మభూమి కార్యక్రమంలో ఇప్పటివరకు 104 మంది తీవ్ర సమస్యాత్మక వ్యాధులున్న గర్భిణులను గుర్తించారు. జన్మభూమిలో వైద్యసేవలు పర్యవేక్షణకు వైద్యశాఖ గుంటూరు ఆర్డీ శాలినీదేవిని నియమించారు. ఆమె 10 రోజులు జిల్లాలోనే ఉంటారు.




ఉరి వేసుకున్న దంపతులు; మంచంపై పిల్లల మృతదేహాలు

ఉసురు తీసిన వ్యసనాలు

(మొదటిపేజీ తరువాయి)

తన అన్న శ్రీనివాసరెడ్డి కుమార్తె సహస్రను కిడ్నాప్‌ చేశాడు. అప్పట్లో పోలీసులు ఈ కేసును వెంటనే ఛేదించారు. ఆ బాలికను కాపాడి, రాజేశ్వరరెడ్డిని జైలుకు పంపారు. తర్వాత బెయిలుపై బయటికొచ్చిన రాజేశ్వరరెడ్డిని తల్లిదండ్రులు, అన్న దగ్గరకు రానివ్వలేదు. దీంతో అతడు భార్యాపిల్లలతో కలిసి విశాఖపట్నం వెళ్లిపోయాడు. అక్కడ కూడా ఆర్థికస్థితి కలిసి రాకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడి ఉంటారని బంధువులు భావిస్తున్నారు.



కనిగిరిలో రాజేశ్వరరెడ్డి తల్లిదండ్రుల నివాసం

పిల్లల్ని చంపేశాం... మేమూ చనిపోతున్నాం...

(మొదటి పేజీ తరువాయి)

రాసిన లేఖలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. 'ఓ కేసు కారణంగా ఇప్పటికీ నిందలు భరిస్తున్నా. నాన్నా నా కోసం చాలా చేశావు. కానీ నా జీవితం ఇలా అయిపోయింది. ఓ కేసు వల్ల నన్ను అందరూ వేధిస్తున్నారు. వాళ్ల ఆగడాలు భరించలేకపోతున్నాను. నాకు బతకాలని లేదు. రెండేళ్లు గడిచిపోయినా ఇంకా అవే నిందలు మోపుతున్నారు. నేను తప్పు చేయలేదు. నన్ను నమ్మండి. ఈ లోకంలో బతకడం చేత కావడం లేద'ంటూ ఆ లేఖలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

(మొదటిపేజీ తరువాయి)

గుండె చెరువు!

క్షేత్రస్థాయిలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. హేచరీలకు అనుమతుల నుంచి ఉత్పత్తి చేస్తున్న రొయ్యపిల్లలు, నాణ్యత, అమ్మకాలు, నిర్వహణ అన్నిటినీ పూర్తిస్థాయిలో నియంత్రించాల్సిన సీఏఏ పెద్దగా ప్రభావం చూపడం లేదు. వార్షిక లెక్కలు, అనుమతుల నవీకరణకే పరిమితమవుతోంది. దీంతో జిల్లాలో హేచరీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. ఇదే క్రమంలో సాగుకు కూడా పూర్తిస్థాయిలో అనుమతులు తీసుకోవాల్సిన రైతులు అనధికారికంగా అవగాహన లేక రొయ్యపిల్లలు కొనుగోలు చేసి నష్టపోతున్నారు. ఈ ప్రభావం జిల్లాలో ఏటా రూ. 600 నుంచి 1000 కోట్ల వరకు ఉంటుంది.

తయారీలోనే నాసిరకం...

హేచరీల్లో తయారవుతున్న రొయ్యపిల్లలు నాసిరకంగా ఉంటున్నాయి. జిల్లావ్యాప్తంగా 26 హేచరీలు ఉన్నాయి. కొత్తపట్నం, టంగుటూరు, సింగరాయకొండ, వేటపాలెం, చినగంజాం ప్రాంతాల్లోనే అధికంగా ఉన్నాయి. ఒక్కో పిల్లను కనీసం 10 నుంచి 12 రోజుల పాటు హేచరీలో ఉంచాలి. కానీ జిల్లాలో సగటున 7 రోజులు మాత్రమే ఉంచుతున్నారు. త్వరగా పెరిగేందుకు, పరిమాణం కనిపించేందుకు వాటిని చిన్న దశలోనే కల్తీ చేస్తున్నారు. ఆక్వా సాగులో కీలకమైన రొయ్యపిల్లల ఉత్పత్తి దశలోనే అడ్డదారులు తొక్కుతుండడంతో రైతుల చెరువుల్లోకి చేరే సరికి రొయ్యలు నిర్జీవంగా మారుతున్నాయి. కొన్నిచోట్ల రొయ్యలు పెరుగుతున్నా తెల్లమచ్చలు, ఎరుపురంగు రావడం, పరిమాణం చిన్నవిగా ఉండడంతో ఆశించిన ధర రావడం లేదు.

రూ. 600 కోట్ల పెట్టుబడులు ఆవిరి...

టంగుటూరు మండలం రావివారిపాలెం, పసకుదురు, కొత్తపట్నం, ఈతముక్కల, సింగరాయకొండ, చినగంజాం... ఈ ప్రాంతాల్లోని ఆక్వా రైతులు ఈ ఏడాది విపరీతంగా నష్టపోయారు. ఉత్పత్తి చేసిన రొయ్యలను మార్కెట్‌ సమయంలో సిండికేట్‌గా వ్యాపారులు ధరను తగ్గిస్తుండడంతో ఆశించిన ధరలు రావడం లేదు. ఇది ఒకరకమైన కారణమైతే.., హేచరీల్లో రొయ్యపిల్లల్లో నాణ్యత లేమి కారణంగా అసలు ఉత్పత్తి ఉండడం లేదు. ఇదే ప్రధాన కారణంగా మారుతోంది. ఈ విధంగా జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది వ్యవధిలోనే రూ. 600 కోట్లకు పైగా నష్టపోయినట్లు సమాచారం. ఈ నెలరోజుల వ్యవధిలో వేసిన రొయ్యలు మరణించడంతో ఒక్క టంగుటూరు మండలం రావివారిపాలెం, పసకుదురులోనే 13 మంది రైతులు రూ. 80 లక్షలకు పైగా నష్టపోయారు. కొన్నిచోట్ల రొయ్యలు బరువు తక్కువగా ఉంటున్నాయి. కిలోకు 50 రొయ్యలు తూగితే మంచి పరిమాణం ఉన్నట్లు. కానీ ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న రొయ్యలు కిలోకు 120 వరకు ఉంటున్నాయి. దీంతో ధర రావడం లేదు. ఉత్పత్తి, పరిమాణం, ధర ఏదీ లేని కారణంగా రైతులకు దిక్కుతోచడం లేదు.

23 నుంచి స్కీం వర్కర్ల సమ్మె



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న కార్యకర్తలు, కార్మికులు, తాత్కాలిక ఉద్యోగులంతా ఈ నెల 23 నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐసీడీఎస్‌, ఉపాధి హామీ, ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, సర్వశిక్షా అభియాన్‌, వెలుగు పథకాల్లో పనిచేస్తున్న వారంతా సమ్మెలో పాల్గొంటారన్నారు. పథకాల్లో పనిచేస్తున్న వారందరినీ కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. ఈ మేరకు వచ్చే బడ్జెట్‌ కేటాయింపుల్లో నిధులు పెంచాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మిక్స్‌డ్‌ ప్యాకెట్‌ ఫుడ్‌ను అమలు చేసి, ఆశ కార్యకర్తకు పారితోషకం బదులు వేతనం చెల్లించాలని చేపట్టిన సమ్మెకు అందరూ మద్దతు ప్రకటించాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్‌ మజుందర్‌, జి.శ్రీనివాసులు, కాలం సుబ్బారావు, దామా శ్రీనివాసులు, వందనం, సీహెచ్‌ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నెక్‌ కోడిగ్రుడ్ల ధరలు

★ విజయవాడ జోన్‌ రైతు ధర రూ. 3.88 పై॥

★ నెక్‌ విజయవాడ ఆఫీసు. ఫోన్‌: 0866-6582559

చికెన్‌ ధరలు



కోళ్ల ఫారం ధర

బ్రాయిలర్‌ (వెన్‌కాబ్‌) (కిలో 1కి రూ.లలో)

హైదరాబాద్‌-86, కర్నూలు-86, విజయవాడ-86, తూర్పు, పశ్చిమ గోదావరి-84, చిత్తూరు-78, నెల్లూరు - 88, విశాఖపట్నం - 87, గుంటూరు -86, ఒంగోలు - 88.

ఈ పనులు ఎవరి కోసం?

నిత్యం గ్రానైట్ లారీలు, భారీ వాహనాలు తిరిగే అత్యంత రద్దీ మార్గమిది. పొదిలి, మార్కాపురం, గిద్దలూరు, శ్రీశైలం, కర్నూలు వెళ్లే బస్సులకు ఇదే దారి. కార్లు, ఆటోలు వందల సంఖ్యలో తిరుగుతుంటాయి. ద్విచక్ర వాహనాల సంఖ్యకు లెక్కే లేదు. ఈ రద్దీకి తగ్గట్టుగా రహదారి లేకపోవడంతో నిత్యం ప్రమాద ఘంటికలు మోగుతూనే ఉండేవి. అభివృద్ధికి నిధులు మంజూరైనా... నాయకుల మధ్య వాటాల్లో తేడాలొచ్చి చాన్నాళ్లుగా పనులు ప్రారంభం కాలేదు. ఆ అవరోధాలన్నీ దాటి ఎట్టకేలకు విస్తరణ పనులు ప్రారంభమైనా... గతంలో ఉన్న రహదారే నయమనిపించేలా ఇవి సాగుతున్నాయి. ఎక్కడా నిబంధనలు పాటించడం లేదు. అత్యంత నాసిరకంగా నిర్మాణం చేపడుతున్నారు. అయినా... ఒక్క అధికారీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎవరివాటాలు వారికి వెళ్లడంతోనే ఈ పరిస్థితి నెలకొందన్న విమర్శలు వినిస్తున్నాయి. కర్నూలు రహదారిలో ఒంగోలు నుంచి ఏఎంసీ చెక్‌పోస్టు వరకు చేపడుతున్న విస్తరణ పనుల దుస్థితి ఇది.

– న్యూస్‌టుడే, పేర్నమిట్ట (సంతనూతలపాడు)



పేర్నమిట్ట పెట్రోలు బంకు వద్ద పరిస్థితి ఇది. చెరువు నుంచి నీరు బయటకు వెళ్లేందుకు తూము నిర్మాణం చేపడుతున్నారు. ఇందుకోసం సగం మార్గాన్ని మూసేశారు. మిగిలిన మార్గం మొత్తం రాళ్ల మయం. దీనికితోడు... రోడ్డు మధ్యలోనే ఇలా విద్యుత్తు స్తంభాన్ని వదిలేశారు. దీంతో భారీ వాహనాలు వచ్చే సమయంలో ఇబ్బందులు తప్పడం లేదు.

- విద్యుత్తు స్తంభాలను తొలగించకుండానే పనులు చేపడుతున్నారు. ఈ పనులు పూర్తయ్యాక స్తంభాలు తొలగిస్తే... అప్పుడే వేసిన రోడ్డును మళ్లీ తవ్వక తప్పదు. ఆ గుంతలను సరిగా పూడ్చకపోతే మరో సమస్య ఉత్పన్నమవుతుంది. మార్చేందుకు 70 కొత్త స్తంభాలు తెచ్చినా... ఏఎంసీ చెక్‌పోస్టు నుంచి ప్రతిభ జూనియర్ కళాశాల వరకు పలు చోట్ల రహదారి పక్కన కుప్పగా ఉంచేశారు.



తూముల నిర్మాణం వద్ద... హద్దులుగా పెట్టిన ఇనుప బార్‌లు ఇవి. ఇవి తప్ప... ఇక్కడ పనులు జరుగుతున్నట్లు తెలిపేలా మరెటువంటి హెచ్చరికలు లేవు. రేడియం స్టిక్కరింగ్ సైతం కానరావడం లేదు. రాత్రి వేళ ఇటుగా వచ్చే వారికి... ఇవి ఎలా కనిపిస్తాయో అధికారులకే తెలియాలి. ప్రధానంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల వారికి... వీటి అంచనా తెలియక ప్రమాదపుటంచుల వరకు వెళ్తున్నారు.



- పొగాకు బోర్డు, పేర్నమిట్ట డెయిరీ ప్రాంతాల్లో రహదారిని గుంతలు తవ్వారు. మట్టి నింపిన గోతాలను సూచికలుగా ఉంచారు. రేడియం స్టిక్కర్లు సరిగా అతికించక రాత్రి వేళ రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రూ.23 కోట్లు
ఎనిమిది కిలోమీటర్ల మేర రహదారి విస్తరణకు వెచ్చిస్తున్న మొత్తం

రూ.2.90 కోట్లు
కిలోమీటరు విస్తరణ పనులకు వెచ్చిస్తున్న మొత్తం సుమారుగా

ఇంత మొత్తం ఖర్చు చేస్తున్నా... పనులు మాత్రం ఆ స్థాయిలో జరగడం లేదు. సరిదిద్దాల్సిన రవాణా, ఆర్‌అండ్‌బీ, ఇతర శాఖల యంత్రాంగం ఆమ్యామ్యాల మత్తులో జోగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



భారీ వాహనాలు తిరిగే మార్గంలో పనులు చేపట్టేటపుడు... గ్రావెల్, చిన్న రాళ్లు, మట్టిని వివిధ పొరలుగా వేసి పటిష్ఠం చేయాలి. రోజూ నీటితో క్యూరింగ్ చేయాలి. కానీ... ఇలా గ్రానైట్ క్వారీల్లోని బూడిద, వ్యర్థ రాళ్లతో నింపేసి... రోలర్ తిప్పి గట్టి చేస్తున్నారు. నీటితో తడపడం లేదు. ప్రస్తుతానికి ఇవి బాగానే కనిపిస్తున్నా... భవిష్యత్తులో టన్నుల కొద్దీ బరువు గ్రానైట్ బండలతో ట్రైలర్‌లు తిరిగేటపుడు రహదారి కుంగిపోయే అవకాశం ఉంది. ఈ విషయం రవాణా, ఆర్‌అండ్‌బీ అధికారులకు తెలిసినా కిమ్మనడం లేదు.



పొగాకు వేలం కేంద్రం వద్ద రోడ్డును అడ్డగోలుగా తవ్వేయడంతో... రెండు రోజుల క్రితం పేర్నమిట్ట 40వ డివిజన్ పరిధిలోని రాజీవ్‌నగర్, ద్వారకానగర్ ప్రాంతాలవారికి నీటి సరఫరా నిలిచిపోయింది. వారి ఇక్కట్లను ఎవరూ పట్టించుకోకపోవడంతో... స్థానికులంతా కలసి రహదారి పనులను సైతం నిలిపేశారు. సమస్యను వివరించినా నగరపాలక సంస్థ అధికారులు కనీసం పట్టించుకోలేదని వాపోయారు. పేర్నమిట్ట ప్రారంభం నుంచి పోలేరమ్మ ఆలయం వరకు ఇంకా పనులు జరగాల్సి ఉంది. ఈ ప్రాంతంలో ప్రధాన నీటిపైపులైన్లు ఉన్నాయి. తగిన జాగ్రత్తలు పాటించకపోతే... మొత్తంగా ఈ ప్రాంతానికే సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉంది.



రహదారి పనులు జరుగుతున్నపుడు ప్రమాదాలకు ఆస్కారం లేకుండా... హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ఇతరత్రా జాగ్రత్తలు తీసుకుంటారు. కర్నూలు రహదారి విస్తరణ పనుల్లో మాత్రం అవేవీ పెద్దగా కనిపించవు. పైపెచ్చు... వాహనాలను నియంత్రించేందుకు ఇలా మట్టితో వేగ నిరోధకాలు ఏర్పాటు చేశారు. ఉదయం వేళ ఇవి కనిపిస్తుండడంతో వాహనదారులు జాగ్రత్త పడుతున్నారు. రాత్రివేళ దగ్గరగా వచ్చేవరకు ఇవి కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటి కారణంగా పదుల సంఖ్యలో ద్విచక్ర వాహన చోదకులు తీవ్రంగా గాయపడ్డారు. ఇప్పటికీ మూడు చోట్ల ఇవి అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. అయినప్పటికీ పట్టించుకున్న నాథుడు లేడు.

పేర్నమిట్ట చెరువు నుంచి ఏఎంసీ చెక్‌పోస్టు మధ్య చిన్న వాహనదారులు వెళ్లాలంటేనే వణికిపోతున్నారు. సూది మొనల్లాంటి రాళ్లపై ఆటోలు, ద్విచక్రవాహన చోదకులు వెళ్లేందుకు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. లారీలు వెళ్తే ఇదీ పరిస్థితి. విపరీతంగా దుమ్ము రేగి... వెనుక ఎవరూ వెళ్లలేని పరిస్థితి నెలకొంటోంది. నీటితో రహదారిని తడపకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది.





అద్దంకి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీ నృసింహస్వామి దేవాలయాల్లో శుక్రవారం ప్రత్యేకపూజలు జరుగుతాయి. ఆశ్లేష నక్షత్రం. చవితి తిథి. ఉదయం ఆరు గంటలకు అభిషేకం, మధ్యాహ్నం 1.00 నుంచి 1.30 గంటల వరకు పంచహారతులు, 1.30 నుంచి 2.00 వరకు స్వల్ప విరామం ఉంటుంది. రాత్రి 7.00 నుంచి 7.45 గంటలకు ప్రదోష కాలార్చన అనంతరం ఆలయ తలుపులు మూసివేస్తారు. నిత్యాన్నదాన పథకం ద్వారా 50 మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు వేదపండితులు వంగల హరిశంకరావధాని తెలిపారు. షిర్డీ సాయి బాబా మందిరంలో అన్నదానం చేస్తారు.

– న్యూస్‌టుడే, శింగరకొండ (అద్దంకి)

జీఎస్టీతో అందరికీ ప్రయోజనమే

- గుంటూరు సీజీఎస్టీ కమిషనర్ శ్రీహరిరావు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం పెంచడమే నూతన పన్ను విధాన లక్ష్యమని గుంటూరు సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ ఎం.శ్రీహరిరావు అన్నారు. జీఎస్టీతో అందరికీ ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్డులో సెంట్రల్ జీఎస్టీ రేంజ్ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ఆమోదయోగ్యమైన... ఒకే దేశం ఒకే పన్ను విధానాన్ని రూపొందించి కేంద్రం అమలు చేస్తోందన్నారు. గతంలో ఉన్న 13 రకాలైన పన్ను విధానాలను కలిపి సీజీఎస్టీ, ఎస్‌జీఎస్టీలుగా విభజించి పన్నులు వసూలు చేస్తుందన్నారు. మార్కాపురం ప్రాంతంలో ఉన్న ఎగుమతిదారులను దృష్టిలో ఉంచుకుని రేంజ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యాలయం పరిధిలో మొత్తం 19 మండలాలు ఉంటాయన్నారు. జీఎస్టీ గురించి తెలుసుకునేందుకు కార్యాలయంలోనే ఒక సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వ్యాపారులు రిటర్న్స్ ఫైల్ చేయడం, ఏ వ్యాపారి ఎంత మేరకు జీఎస్టీ పరిధిలోకి వస్తారన్న విషయాలను తెలుసుకోవచ్చన్నారు. గతంలో మాదిరి నాకాబందీలు, చెక్‌పోస్టులు ఉండవన్నారు. ప్రతి వస్తువు, సేవ... పన్ను పరిధిలోకి వస్తుందన్నారు. వ్యాపారులు పన్నులు సక్రమంగా చెల్లించి దేశ ఆర్థిక పురోభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీహరిరావును మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయన వెంట చెన్నయ్య ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ యక్కలి కాశీవిశ్వనాథం ఉన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.శేఖర్, డిప్యూటీ కమిషనర్ ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, సహాయ కమిషనర్‌లు ఎజిలార్సన్, కె.శరవణకుమార్, నెల్లూరు సీజీఎస్టీ సబ్ కమిషనరేట్ సూపరింటెండెంట్లు పి.నాగేశ్వరరావు, రాఘవ, మార్కాపురం, ఒంగోలు, చీరాల రేంజ్ సూపరింటెండెంట్లు డి.వెంకటరామయ్య, కేఐ విజయరాజ్, పి.వీరభద్రరావు, మార్కాపురం రేంజ్ పరిధిలోని వ్యాపారులు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సీజీఎస్టీ కమిషనర్ శ్రీహరిరావు

నేడు కలెక్టర్ రాక

అద్దంకి, న్యూస్‌టుడే : శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే అద్దంకి 11వ వార్డు జన్మభూమి- మాఊరు గ్రామసభకు జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ హాజరు కానున్నట్లు నగరపంచాయతీ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు తెలిపారు. గొరకాయపాలెంలో జరిగే 7వ వార్డు జన్మభూమి- మాఊరు గ్రామసభకు ఎమ్మెల్యే రవికుమార్ అతిథిగా హాజరవుతారన్నారు.

అద్దంకి

11వ వార్డులో ఇంటింటికీ తెదేపా

అద్దంకి, న్యూస్‌టుడే : 11వ వార్డులో శుక్రవారం ఇంటింటికీ తెదేపా నిర్వహిస్తామని తెదేపా నాయకులు గార్లపాటి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8 గంటలకు పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రవికుమార్ హాజరవుతారని వెల్లడించారు.


అద్దంకి : ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రదర్శన


అద్దంకి : గ్రామ సభకు హాజరైన గ్రామస్థులు


బల్లికురవలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు


సంతమాగులూరు : స్వచ్ఛతపై ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే చర్యలు

● అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్

అయిదో విడత జన్మభూమి- మా ఊరు గ్రామసభలు మూడోరోజు గురువారం... బహిరంగ మల విసర్జన లేని గ్రామాలే ధ్యేయంగా ముందుకు సాగాయి. ఇందులో విద్యార్థులను మమేకం చేసి గ్రామస్థులకు అవగాహన కలిగేలా వారితో ర్యాలీలు చేయించారు. మరుగుదొడ్డి ప్రయోజనాలేమిటో నినదించారు. చెంబుకు పాడె కట్టి శవయాత్ర నిర్వహించారు. రానున్న రోజుల్లో బహిరంగ మలవిసర్జన చేసేవారికి రూ.500లు జరిమానా విధించనున్నట్లు అధికారులు ప్రకటించారు. మహిళలకు మంజూరైన రుణాలు, పేదలకు మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. రెవెన్యూ అధికారులు చంద్రన్న కానుక, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. వెలుగు ఆధ్వర్యంలో పింఛన్లు అందజేశారు.

వైదన (బల్లికురవ) న్యూస్‌టుడే : ప్రజల సమస్యలు పరిష్కరించని అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే జి. రవికుమార్ పేర్కొన్నారు. గురువారం వైదన, కూకట్లపల్లి గ్రామాల్లో 5వ విడత జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు మూడేళ్ల నుంచి జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఎన్టీఆర్ గృహాలకు బిల్లులు రావడం లేదని కొందరు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి రమణారావు, ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్, ఏపీఎం గద్దె పెద్దసుబ్బారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

● **బొమ్మనంపాడు, వెంపరాల (అద్దంకి) :** కొత్తగా రేషన్‌కార్డులు పొందిన వారికి జన్మభూమి - మాఊరు సభల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్నామని తహసీల్దారు పి.బ్రహ్మయ్య తెలిపారు.. బొమ్మనంపాడులో నిర్వహించిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఎంఈవో ఎన్.విజయకుమార్ అధ్యక్షత వహించారు. చుక్కల భూములుగా గుర్తించిన వాటిని తిరిగి క్రమబద్ధీకరించేందుకు గాను అనుభవదారుల పేర్లతో ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించామని చెప్పారు. అధికారులు వారి శాఖాపరమైన నివేదికలు చదివారు. తాగునీరు, శ్మశాన సమస్యలు పరిష్కరించాలని ఎస్సీకాలనీ వాసులు కోరారు. అంతకుముందు చెంబుకు స్వస్తి పలికి, వ్యక్తిగత మరుగుదొడ్ల ప్రాధాన్యాన్ని వివరిస్తూ గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. కొత్తగా 22 మందికి రేషన్‌కార్డులు, 20 మంది విద్యార్థులకు ఉపకారవేతనాలు, 51 మందికి ప్రీమెట్రిక్ ఉపకారవేతనాలు అందించారు. సర్పంచి గోరంట్ల పద్మావతి, మాజీ ఎంపీపీ గోరంట్ల పద్మావతి, ఏవో కె.రమేష్‌బాబు, ఏఎస్‌వో అమరనాథ్, నాయకులు గోరంట్ల శ్రీనివాసరావు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

● వెంపరాల గ్రామసభకు ఎంపీడీవో సి. హేమాద్రినాయుడు అధ్యక్షత వహించారు. చెంబుయాత్ర నిర్వహించి శ్మశానంలో దాన్ని పూడ్చిపెట్టారు. సర్పంచి కంచర్ల రాఘవమ్మ, ఎంపీటీసీ సభ్యుడు భైరపునేని రామలింగయ్య, పంచాయతీ కార్యదర్శి చింతల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

● **అద్దంకి :** నగర పంచాయతీ 5, 6 వార్డుల్లోని రాజీవ్‌కాలనీ, రామ్‌నగర్‌లలో ప్రత్యేకాధికారి సుబ్బారావు ఆధ్వర్యాన గురువారం ఉదయం జన్మభూమి- మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామసభలకు కౌన్సిలర్‌లు చిలుకూరి సంధ్యారాణి, కొపోల్లు హనుమంతరావులు, నగరపంచాయతీ అధికారులు హాజరయ్యారు. సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు టీవీల్లో ప్రసారమైన ముఖ్యమంత్రి ప్రసంగాన్ని విన్నారు.

● అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛభారత్ ప్రదర్శన చేశారు. జూనియర్ కళాశాల నుంచి శ్రీనగర్, నామ్ రహదారి, తహసీల్దారు కార్యాలయం మీదుగా కళాశాల వరకూ ప్రదర్శన సాగింది. ప్రధానాచార్యులు ఎస్.శంకరరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● **సంతమాగులూరు :** జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై సంతమాగులూరు జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత ప్రాధాన్యతపై నినాదాలు చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణం, ఆవరణల్లో స్వచ్ఛత కార్యక్రమం చేపట్టారు. ప్రధానాచార్యులు కృష్ణారెడ్డి, జన్మభూమి సమన్వయ కర్త రవీంద్రకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : జన్మభూమి సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆకర్షణీయంగా ముగ్గులు వేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్.ఎం. శాంతకుమారి పర్యవేక్షించారు.

● **బల్లికురవ :** గురువారం స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులు బహిరంగ మలమూత్ర విసర్జనను నిషేధించాలని కోరుతూ నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం, ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మాట్లాడారు. కళాశాల బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

● **మేదరమెట్ల :** తహసీల్దారు శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మేదరమెట్ల పంచాయతీ కార్యాలయం వద్ద 5వ విడత జన్మభూమి- మా ఊరు గ్రామసభ నిర్వహించారు. సర్పంచి పేరం నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను స్థానికులకు తెలియజేశారు. అంగన్‌వాడీ పౌష్టికాహారం ప్రాముఖ్యత తెలియజేస్తూ ప్రదర్శన నిర్వహించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరుగుదొడ్ల వాడకంపై ప్రదర్శించిన నాటిక, అమరావతి విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. సాయంత్రం ముగ్గుల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. సర్పంచి పేరం నాగలక్ష్మి, ఉపసర్పంచి మన్నె దుర్గారావు, ఈవోఆర్డీ లక్ష్మీకాంత్, ఎంఈవో పున్నయ్య, ఏపీఎం దేవరాజ్, ఏపీవో గాయత్రిలక్ష్మి, హౌసింగ్ ఏఈ ప్రతిమ, పీఆర్ ఏఈ ప్రసాదరావు, వయోజనవిద్య కార్యదర్శి ఏస్తేరురాణి, హెచ్‌ఎం ఝాన్సీ లక్ష్మీబాయి, విద్యుత్ ఎస్‌ఈ ఆంజనేయులు, వైద్యాధికారి ఉదయ్‌శంకర్, సీడీపీవో మల్లీశ్వరి, ఏవో ప్రసాదరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

● **ముప్పవరం (పంగులూరు):** ముప్పవరంలో గురువారం సర్పంచి పసుమర్తి వెంకాయమ్మ అధ్యక్షతన జన్మభూమి- మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఎప్పుడు వాటిని పరిష్కరిస్తారంటూ వారిపై ప్రశ్నల వర్షం కురిపించారు. మండల ప్రత్యేకాధికారి బి.సింగయ్య సమాధానం చెబుతూ వాటిని ఉన్నతాధికారులకు పంపించామని, వారిచ్చే సమాచారం మేర, తదుపరి చర్యలు ఉంటాయన్నారు. గ్రామంలో 2007లో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం నేటికీ వినియోగంలోకి రాలేదని గ్రామస్థులు అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సమస్యపై తమ శాఖ ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించిందనీ, వారి నుంచి వచ్చే ఉత్తర్వుల కోసం ఎదురు చూస్తున్నట్లు ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ బ్రహ్మయ్య చెప్పారు. సభలో జిల్లా ప్రాదేశిక సభ్యురాలు కుక్కపల్లి పద్య, వెలుగు ఏ.పి.వో అనూరాధ ఇతర అధికారులు పాల్గొన్నారు. సభలో 20మందికి పింఛన్లు, మరో 28మందికి రేషన్ కార్డులు, 125మంది విద్యార్థులకు ఉపకార వేతనాలను అధికారులు ప్రజాప్రతినిధుల ద్వారా పంపిణీ జరిపించారు. డ్వాక్రా మహిళలు తీర్చి దిద్దిన జన్మభూమి రంగవల్లులను అధికారులు, ప్రజాప్రతినిధులు తిలకించారు. మహిళలను అభినందించారు.


బల్లికురవ : హౌసింగ్ ఏఈని ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

● జాగర్లమూడివారిపాలెంలో సర్పంచి జాగర్లమూడివెంకాయమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో తహసిల్దారు పి.పార్వతి, ఈ.ఓ.పి.ఆర్.డి బి.రాంబాబు, పి.ఆర్.ఏ.ఈ రామ్‌కుమార్, గృహనిర్మాణ ఏఈ సుబారావు ఇంకా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇటీవల రేణంగివరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గ్రామస్థుడు అద్దంకి బ్రహ్మానందరావు కుటుంబానికి చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన రూ.5లక్షలు ఆర్థిక సహాయం చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు అధికారులు సర్పంచి వెంకాయమ్మ ద్వారా అందించారు. 7గురు విద్యార్థులకు ఉపకార వేతనాలు, మరో ఏడుగురు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఎనిమిదిమంది ఉపాధికూలీలకు జాబ్‌కార్డులు అధికారులు అందించారు. ఐ.సి.డి.ఎస్ అధికారులు ఇద్దరు గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు. సభలో ఉపసర్పంచ్ తెలగతోటిరాధాకృష్ణ, జన్మభూమి కమిటీ సభ్యుడు నందనరావు తదితరులు పాల్గొన్నారు.


అద్దంకి :బొమ్మనంపాడులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజలు


ముప్పవరం : రంగవల్లులను తిలకిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


మేదరమెట్ల: గ్రామ సభలో పాల్గొన్న గ్రామస్థులు


మేదరమెట్ల : ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

సావిత్రిబాయి పూలే జీవితం... మహిళాలోకానికి ఆదర్శం

అద్దంకి, న్యూస్‌టుడే : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయని సావిత్రిబాయిపూలే జీవితం మహిళా లోకానికి ఆదర్శం కావాలని యూటీఎఫ్ జిల్లా నాయకులు ఎం.సర్వేశ్వరరావు అన్నారు. సావిత్రిబాయిపూలే 187వ జయంతి సందర్భంగా విశిష్ట సేవలు అందించిన నర్రా శ్రీలక్ష్మి, సిహెచ్.హైమావతి, సబితలను సత్కరించి జ్ఞాపికలు అందించారు. ఉపాధ్యక్షురాలు జి.సుధారాణి అధ్యక్షత వహించగా, మండల శాఖ అధ్యక్షులు జగన్నాధం బాబూరావు, కందుల గంగాధర్ తదితరులు హాజరయ్యారు.

ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టాలి

కొప్పరం(సంతమాగులూరు) : ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మాణం తప్పక చేపట్టాలని జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు కోరారు. కొప్పరంలో గురువారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, జడ్పీటీసీ సభ్యురాలు ధూపాటి మార్తమ్మ, ఎంపీడీవో శ్రీనివాసకుమార్, ఈవోఆర్డీ శ్యాంప్రసాద్, పంచాయతీ సర్పంచులు తన్నీరు మంగమ్మ, యాకోబు, పంచాయతీ కార్యదర్శులు బ్రహ్మానాయుడు, పున్నారావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అద్దంకి

తెరపై ఈనాడు

అద్దంకి: అద్దంకి కళామందిర్- ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి), శ్రీరామ-2 కంట్రీస్, విఎన్ఎస్-హలో, మినీ వీఎన్ఎస్- ఒక్కక్షణం



ఇసుక రీచ్ దారికి గండ్లు

▶ నిలిచిపోయిన సరఫరా



గుండ్లకమ్మ రహదారికి గండి కొట్టిన దృశ్యం

చక్రాయపాలెం (అద్దంకి), న్యూస్‌టుడే : చక్రాయపాలెం ఇసుక రీచ్‌కు వెళ్లే రహదారిపై గుర్తు తెలియని వ్యక్తులు రెండు చోట్ల గండ్లు పెట్టారు. వాహనాలు గుండ్లకమ్మనదిలోకి వెళ్లే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఇసుక ఎత్తడమే జీవనంగా సాగిస్తున్న చక్రాయపాలెం, కంభంపాడు గ్రామాలకు చెందిన కూలీలు ఆందోళన చెందుతున్నారు. ఆరు నెలల క్రితం ఇదే ప్రదేశంలో గండ్లు కొట్టగా రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది. తాజాగా గురువారం ఉదయం చక్రాయపాలేనికి చెందిన కొందరు పొక్లెయిన్‌తో రహదారికి అడ్డుగా రెండు చోట్ల గండ్లు కొట్టారు. దీంతో తమ జీవనం దెబ్బతిందని వాపోయారు. గుండ్లకమ్మలో నీటి పారుదల జరుగుతున్నందున ఒడ్డున గల గాలిఇసుకను మాత్రమే తవ్వుకుని ట్రాక్టర్‌లలో ఎత్తుకుంటున్నట్లు కూలీలు చెప్పారు. ఈ విషయమై తహసీల్దారు పి.బ్రహ్మయ్యను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా శుక్రవారం ఉదయం సంఘటన స్థలాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.



గండితో వాహనాలు వెళ్లలేనివిధంగా మారిన రహదారి

విద్యుదాఘాతంలో మహిళ మృతి



సుబ్బాయమ్మ మృతదేహం

బొమ్మనంపాడు (అద్దంకి), న్యూస్‌టుడే : మండలంలోని బొమ్మనంపాడుకు చెందిన మహిళ బోయపాటి సుబ్బాయమ్మ (50) విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఈ సంఘటన గురువారం ఉదయం 10 గంటలకు చోటు చేసుకుంది. ఎస్సై సుబ్బరాజు అందించిన సమాచారం ప్రకారం వివరాలు... ఇంటి ఎదుట దుస్తులు ఉతికిన ఆమె చీరను ఆరవేసేందుకు డాబా ఇంటి ఆవరణలో ప్రయత్నించగా విద్యుద్దీపానికి సంబంధించిన తీగ చీరకు తగలడంతో విద్యుత్తు ప్రసారమై... షాక్‌కు గురైంది. దీంతో వెనక్కి పడటంతో తలకు గాయమైంది సంఘటన స్థలంలోనే మృతి చెందారు. మృతురాలి కుమార్తె మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తికి గాయాలు

అద్దంకి, న్యూస్‌టుడే: బొమ్మనంపాడుకు చెందిన కడియాల వెంకటేశ్వర్లు ఈనెల 2న ద్విచక్రవాహనంపై స్వగ్రామం వెళుతూ ప్రమాదవశాత్తూ జారిపడ్డాడు. కుటుంబసభ్యులు ఆయన్ను ఒంగోలు కిమ్స్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్బరాజు తెలిపారు.

ఏబీసీలో 1,075 క్యూసెక్కుల సాగర్ జలాలు

అడవిపాలెం (సంతమాగులూరు), న్యూస్‌టుడే : అద్దంకి బ్రాంచి కాలువలో జిల్లా పరిధి మొదలయ్యే అడవిపాలెం 18/0 మైలు రాయి వద్ద గురువారం 1,075 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదలైనట్లు సంతమాగులూరు ఎన్నెస్పీ డీఈ అప్పారావు తెలిపారు. ఈ నీటిని మైనరు, మేజరు కాలువలకు సరఫరా చేస్తున్నారు. సాగు, తాగు నీటి చెరువులకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. విడుదలైన నీటిని రైతులు ఆరుతడి, ఆయకట్టు చివరి భూములకు ఉపయోగించుకోవాలని కోరారు.

సీపీఎం జిల్లా మహాసభల విజయవంతానికి ప్రచారం

అద్దంకి, న్యూస్‌టుడే: పేదలు, కార్మిక వర్గానికి అండగా సీపీఎం ఉంటుందని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి సిహెచ్.గంగయ్య అన్నారు. అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ వద్ద తోపుడు బండ్ల వ్యాపారులతో గురువారం ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కనిగిరిలో ఈ నెల 8, 9, 10 తేదీల్లో నిర్వహించే సీపీఎం 12వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ.. కార్మికవర్గం చేపట్టిన అన్ని కార్యక్రమాలకు సీపీఎం సంఘీభావం ప్రకటించి పోరాటాలు చేసిందని, దీనికి ప్రతిగా కనిగిరిలో జరిగే జిల్లాసభలకు అద్దంకి నుంచి కార్మికులు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో తోపుడు బండ్ల వ్యాపారుల సంఘం నాయకులు తోట వెంకటేశ్వర్లు, వెంపరాల మీరావలి, కాకర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



బస్టాండ్ ఎదుట ప్రదర్శనలో మాట్లాడుతున్న గంగయ్య

చిన్నారులకు వ్యాయామ చికిత్సలు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి పట్టణంలోని పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రత్యేక అవసరాలు కలిగిన ఎనిమిది మంది చిన్నారులకు గురువారం వ్యాయామ చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్టు ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ.. క్రమం తప్పకుండా వ్యాయామాలు చేసినట్లయితే మార్పులు తీసుకురావటం సులభమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఇళ్ల వద్ద కూడా చేయాలని సూచించారు.



చిన్నారులతో వ్యాయామం చేయిస్తున్న ఇందిరా ప్రియదర్శిని

వైదనలో డిజిటల్ తరగతుల ప్రారంభం

వైదన(బల్లికురవ), న్యూస్‌టుడే: మండలంలో వైదన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను సర్పంచి వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. దాతల సహాయంతో ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా విద్యార్థులకు బోధనలు చేసేందుకు సౌకర్యాలను సమకూరుస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం పూర్తి కోరుతూ పాదయాత్ర

అద్దంకి, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు సాధనే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ సత్యాగ్రహ యాత్ర చేపట్టిందని, దీన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ అద్దంకి నియోజకవర్గ బాధ్యుడు నన్నూరి సీతారామాంజనేయులు అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సత్యాగ్రహ యాత్ర గోడపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు ఈ పాదయాత్ర నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి కోరె సురేంద్రనాథ్, బసవయ్య, వెంకటేష్, శ్రీనివాస రావు, తబలా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

అద్దంకి	80085 74938
సంతమాగులూరు	80085 52681
మేదరమెట్ల	80085 74090
పంగులూరు	80085 74088
బల్లికురవ	91775 05633



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

ధర్మవరం(అద్దంకి), న్యూస్‌టుడే: అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని యూటీఎఫ్ జిల్లా నాయకుడు ఎం.సర్వేశ్వర రావు అన్నారు. ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 32 మంది విద్యార్థులకు గురువారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే వీలుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సుధాకరరావు, కందుల గంగాధర్, వెలసిరి కపర్ది, పి.సుబ్బారావు, మధుసూధనరావు, ప్రసాదరావు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

అద్దంకి: విఎస్ఎన్ఆర్.ఎంటర్‌ప్రైజెస్ (భారత్‌గ్యాస్), శ్రీరాధాకృష్ణ ఇండేన్ గ్యాస్ పంపిణీదారులు గురువారం వరకూ బుకింగ్ చేసుకున్న వారికి శుక్రవారం సిలిండర్‌లు సరఫరా చేయనున్నారు. **కొరిశపాడు:** శ్రీ ఉమమహేశ్వర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది ఈనెల 4 వరకూ నమోదు చేసుకున్న వినియోగదారులకు గురువారం సిలిండర్లు సరఫరా చేస్తారు. **బల్లికురవ:** స్థానిక హనుమాన్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 4 వరకూ నమోదు చేసుకున్న వినియోగదారులకు శుక్రవారం సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు. **పంగులూరు:** ఓంధివ్యా ఇండేన్‌గ్యాస్ సిబ్బంది ఈనెల 4 వరకు గ్యాస్ బుక్ చేసుకున్న ఖాతాదారులకు శుక్రవారం సిలిండర్లు సరఫరా చేస్తారు. **సంతమాగులూరు:** వెంకట సాయి హెచ్‌పీ గ్యాస్ పంపిణీదారు ఈ నెల 4 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు శుక్రవారం గ్రామీణంలో సిలిండర్లు సరఫరా చేస్తారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

కూకట్లపల్లి (బల్లికురవ) న్యూస్‌టుడే: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని అద్దంకి ఎమ్మెల్యే జి. రవికుమార్ అన్నారు. గురువారం కూకట్లపల్లిలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తెదేపా పాలనలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి తెలిపారు. గ్రామంలో సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఆ సమయంలో అందుబాటులో ఉన్న అధికారుల నుంచి సమస్యలకు గల కారణాలు తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తెదేపా మూడేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. విప్పల అంజిరెడ్డి, తహసీల్దారు సుధాకర్‌రావు, తెదేపా కార్యకర్తలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు తెలుసుకొంటున్న ఎమ్మెల్యే రవికుమార్

చీరాల

డబ్బుల విషయంలో మహిళపై దాడి

చీరాల పట్టణం : డబ్బుల విషయంలో జరిగిన ఘర్షణలో మహిళపై వ్యక్తి దాడిచేసి గాయపరిచారు. పోలీసుల వివరాల ప్రకారం ఇంకొల్లుకు చెందిన గోపి అనే వ్యక్తి అదే ప్రాంతానికి చెందిన అనిల్‌కు కొంత డబ్బులు ఇవ్వాలి. ఈ విషయంలో ఇరువురు మంగళవారం రాత్రి ఘర్షణ పడ్డారు. దీంతో తన కుమారుడిపై ఎందుకు దాడి చేశావని ప్రశ్నించిన గోపి తల్లి రమాదేవిపై అనిల్ దాడిచేసి గాయపరిచాడు. ఈమె నుంచి అవుట్‌పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసుకున్నారు.

తోటికోడళ్ల ఘర్షణ

సాల్మన్‌సెంటర్(చీరాల పట్టణం), న్యూస్‌టుడే: తోటికోడళ్ల మధ్య ఘర్షణలో ఒకరికి గాయాలైన సంఘటన సాల్మన్‌సెంటర్‌లో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం సాల్మన్‌సెంటర్‌కు చెందిన ఎన్.శివకుమారి, రమాదేవి తోటి కోడళ్లు. వీరిద్దరూ గురువారం ఘర్షణ పడగా శివకుమారిపై రమాదేవి దాడిచేసి గాయపరచగా బాధితురాలు చీరాల ప్రభుత్వ వైద్యశాలలో చేరింది. ఈ మేరకు అవుట్‌పోస్టు పోలీసులు ఈమె నుంచి వివరాలను నమోదుచేసుకున్నారు.

ప్రజా సంక్షేమమే అభిమతం

● జన్మభూమిలో ఎమ్మెల్యే ఆమంచి



చీరాల : జన్మభూమి సభకు హాజరైన ప్రజలు

కొత్తపాలెం (చీరాల పట్టణం), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే తెదేపా ప్రభుత్వ అభిమతమని శాసనసభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. అయిదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం చీరాల మండలం కొత్తపాలెం, గాంధీనగర్ ప్రాంతాల్లో జరిగింది. కొత్తపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ విచ్చేసి ప్రసంగించారు. బహిరంగ మల, మూత్ర విసర్జన చేయకుండా అందరూ మరుగుదొడ్ల నిర్మించుకోవాలని సూచించారు. మరుగుదొడ్ల వాడకం వల్ల ఎటువంటి వ్యాధులు దరిచేరకుండా ఉంటాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించుకుని వాటిని పూర్తిస్థాయిలో వినియోగించినప్పుడే ఓడీఎఫ్ సాధ్యపడుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యేందుకు కొత్తపాలెం ప్రజలు ఎంతో కృషిచేశారన్నారు. ఇందుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని చెప్పారు. ఈ పంచాయతీలో రహదారులు, ఇళ్లు, విద్యుత్తు తదితర సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. ముందుగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు వారి సేవలను ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా సంక్రాంతి కానుక, జాబ్‌కార్డ్సు, ఎన్టీఆర్ భరోసా తదితర వాటిని అర్హులకు అందజేశారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల ఆవశ్యకతపై ఎంఈవో కె.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కొత్తపాలెంతోపాటు పలు ప్రాంతాలలో విద్యార్థుల చేత ప్రదర్శన నిర్వహించారు.

కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి మురళి, మండల ప్రత్యేకాధికారిణి రాజకుమారి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, సర్పంచి వి.సుబ్బాయమ్మ, ఉప సర్పంచి బక్కా శివప్రసాద్‌రెడ్డి, ఎంఈవో కె.లక్ష్మీనారాయణ, ఏవో ఫాతిమా, జన్మభూమి కమిటీ సభ్యురాలు ఆకురాతి పద్మిని, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే...

చీరాల, న్యూస్‌టుడే : ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించటమే ప్రభుత్వ ధ్యేయమని ఇందులో భాగంగానే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జన్మభూమి ప్రత్యేకాధికారి ఆర్.కె. సుమన్ పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలో 9,10,11,12 వార్డులలో గ్రామసభలు జరిగాయి. 9, 12 వార్డులలో పాల్గొన్న ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రజలు జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఛైర్మన్ ఎం.రమేష్‌బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యాన్నిస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగానే వృద్ధుల, వికలాంగుల పింఛన్లు పెంచటం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రాధాన్యంతో అమలు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం రేషన్ కార్డులు అందజేశారు. ఈ గ్రామసభలలో వార్డుల వారీగా భారీగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసరావు, డీఈ గణపతి, టీపీవో శ్రీనివాసరావు, రామకృష్ణ, పీపీపీ యూనిట్ వైద్యాధికారిణి కమలశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



సీమంతాలు చేస్తున్న ఎమ్మెల్యే ఆమంచి. పక్కన పీడీ మురళి

ఆధార్ మార్పుతో ఇబ్బందులు

పందిళ్లపల్లి(వేటపాలెం), న్యూస్‌టుడే: పింఛను పొందడానికి తప్పుడు వయస్సు చూపిస్తే ఇబ్బందులు తప్పవని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ మురళీ అన్నారు. పందిళ్లపల్లిలో గురువారం జరిగిన జన్మభూమి-మన ఊరు గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సభకు సర్పంచి సుధాకరరావు అధ్యక్షత వహించారు. ఎంపీపీ బండ్ల తిరుమలాదేవి మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో చంద్రబాబు కృషిచేస్తున్నారన్నారు. అనంతరం చంద్రన్నబీమా పథకం లబ్ధిదారుల పిల్లలకు మంజూరైన 218 ఉపకార వేతనాలు, వడ్డీలేని రుణాలు 111 గ్రూపులకు రూ.19.65లక్షలు, రేషన్‌కార్డులు 25 మందికి అందజేశారు. ఎంపీడీవో కె.నేతాజీ, తహసీల్దార్ కేఎల్ మహేశ్వరరావు, వ్యవసాయాధికారి పూర్ణచంద్రరావు, గృహనిర్మాణ శాఖ ఏఈ గోవిందరెడ్డి, వెలుగు ఏరియా సమన్వయకర్త లక్ష్మణాచారి, ఏపీఎం శ్రీనివాసరావు, ఉపాధి ఏపీవో సంతోషం, పంచాయతీ కార్యదర్శి సీతారామయ్య, పంచాయతీ రాజ్ ఏఈ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సుమన్



పందిళ్లపల్లిలో రేషన్‌కార్డు అందజేస్తున్న ప్రత్యేకాధికారి మురళీ, ఎంపీపీ తిరుమలాదేవి

భక్తిశ్రద్ధలతో దత్త యజ్ఞం

చల్లారెడ్డిపాలెం(వేటపాలెం), న్యూస్‌టుడే: చీరాల-వేటపాలెం బైపాస్‌రోడ్డులో ఉన్న దత్తక్షేత్రంలో గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మికి పుష్పాభిషేకం చేశారు. తదుపరి దత్తపరివార్ ఆధ్వర్యంలో దత్త మహాయజ్ఞాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో చేశారు. ఆలయ సమన్వయకర్త కరణం ప్రమీలాదేవి, లక్ష్మి, రాజేశ్వరి, సుశీల, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



యజ్ఞంలో పాల్గొన్న భక్తులు



గీతాలు ఆలపిస్తున్న డప్పుశ్రీను



పూలతో సుందరంగా తీర్చిదిద్దిన ఆలయం

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప భజన

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక రామమందిరం వీధిలో వేంచేసియున్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం రాత్రి నిర్వహించిన డప్పుశ్రీను భజన అలరించింది. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి ప్రత్యేక గీతాలను ఆలపించారు. మాలధారణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని స్మరించుకున్నారు. ముందుగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. సత్యంబాయ్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.



ఆలయం ముఖద్వారం వద్ద విశేష అలంకరణ

వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ

దేశాయిపేట(వేటపాలెం), న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఓడీఎఫ్‌పై ఉపాధ్యాయులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవటంతోపాటు ఉపయోగించటం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ ర్యాలీ జరిగింది. బహిరంగ మల విసర్జనలేని గ్రామంగా దేశాయిపేటను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ప్రధానోపాధ్యాయుడు జాకబ్, ఉపాధ్యాయులు ప్రసాదు, అనిల్‌కుమార్, గుణశేఖర్, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

చీరాల

తెరపై ఈనాడు

చీరాల గ్రామీణం: సాయి ప్యాలెస్: ఒక్క క్షణం, సంగం: ఎంసీఏ, మోహన్: హలో , శాంతి: 2 కంట్రీస్ , **వేటపాలెం:** విజయభాస్కర్: జవాన్

బహిరంగ మల విసర్జనతో వ్యాధులు



ప్రదర్శన నిర్వహిస్తున్న ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థినులు



ప్రదర్శనలో పాల్గొన్న కమిషనర్, అధికారులు

చీరాల, న్యూస్‌టుడే : బహిరంగ మల విసర్జనతో వ్యాధులు ప్రబలుతాయని, అపరిశుభ్రమైన వాతావరణం నెలకొంటుందని కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం స్వచ్ఛంధ్రప్రదేశ్ నిర్వహించారు. విద్యార్థులతో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుంచే పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం కేజీఎం పాఠశాల విద్యార్థులతో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ గణపతి, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థినులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన గడియార స్తంభం, ముంతావారి కూడలి మీదుగా పురవీధుల్లో సాగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రంగస్వామి, మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎంఎల్‌జె కళాశాల విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుశల రామయ్య, కళాశాల కార్యదర్శి నిర్మల్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు. గిరిజన గురుకుల విద్యార్థులు వైకుంఠపురంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పురుషోత్తం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్ఎంఎల్‌జే విద్యార్థులు

నమూనా పరీక్ష పత్రాల అందజేత

విఠల్‌నగర్(చీరాల పట్టణం), న్యూస్‌టుడే: నమూనా పరీక్షా పత్రాలను ఉపయోగించుకుని పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్ఏఆర్ఆర్ఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వీరాంజనేయులు అన్నారు. యూటీఎఫ్ సీనియర్ నాయకులు గవిని నాగేశ్వరరావు సహకారంతో గురువారం పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు యూటీఎఫ్ రూపొందించిన నమూనా పేపర్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ నిపుణులచేత వీటిని తయారుచేస్తున్నట్లు చెప్పారు. వీటిని విద్యార్థులు అభ్యసించటం వల్ల పరీక్షల్లో ఎంతో ఉపయోగముంటుందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శి పి.సురేష్, షేక్ జానీబాషా, నాయకులు కుర్రా శ్రీనివాసరావు, బి.పిచ్చయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్ర గాయాలు

ముంతావారి కూడలి(చీరాల పట్టణం), న్యూస్‌టుడే: సైకిల్‌ను స్కూటీ ఢీకొన్న సంఘటనలో సైక్లిస్టుకు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడి వివరాల ప్రకారం ... గంజిపాలేనికి చెందిన పి.అహ్మద్‌ఖాన్ గురువారం మధ్యాహ్నం సైకిల్‌పై ముంతావారి కూడలి వైపునకు వెళ్తున్నాడు. ఈ సమయంలో వేటపాలెం వైపు నుంచి చీరాలకు వస్తున్న స్కూటీ సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన అహ్మద్‌ఖాన్‌ను 108 సిబ్బంది ప్రాథమిక చికిత్స చేస్తూ చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. ఈ మేరకు ఇతని నుంచి అవుట్‌పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసుకున్నారు.

నేడు వేటపాలెం రానున్న మంత్రి సునీత

వేటపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి పరిటాల సునీత శుక్రవారం ఉదయం వేటపాలెం వస్తున్నట్లు మండల తెదేపా అధ్యక్షుడు పృథ్వీ చంద్రమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం పదిగంటలకు చల్లారెడ్డిపాలెం పంచాయతీ జబ్బార్‌కాలనీలో జరిగే జన్మభూమి-మా ఊరు గ్రామసభలో పాల్గొంటారు. సభానంతరం పందిళ్లపల్లి లోని శాసనసభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ స్వగృహానికి విచ్చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పాఠశాలల బలోపేతం అభినందనీయం



మాట్లాడుతున్న ఉపవిద్యాశాఖాధికారిణి సుజాత

ఆదినారాయణపురం (చీరాల పట్టణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకొచ్చి మౌలిక వసతులను కల్పించడం అభినందనీయమని పర్చూరు విద్యా డివిజన్ ఉప విద్యాశాఖాధికారిణి ఎం.సుజాత అన్నారు. పర్చూరు మండలం వీరన్నపాలేనికి చెందిన గోరంట్ల వాసుబాబు సహకారంతో ఆదినారాయణపురం ఏఆర్ ఉన్నత పాఠశాలకు డిజిటల్ తరగతిని ఏర్పాటుచేశారు. గురువారం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుజాత విచ్చేశారు. తొలుత తరగతి గదిని సుజాత ప్రారంభించగా, ప్రొజెక్టర్ స్విచ్‌ను గోరంట్ల వాసుబాబు కుటుంబీకులు గోరంట్ల శేషగిరిరావు ఆన్‌చేశారు. ఈ సందర్భంగా ఉపవిద్యాశాఖాధికారిణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వంతోపాటు దాతలు ముందుకొచ్చి వసతులను కల్పించటంతో పాఠశాలలు ఎంతో బలోపేతమవుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. విద్యార్థులు ఈ డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భవనం బద్రిరెడ్డి మాట్లాడుతూ కేవలం ఫేస్‌బుక్‌తో స్నేహితుడైన గోరంట్ల వాసుబాబు విద్యార్థుల ఉత్తీర్ణత, పాఠశాలలకు సంబంధించిన కార్యక్రమాలను చూసి స్పందించారన్నారు. పాఠశాలకు చేయూతనిచ్చిన ఆయనకు తాము ఎప్పుడూ రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు ఆర్‌వీ రమణ, రత్నకుమారి, వీరాంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచినీటి పథకం ప్రారంభం



రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కొత్తపాలెం (చీరాల పట్టణం), న్యూస్‌టుడే: కొంతకాలంగా కొత్తపాలెం ప్రాంతంలో మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అయితే ప్రస్తుతం రక్షిత మంచినీటి పథకం ద్వారా వాటర్ ట్యాంకును ఏర్పాటుచేయడం ద్వారా ఈ సమస్య తీరిందని ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా కొత్తపాలేనికి వచ్చిన ఎమ్మెల్యే సభ అనంతరం నూతనంగా ఏర్పాటుచేసిన పంచాయతీ కార్యాలయం, రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు నిధులు రూ.కోటితో రక్షిత మంచినీటి పథకాన్ని నిర్మించామన్నారు. అదేవిధంగా ఉపాధి నిధులు రూ.13 లక్షలు, మండల పరిషత్ సాధారణ నిధులు రూ.2.50లక్షలతో పంచాయతీ భవనాన్ని ప్రారంభించటం శుభపరిణామమన్నారు. భవిష్యత్తులో కొత్తపాలేన్ని అభివృద్ధి పథంలో ఉంచుతానని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ డీఈ కె.బాలకృష్ణ, ఏఈ నాగేంద్రరావు, సర్పంచి వి.సుబ్బాయమ్మ, తహసీల్దార్ వెంకటేశ్వరు, వైస్‌ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

చీరాల: 01.1.2018, వేటపాలెం: 2.1.2018

కూరగాయల ధరలు

చీరాల: టమాటా: 20, దుంప:30, బీరకాయ:35, బెండకాయ: 35, దొండకాయ:40, కాకరకాయ :40, క్యారెట్:60, మిర్చి: 50

బస్సు సమాచారం

తేది: 05-01-2018

సమయం	సర్వీసు	ఊరి పేరు	వయా	ఖాళీలు
5.30	ఎక్స్‌ప్రెస్	శ్రీశైలం	ఒంగోలు	31
7.45	అల్ట్రాడీలక్స్	కాకినాడ	విజయవాడ	23
1.30	అల్ట్రాడీలక్స్	బెంగళూరు	కడప	15
3.00	సూపర్‌లగ్జరీ	షాపూర్	పర్చూరు,ఒంగోలు	18
4.00	సూపర్‌లగ్జరీ	షాపూర్	మార్టూరు, అద్దంకి	10
8.30	సూపర్‌లగ్జరీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	11
9.00	సూపర్‌లగ్జరీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	13
9.30	సూపర్‌లగ్జరీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	16
10.00	సూపర్‌లగ్జరీ	ఈసీఐఎల్	మిర్యాలగూడ	19
10.30	ఇంద్రా ఏసీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	19

రిజర్వేషన్ ఫోన్ నంబర్ 9959225734

సమస్యలు పరిష్కరించకుండా సభలెందుకు?



మాట్లాడుతున్న సాంబు

చీరాల, న్యూస్‌టుడే : గత జన్మభూమిలో తీసుకున్న అర్జీలు ఇప్పటి వరకూ పరిష్కారం కాలేదని, ఇప్పుడు మరోసారి ఏర్పాటుచేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని మాజీ ఎంపీ చిమటా సాంబు విమర్శించారు. గురువారం వైకాపా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జన్మభూమి ప్రభుత్వ కార్యక్రమమైనప్పటికీ, దీన్ని తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. సర్పంచి, ఎంపీటీసీ సభ్యులకు ఎటువంటి ప్రాధాన్యం లేకుండా ఎమ్మెల్యే కనుసన్నల్లో కార్యక్రమం జరగటం దారుణమన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రైతు రుణమాఫీ నేటికి పూర్తికాలేదని ఎద్దేవా చేశారు. అదే విధంగా జీఎస్టీలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని దీనిపై ఇప్పటికీ స్పష్టత రాకపోవటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బి.జైసన్‌బాబు, గడ్డం శ్రీనివాసరావు, అమృతరావు, బాబురావు, కర్ణా శ్రీను, సుభానీ తదితరులు పాల్గొన్నారు.

దర్శి

నిందితుడి అరెస్టు

దొనకొండ, న్యూస్‌టుడే: కొచ్చర్లకోట గ్రామ సమీపంలోని గొంగటికొండకు సొరంగం తవ్విన కేసులో మార్కాపురం గ్రామానికి చెందిన ఇమ్మటి శ్రీనివాసులును గురువారం అరెస్టు చేసినట్లు సీఐ ఎం.శ్రీనివాసరావు, ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. కొన్ని నెలల కిందట సొరంగం తవ్వే వారికి రూ.10లక్షలు ఇచ్చినందుకు ఇతనిపై కేసు నమోదైందన్నారు. శ్రీనివాసులును దర్శి న్యాయస్థానంలో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారని తెలిపారు.

లూయిా బ్రెయిలీ జయంతి

దర్శి, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని దివ్యాంగుల భవిత కేంద్రంలో ఉపాధ్యాయుడు గోపాలుని సుబ్రహ్మణ్యం అధ్యక్షతన గురువారం లూయిా బ్రెయిలీ జయంతి నిర్వహించారు. ఎంపీపీ పూసల సంజీవయ్య బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంధులకు జ్ఞానాక్షరకాంతి ప్రసాదించిన వ్యక్తి లూయిా అని కొనియాడారు. ఎంఈవో కె రఘురామయ్య మాట్లాడుతూ.. అంధుల కోసం 26 అక్షరాలను వాటి ఆకృతిని సృష్టించిన ఘనత లూయిాకి దక్కుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో రిసోర్స్ ఉపాధ్యాయులు మందపల్లి శ్రీనివాసులు, మార్కు, వలంటరీ ఖాశీం, విద్యార్థులు పాల్గొన్నారు.


లూయిా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

మరుగుదొడ్ల మాయాజాలం

● లక్ష్యం చేరాలని హడావుడిగా నిర్మాణాలు ● పట్టని నాణ్యత ప్రమాణాలు

తాళ్లూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి. ఆరుబయట మల విసర్జనకు తావులేకుండా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ విషయంలో కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేసింది. దీంతో జిల్లాను బహిరంగ మల విసర్జన రహితంగా మార్చడంపై కలెక్టర్ వి.వినయ్‌చంద్ ప్రత్యేక దృష్టి సారించారు. మండలాల వారీగా లక్ష్యాలు నిర్దేశించి సకాలంలో పనులు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో గడువులోపు మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయడంపై దృష్టి సారించిన అధికారులు.. అందులో జరుగుతున్న అక్రమాలను పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణంలో నాణ్యతను పట్టించుకోవడం లేదు. కొందరు గుత్తేదారులు, క్షేత్రస్థాయి సిబ్బంది లేనిపోని మెలికలు పెట్టి లబ్ధిదారుల నుంచి మామూళ్లు గుంజుతున్నారు.

కాసుల కోసమే తిరకాసు

పేదలు నిబంధనల ప్రకారంగానే మరుగుదొడ్లు కట్టుకున్నా మాముళ్ల కోసం క్షేత్రస్థాయి సిబ్బంది మెలికలు పెడుతున్నారు. కొందరైతే గతంలోనే మరుగుదొడ్ల నిర్మించుకున్న వారి పేర్లనే మళ్లీ నమోదు చేయించి బిల్లులు చేయిస్తున్నారు. తాళ్లూరు, కొత్తపాలెం, కొర్రపాటివారిపాలెం, లక్కవరం గ్రామాల్లో ఇలా పాత మరుగుదొడ్లకే బిల్లులు చెల్లించారనే ఆరోపణలున్నాయి. మాధవరం ఎస్సీ కాలనీకి చెందిన పాలెపోగు భాస్కరరావు రెండు నెలల కిందట మరుగుదొడ్డి నిర్మించుకున్నాడు. క్షేత్రస్థాయి సిబ్బంది పలు దశల్లో నిర్మాణ ఫొటోలు కూడా సేకరించారు. తొలివిడతగా అతనికి రూ.6వేలు చెల్లించారు. మిగిలిన రూ.9వేల కోసం ఎన్నిసార్లు తిరిగినా అధికారులు పట్టించుకోవడం లేదు. అదిగో.. ఇదిగో.. అంటూ రూపాయి కూడా చెల్లించలేదు. లబ్ధిదారుడు గట్టిగా నిలదీయంతో నువ్వు పక్కా గృహం నిర్మించుకున్నప్పుడే మరుగుదొడ్డి బిల్లులు ఇచ్చామని, అందుకే ఇప్పుడు ఇవ్వమని మెలిక పెట్టారు. దీంతో భాస్కరరావు లబోదిబోమంటున్నాడు. గతంలోనే బిల్లు ఇస్తే ముందుగా రూ.6వేలు ఎలా


నిర్మాణం పూర్తయినా బిల్లు రాలేదని చెబుతున్న భాస్కరరావు

చెల్లించారంటూ ప్రశ్నిస్తున్నాడు. ఇలా కొందరు కిందిస్థాయి సిబ్బంది పేదలను పీల్చిపిప్పి చేస్తున్నా అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

నాణ్యతకు పాతర

మరుగుదొడ్ల నిర్మాణం నాణ్యత ప్రకారం జరగడం లేదు. పనులు జరుగుతుండగానే గోడలకు పగుళ్లు వస్తున్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వేగంగా లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని, అవసరమైతే ఒప్పంద పద్ధతిలోలైనా మరుగుదొడ్లు నిర్మించాలని అధికారులు తీసుకున్న నిర్ణయమే అక్రమాలకు కారణమవుతోంది. పనులు దక్కించుకున్న గత్తేదారులు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేస్తుండంతో ఇబ్బందులు తప్పడం లేదు. తురకపాలెం ఎస్సీ కాలనీలో పనులు చేస్తుండగా మరుగుదొడ్ల గోడలు పగిలిపోయాయి. వెంటనే వాటికి మరమ్మతులు చేసి పనులు పూర్తి చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇలాంటి నిర్మాణాలే జరిగినట్లు తెలుస్తోంది. మండలంలో సుమారు నాలుగువేల మరుగుదొడ్లు కట్టాల్సి ఉండగా.. మరో 300 మరుగుదొడ్ల నిర్మాణాలు మాత్రమే మిగిలి ఉన్నాయి.

అందినకాడికి దోచుకున్నారు..

లక్కవరంలో ఒప్పంద పద్ధతిలో నిర్మాణాలు చేసేందుకు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి అప్పగించారు. ఇదే అదునుగా భావించిన సదరు గుత్తేదారు అందినకాడికి దండుకున్నాడు. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న ఇరవై మందికి ఇప్పటికీ పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించలేదు. బాధితుల్లో కొందరు తమకు రావాల్సిన నగదు ఇవ్వాలంటూ


బిల్లులపై అధికారులను ప్రశ్నిస్తున్న లబ్ధిదారులు (పాతచిత్రం)


నిర్మాణ సమయంలోనే పగిలిన గోడ

ఒత్తిడి తీసుకురావడంతో గ్రామాన్ని విడిచి విశాఖపట్టం వెళ్ళినట్లు తెలిసింది. దీనిపై ఇటీవల నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో లబ్ధిదారులు ఎంపీడీవో, ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని విచారణ చేపడితే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

విచారించి చర్యలు తీసుకుంటాం

మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం. త్వరలోనే విచారణ జరిపించి వాస్తవాలు గుర్తిస్తాం. లబ్ధిదారులకు త్వరితగతిన రాయితీ నగదు అందేలా చర్యలు చేపడతాం.

– ఎం.రాజేష్‌బాబు, ఎంపీడీవో, తాళ్లూరు


వడ్లను తూకం వేస్తున్న సత్యనారాయణ

పంట దిగుబడి అంచనా

పెదఉల్లగల్లు(ముండ్లమూరు), న్యూస్‌టుడే: పెదఉల్లగల్లులో గురువారం వరిలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. గ్రామానికి చెందిన పి.అంజయ్య సాగుచేసిన వరి పంటలో 5.5 మీటర్లు పంటను కోసి నూర్పిడి చేశారు. అలా వచ్చిన వడ్లను మైక్రో ఇన్సూరెన్స్ డెవలప్‌మెంట్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ అధికారి సత్యనారాయణ తూకం వేసి ఎకరానికి 37 బస్తాల దిగుబడి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఈవో విష్ణువర్దన్ పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ఉమామహేశ్వరపురం(ముండ్లమూరు), న్యూస్‌టుడే: బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రగతిగ్రామీణ బ్యాంకు పని చేస్తుందని ముండ్లమూరుశాఖ మేనేజర్ ఉమామహేశ్వరరావు అన్నారు. ఉమామహేశ్వరపురం గ్రామంలో బ్యాంకు, నాబార్డు ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక అక్ష్యరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ రైతులకు పంట రుణాలు, బంగారు రుణాలు ఇస్తున్నామన్నారు. ఎలాంటి తనఖ లేకుండా రూ.2లక్షలు వరకు రుణం పొందే సదుపాయం ఉందని వివరించారు. కళాకారులు బ్యాంకు సేవలు, నాబార్డు సంస్థ చేస్తున్న కార్యక్రమాలపై కళాజాత నిర్వహించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ లోవరాజు, సిబ్బంది మూర్తి, గ్రామస్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు


క్రీడాకారులతో రమణారెడ్డి, తదితరులు

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

తాళ్లూరు, న్యూస్‌టుడే : స్థానిక సరస్వతి ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు క్రీడాకారులు జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని విద్యాసంస్థల అధినేత ఏవీ.రమణారెడ్డి తెలిపారు. గతనెల ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జాతీయస్థాయికి అర్హత సాధించారన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు పి.అనిల్‌కుమార్, వి.వంశీ, ఎం.ఉదయ్‌కుమార్, కె.దుర్గారావు, కె.అనిల్‌కుమార్ ఈనెల ఏడోతేదీ నుంచి గుజరాత్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న విద్యార్థులను గురువారం డీఈడీ కళాశాల ప్రధానాచార్యులు ముత్యాలయ్య, హెచ్ఎం వి.శ్రీరామమూర్తి అభినందించారు.

ఘనంగా రామయోగిస్వామి తిరునాళ్ల

కురిచేడు, న్యూస్‌టుడే: కురిచేడు మండలంలోని పొట్లపాడులో శ్రీ రామయోగి తిరునాళ్లను గురువారం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని పూలతో అలంకరించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయాన్నే ఆలయానికి వచ్చిన మహిళ భక్తులు పొంగళ్లు వండి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు రాత్రి వేళ స్వామి వారిని దర్శించుకున్నారు. కాకతీయ కమ్మవారి అన్నసత్రంలో భక్తులకు అన్నదానం చేశారు.


పొంగళ్లు వండుతున్న మహిళలు

తెల్లకాయ రాకుండా మిరపను కాపాడుకోవాలి


మిరపతోటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కురిచేడు, న్యూస్‌టుడే: మిరప పంటలో తెల్లకాయ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని దర్శి కృషి విజ్ఞాన్, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు జి.రమేష్, సహదేవ, జాహ్నవీలు తెలిపారు. గంగదొనకొండ గ్రామంలోని మిరప పంటను గురువారం వారు పరిశీలించారు. ప్రస్తుతం పంట కోత దశలో ఉన్నందున తెల్లకాయ సోకే ప్రమాదం ఉందన్నారు. దాన్ని నివారించడానికి క్యాల్షియం, నైట్రేడ్ మందును ఎకరాకు అరకిలో చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. జెమినీ వైరస్ కూడా అక్కడక్కడా ఉందని, నివారణకు ఒబేరాన్ ఎకరాకు 200 మిల్లీ లీటర్లు పిచికారీ చేయాలన్నారు. మంచుకు కొమ్మ ఎండు తెగుళ్లు వచ్చే అవకాశం ఉన్నందున ఎకరానికి 80 గ్రాముల నార్టీవో మందు వేయాలని పేర్కొన్నారు. పంటలకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా వెంటనే తమను సంప్రదించాలని కోరారు.

దర్శి

కూరగాయల ధరలు

దొండ కిలో రూ.20, పచ్చిమిర్చి-30, తోటకూర-8, గోంగూర-5, టమోట-5, క్యాబేజీ-30, దోస-35, దుంపలు-25, బీట్‌రూట్-60, బీన్స్-30, గోరుచిక్కుళ్లు-10, వంకాయలు-30, మునగకాయలు-120, కాకర-30, బెండ-30, బీర-30, పొట్ల-30, సొర-15.

దర్శిని అగ్రగామిగా తీర్చిదిద్దుతా

● మంత్రి శిద్దా రాఘవరావు

బొప్పిడివారిపాలెం(ముండ్లమూరు), న్యూస్‌టుడే: దర్శి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్రసాంకేతిక శాఖల మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. పసుపుగల్లులో సర్పంచి ఇందరూరి వెంకట నరసమ్మ అధ్యక్షత గురువారం నిర్వహించిన 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో రూ. 1800 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టిందని వివరించారు. నా సొంత నిధులతో నియోజకవర్గంలో 75 వాటర్ ప్లాంట్లు నిర్మించి ప్రజల దాహార్తి తీర్చానన్నారు. రాష్ట్ర పరిశీలకుడు ఆనందకుమార్‌ఝా మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహాలు మంజూరు చేశామన్నారు. ప్రత్యేకాధికారి బి.రవికుమార్ కుటుంబ, సమాజ వికాసం గురించి వివరించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని ఎంఈవో శ్రీనివాసరావు చదివి వినిపించారు. రాజ్యసభ సభ్యుడు సురేష్‌ప్రభు మంజూరు చేసిన 108 వాహనాన్ని ప్రారంభించారు. ఈదర గ్రామానికి చెందిన బాలమూర్తికి రైతు రథం ట్రాక్టరు, 90 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకట్రావు, జడ్పీటీసీ సభ్యుడు నాగరాజు, మండల ప్రత్యేకాధికారి మాలకొండారెడ్డి, ఎంపీడీవో వెంకటరెడ్డి, తహసీల్దార్ గంగాదర్‌రావు, ఏఈలు మధు, హనుమాన్‌బాబు, ఎం.వెంకటేశ్వర్లు, శివశంకరశ్రీనివాస్, ఐసీడీఎస్ సీడీపీవో ఫణి రాజకుమారి పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు, ఉపకార వేతనాల పంపిణీ

మన్నేపల్లి(తాళ్లూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేకున్నా కేవలం ప్రజా సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతోనే జన్మ భూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. మన్నేపల్లిలో గురువారం సాయంత్రం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. 2029 నాటికి దేశంలోకెల్లా ఆంధ్ర రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఎలాంటి సమస్యలున్నా కాల్‌సెంటరు 1100 నెంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. నియోజకవర్గ పరిశీలకుడు ఐకే.ఝా మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుందన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి బి.రవి మాట్లాడుతూ.. సమస్యలను త్వరిత గతిన పరిష్కరించడానికి కృషి చేస్తామని వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రాయితీపై కుట్టుమిషన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేష్‌బాబు, ఏఎంసీ ఛైర్మన్ సుబ్బారావు, ఎంపీపీ జి.మోషే, తహసిల్దార్ కేవీ.కృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైకాపా నాయకుల ధర్నా

మాధవరం(తాళ్లూరు), న్యూస్‌టుడే: గతంలో మూడుసార్లు అర్జీలు ఇచ్చినా సమస్యలు పరిష్కారం కానప్పుడు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎందుకని మాధవరంలో గురువారం వైకాపా నాయకులు ఆందోళనకు దిగారు. సభలోనే బైఠాయించి ధర్నా చేశారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు ఎందుకు మంజూరు చేయలేదంటూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్పీటీసీ సభ్యుడు వెంకటరెడ్డి, ఎంపీపీ జి.మోషే, మండల కోఆప్షన్ సభ్యుడు కాలేషావలి, సర్పంచి సుబ్బారెడ్డి ఆందోళనలో పాల్గొన్నారు. తహసిల్దార్ వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేక పోయింది. కాసేపటికి ఆందోళన చేసిన నాయకులు అక్కడినుంచి వెళ్లిపోవడంతో అధికారులు సభను యథావిధిగా నిర్వహించారు.

జన్మభూమితో సమస్యల పరిష్కారం

(రాజంపల్లి) దర్శి, న్యూస్‌టుడే: రాజంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యవసాయాధికారి సంఘమేశ్వరరెడ్డి అధ్యక్షతన గురువారం గ్రామ సభ నిర్వహించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు చేపట్టిన ర్యాలీని మాజీ ఎంపీపీ వెంకట్రామయ్య జెండా ఊపి ప్రారంభించారు. వీధుల్లో తిరిగి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మోడల్ ఆఫీసర్ అయ్యప్ప, వీఆర్‌వో నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఎన్‌ఆర్‌జీఎస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దర్శి, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి - మా ఊరు కార్యక్రమం అని తహసీల్దార్ సత్యనారాయణ అన్నారు. చందలూరులో నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. ప్రజలతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన 15 మందికి ఉపకార వేతనాలు, 17 మందికి రేషన్ కార్డులు అందజేశారు. వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అందరికీ రేషన్ కార్డులు

దొనకొండ, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు అందిస్తుందని ఎంపీపీ నాగులపాటి గాలెమ్మ అన్నారు. తెల్లబాడు, రామాపురం గ్రామాల్లో గురువారం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లబాడులో జరిగిన సభలో పాల్గొన్న ఎంపీపీ అర్హులకు రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనుమల్ల రాజేందర్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ రాజేష్ పాల్గొన్నారు.

బీకేపాడులో..

బొద్దికూరపాడు(తాళ్లూరు), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వెనుకవైపు ఎత్తుగా ఉన్న ప్రదేశంలో మట్టిని తవ్వి చదును చేశారు. క్రీడా మైదానంతోపాటు పాఠశాల పరిసరాల్లో చెత్తా,చెదారాన్ని తొలగించారు. సర్పంచి వెంకటకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు గోపాల్ రెడ్డి, వీఆర్వో నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు బండి శ్రీనివాసరావు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మన్నేపల్లిలో మాట్లాడుతున్న మంత్రి శిద్దా



సభకు హాజరైన ప్రజలు



ధర్నా చేస్తున్న వైకాపా నాయకులు

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

దర్శి	8008574091
ముండ్లమూరు	8008574939
తాళ్లూరు	8008574095
దొనకొండ	8008574094

గ్యాస్ సమాచారం

దర్శి: స్నేహ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఐవీఆర్ఎస్ ద్వారా ఈ నెల 4వ తేదీ వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు శుక్రవారం సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

తాళ్లూరు: స్థానిక శ్రీ మంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల నాలుగో తేదీ వరకూ నమోదు చేసుకున్న అన్ని గ్రామాల వినియోగదారులకు శుక్రవారం సిలిండర్లు అందజేస్తారు. **ముండ్లమూరు:** స్థానిక వైష్ణవి భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటలలోపు ఐవీఆర్ఎస్ ద్వారా నమోదు చేసుకున్న వినియోగదారులకు అదేరోజు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

తెరపై ఈనాడు

దర్శి: వెంకటేశ్వర (హలో), శివశంకర (ఎంసీఏ), శ్రీనివాస(టూ కంట్రీస్), భాస్కర (మళ్లి రావే).

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

దర్శి, న్యూస్‌టుడే: దర్శి పట్టణంలో నేడు ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శివప్రసాద్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల దృష్ట్యా సరఫరా నిలిపివేయాల్సి వస్తుందని చెప్పారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పలు ఆలయాల్లో గురువారం విశేష పూజలు నిర్వహించారు. కొత్తపాలెంలో ప్రసిద్ధిగాంచిన షిరిడీ సాయి బాబా ఆలయంలో వేకువ జామునే బాబాకు పంచామృతాభిషేకాలు చేసి, భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక అర్చనలు చేశారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు బాబా కీర్తనలు ఆలపిస్తూ భజనలు చేశారు. ధనుర్మాసన్నా పురస్కరించుకొని తాళ్లూరు శివారులోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణు గోపాలస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఆర్.వేణు, స్రవంతి దంపతులను మేళ,తాళాలతో ఆలయానికి తీసుకొచ్చి సంప్రదాయబద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలోనూ తెల్లవారుజామునుంచే ప్రత్యేక పూజలు చెశారు.



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

వృద్ధాశ్రమానికి బియ్యం వితరణ

గుంటిగంగ(తాళ్లూరు), న్యూస్‌టుడే: స్థానిక తేజ వృద్ధాశ్రమానికి గురువారం 25 కేజీల బియ్యం వితరణ చేశారు. తూర్పుగంగవరం గ్రామానికి చెందిన పాలూరి ఇంద్ర శ్రీనివాసరెడ్డి కుమార్తె రేషికారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బియ్యం బస్తాను అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు అంబటి వెంకటేశ్వరరెడ్డి, పలువురు వృద్ధులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు దుస్తుల పంపిణీ



పంపిణీ చేసిన దుస్తులతో విద్యార్థినులు

దర్శి, న్యూస్‌టుడే: శివరాజనగర్‌లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో గురువారం సిలోమ్ సంస్థ ద్వారా 50 మంది విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆ సంస్థ డైరెక్టర్ ఎస్.ప్రవీణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. గత నెలలో మండలంలో 1250 మంది నిరుపేద విద్యార్థులకు దుస్తులు అందజేశామన్నారు. రాజంపల్లి, చందలూరు గ్రామాల్లో స్వయం ఉపాధి హామీ పథకం కింద మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి దర్శి ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు వసతి సౌకర్యం కల్పించి అసరాగా నిలిచామని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కందుకూరు

పెరిగిన వేలం ఆదాయం

మొగిలిచర్ల(లింగసముద్రం): మొగిలిచర్ల దత్తాత్రేయస్వామి ఆలయం ఆవరణంలో కొబ్బరి చిప్పలు, కొబ్బరి కాయలు విక్రయించుకునేందుకు బహిరంగ వేలం పాట గురువారం నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. గత ఏడాది రూ.6.5 లక్షలకు పాట పాడగా ఈ ఏడాది రూ.7.10 లక్షలకు పెరిగింది. కార్యక్రమాన్ని మార్కాపురం దేవాదాయ శాఖాధికారి సత్యనారాయణ పర్యవేక్షించారు.

ఫిబ్రవరి 16లోపు దరఖాస్తుల స్వీకరణ

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: చుండి మోడల్ పాఠశాలలో 2018-2019 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఫిబ్రవరి 16వ తేదీలోపు పాఠశాలలో అందజేయాలని ప్రిన్సిపల్ ఉషశ్రీ తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫీజును ఈ నెల పదో తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీలోపు ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చున్నారు.

పూయని ఆశలు.. రైతుల్లో దిగాలు...



గత సంవత్సరం డిసెంబరు నాటికి అధికంగా వచ్చిన మామిడి పూత(పాత చిత్రం)

కందుకూరు, న్యూస్‌టుడే

ఫలరాజం మామిడి ఈ ఏడాదీ రైతులను నిరాశకే గురిచేసేలా ఉంది. కందుకూరు డివిజన్‌లోని చాలా చోట్ల తోటల్లో ఈ సంవత్సరం ఇంతవరకు పూత కనిపించడం లేదు. దీంతో కర్షకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం డిసెంబరు చివరి నాటికి డివిజన్‌లోని తోటలు పూతతో కళకళలాడాయి. ఈ ఏడాది మాత్రం ఇంకా ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధారణంగా డిసెంబరు చివరికి పూత పూచి ఉండాలి. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో ఇప్పటికే వరి పంట సాగుకు దూరమైన అన్నదాతలకు మిగిలిన మామిడి తోటల్లో కూడా పూత కనిపించకపోవడంతో దిగులు చెందుతున్నారు.

వర్షాభావ పరిస్థితుల కారణంగానే ఈ పరిస్థితి అని కొందరు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా.. మరి కొందరు మాత్రం గత సంవత్సరం లాగానే ఈ సారి కూడా అడపాదడపా భారీ వర్షాలు కురిశాయని.. అయినా ఎందుకు పూత పూయలేదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం తోటల్లో పూచిన పూతలను చూసి వ్యాపారులు ముందుగానే అధిక ధరలకు కొనుగోలు చేశారు. చివరికి ధరల్లేక కొనుగోలు చేసిన వారు నష్టపోయారు. ఒక్క గుడ్లూరు మండలంలోనే గత పంట కాలంలో సుమారు రూ.20 కోట్ల మేర తోటల కొనుగోలు దారులు నష్టపోయారు. పూత పూయకపోవడానికి అధిక మంచు కూడా ఓ కారణంగా చెబుతున్నారు. కానీ గతంలో మంచు ఎక్కువగా ఉన్నప్పటికీ పూత వచ్చిందని. శాస్త్రీయంగా పూత పూయకపోవడానికి కారణాలు మాత్రం రైతులకు తెలియజెప్పేవారు లేకపోయారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యాన శాఖ అధికారులు రైతుల అనుమానాలను నివృత్తి చేసి పూత వచ్చేందుకు సూచనలివ్వాలని రైతులు కోరుతున్నారు.

చలి ఉంటే పూత ఆలస్యం అవుతుంది...

గత సంవత్సరం పూత ముందుగా అధికంగా వచ్చింది. ఈ సారి జనవరి మధ్యలో కనిపించడానికి అవకాశం ఉంది. అధిక మంచు, చలి ఉండటం వలన పూత రావడం ఆలస్యం అవుతుంది. ప్రస్తుతం కొన్నితోటల్లో బుడిపెలు వచ్చి ఉన్నాయి. మంచు కారణంగా అవి విచ్చుకోవడం లేదు. జనవరిలో వచ్చే పూత నిలిచి మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంది.

- జెన్నమ్మ, ఉద్యాన శాఖ సంయుక్త సంచాలకురాలు

వేల ఎకరాల్లో అదే పరిస్థితి...

డివిజన్‌లో సుమారు ఆరు వేల ఎకరాల్లో మామిడి తోటలున్నాయి. గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లో ఎక్కువగా ఉన్న తోటల నుంచి ప్రతి సంవత్సరం సుమారు రూ.50 కోట్ల నుంచి రూ.వంద కోట్ల మేర దిగుబడులు వస్తుంటాయి. గత సంవత్సరం ధరల్లేక ఇబ్బందులు పడ్డ రైతులు ఈ సంవత్సరం అసలు కాపు కోసం పూత లేకపోవడంతో ఏం చేయాలో తోచని పరిస్థితి ఏర్పడింది.



మొగళ్లూరు వద్ద పూత రాని ఓ తోట

మరుగుదొడ్లను వినియోగించండి

భీమవరం(ఉలవపాడు), న్యూస్‌టుడే: మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అన్నారు. భీమవరంలో గురువారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత వల్ల కలిగే లాభాలు, చెత్త సంపద, కుటుంబ వికాసం, సమాజ వికాసం గురించి వివరించారు. సాధికార మిత్రల విధుల గురించి తెలిపారు. ఆర్డీవో మల్లికార్జున మాట్లాడుతూ.. ప్రభుత్వపరంగా అందుతున్న పథకాలు, రాయితీ పథకాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఉమ ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు చెంబు శవయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామసభ నిర్వహిస్తున్న సమయంలోనే ఎస్సీ కాలనీకి చెందిన సుబ్బులు అనే వృద్ధురాలు కళ్లు తిరిగి పడిపోయింది. దీంతో వైద్యబృందం చికిత్స అందించి ఆమెను ఇంటికి తరలించారు. సభలో సర్పంచి వెంకటమ్మ, మండల ప్రత్యేకాధికారి మహ్మద్ రఫీ, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో ప్రభాకరబాబు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



అన్నప్రాసన చేస్తున్న జేసీ నాగలక్ష్మి

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

శింగమనేనిపల్లె(వలేటివారిపాలెం), న్యూస్‌టుడే: పౌష్టికాహారంతోనే గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ బండారు మాధవి అన్నారు. శింగమనేనిపల్లె బీసీ కాలనీలో జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ మండల పర్యవేక్షకురాలు సైదాబీ ఆద్వర్యంలో సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోఆర్డీ చెంచమ్మ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ఐసీడీఎస్ ద్వారా అధిక పోషకాలు గల పదార్థాలను అందిస్తోందని, ప్రతి లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మావతి, నారాయణమ్మ, వెలుగు సీసీ నారాయణమ్మ, పలువురు మహిళలు పాల్గొన్నారు.



గర్భిణికి సీమంతం చేస్తున్న ఎంపీపీ మాధవి

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

ఉలవపాడు, న్యూస్‌టుడే: గ్రంథపాలకురాలిగా ఉద్యోగంలో చేరి 25 సంవత్సరాలు పూర్తిచేసిన సందర్భంగా కొత్తపట్నం గ్రంథపాలకురాలు కాళహస్తి సంపూర్ణమ్మ ఉలవపాడు గ్రంథాలయానికి వివిధ పుస్తకాలను బహూకరించినట్లు గ్రంథపాలకుడు కోటేశ్వరరావు తెలిపారు. సుమారు రూ.ఏడు వేల విలువైన 75 నవలలను ఆమె అందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమెను స్థానిక ఆర్యవైశ్య సంఘం మహిళలు పలువురు సత్కరించారు. పలు పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం కోశాధికారి ప్రసాదు, సింగరాయకొండ గ్రంథపాలకురాలు రోహిణి తదితరులు పాల్గొన్నారు.

లోయర్ ఉప్పుటేరు ఛానల్ మరమ్మతులకు ప్రతిపాదనలు

ఉలవపాడు, న్యూస్‌టుడే: లోయర్ ఉప్పుటేరు ఛానల్ మరమ్మతులకోసం ప్రతిపాదనలు తయారు చేసేందుకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జల వనరుల శాఖ అధికారులు గురువారం పరిశీలించారు. చిన్నపవని నుంచి రాజుపాలెం వరకు సుమారు 30 కిలో మీటర్ల పొడవున ఉన్న కట్టలపై చెట్ల తొలగింపు, కాలువ లోపల అంచుల చెక్కడం పనులకు ప్రతిపాదనలు తయారుచేస్తున్నట్లు ఏఈ వెంకటరమణ తెలిపారు. గుడ్లూరు మండలంలోని కొత్తపట్నం, ఉలవపాడు మండలంలోని బద్దిపూడి, భీమవరం, ఎల్.రాజుపాలెం, కె.రాజుపాలెంలోని చెరువులకు ఈ సప్లయ్ ఛానల్ ద్వారా నీరందుతుంది. కాలువ పూడిక చేరడంతో పాటు, అక్కడక్కడా కట్టలు ఎత్తు లేకపోవడం వల్ల కూడా చెరువుకు నీరు చేరడం లేదు.

మహ్మద్ సుభానీ గంధోత్సవం

లింగసముద్రం, న్యూస్‌టుడే: మహ్మద్ సుభానీ గంధోత్సవాన్ని లింగసముద్రంలో ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత గ్రామంలో గ్రంధాన్ని ఊరేగించి భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

రాళ్లపాడు ప్రాజెక్టు ఈఈగా విజయగోపాల్

లింగసముద్రం, న్యూస్‌టుడే: రాళ్లపాడు జలాశయం ఈఈగా పి.విజయ గోపాల్ గురువారం విధుల్లో చేరారు. ఈయన జమ్మలమడుగు నుంచి ఇక్కడికి వచ్చారు.

చంద్రన్న బీమా అందజేత

కొత్తపేట(లింగసముద్రం), న్యూస్‌టుడే: పెంట్రాల పంచాయతీలోని కొత్తపేట గ్రామానికి చెందిన జి.నరసింహం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో అతని కుటుంబానికి చెందిన అనూషకు తెదేపా మండల కార్యదర్శి పూరిమిట్ల గురునాథం చంద్రన్న బీమా కింద రూ.5 వేల చెక్కును గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన సురేష్ , బీమా మిత్రా జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న గురునాథం

సామాజిక తనిఖీ బృందంతో సమన్వయ సమావేశం

ఉలవపాడు, న్యూస్‌టుడే: సామాజిక తనికీ విభాగం బృందంతో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ అధికారులు గురువారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన పనులను సామాజిక తనిఖీ చేసేందుకు బృందం మూడు రోజుల కిందట మండలానికి చేరింది. మూడు రోజులపాటు రికార్డులు పరిశీలించారు. గ్రామాల్లోని పనులను పరిశీలించేందుకు శుక్రవారం నుంచి గ్రామాల్లో పర్యటిస్తారని ఏపీవో వెంకట సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నమ్మి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా దీక్ష

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోరుతూ పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఉలవపాడులోని పాత బస్టాండు సమీపంలో ఆ సంఘం నాయకులు గురువారం రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిల పక్షాన్ని దిల్లీ తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్ల వర్గీకరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ముత్తు మాదిగ, అధికార ప్రతినిధులు పున్నేపల్లి శ్రీకాంత్, నాని, సునీల్, మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

తూనుగుంట(లింగసముద్రం):దాతల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని తూనుగుంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.విజయకుమార్ అన్నారు. బడి రుణం తీర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామానికి చెందిన గల్లా నజరయ్య పాఠశాలకు గురువారం కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ఉపాధ్యాయులు దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

కందుకూరు: స్థానిక లక్ష్మీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల మూడో తేదీ వరకు నమోదు చేసుకున్న పట్టణంలోని వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

కందుకూరు

ప్రతి పేదవానికీ లబ్ధి చేకూర్చేలా పథకాలు


ముత్యాలపాడు: గ్రామ సభలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం


పోకూరు బస్టాండులో విద్యార్థుల మానవహారం


కందుకూరు: అన్నప్రాసన చేస్తున్న మండల ప్రత్యేకాధికారి రామచంద్రరావు


మాచవరంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

కందుకూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్రప్రదేశ్ రూపుదిద్దుకోవడానికి అందరం భాగస్వాములవుదామని వివేక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అబ్బూరి వెంకటేశ్వర్లు అన్నారు. 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా ఆ కళాశాల విద్యార్థులు గురువారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

మాచవరం, మోపాడు(కందుకూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతి పేదవానికీ లబ్ధి చేకూరేలా పథకాలను అమలుచేస్తోందని జడ్పీటీసీ సభ్యుడు కె.శ్రీకాంత్ అన్నారు. మండలంలోని మోపాడులో నిర్వహించిన 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో ఆయన గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వృద్ధునికి పింఛన్ అందాలనే ఉద్దేశంతో అర్హులు ఎంతమంది ఉన్నా సరే మంజూరు చేస్తామని చంద్రబాబు ముందుకొచ్చారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జి.అనూరాధ, ఎంపీడీవో జి.హనుమంతరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

- మాచవరంలో తహసీల్దార్ నాగభూషణం అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మైనింగ్ ఏడి డా.రామచంద్రరావు పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. చంద్రన్న కానుకలు, పింఛన్లు, పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ అంజలీదేవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోకూరు(వలేటివారిపాలెం), న్యూస్‌టుడే: అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి గ్రామసభలను ఏర్పాటు చేసిందని మండల జన్మభూమి కమిటీ సభ్యుడు ఘట్టమనేని సుబ్బారావు అన్నారు. సర్పంచి ఘట్టమనేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక రామాలయ మండపంలో 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామంతోనే అభివృద్ధి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ పథకంలో మరుగుదొడ్డి నిర్మించడమే ఓడీఎఫ్ కాదని.. వాటిని ప్రజలు వినియోగించినప్పుడే లక్ష్యం నెరవేరుతుందన్నారు. పలు శాఖలు అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు వివరించారు. రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు, ఉపకార వేతనాలు వంటి వాటిని లబ్ధిదారులకు అందజేశారు. ఉన్నత పాఠశాలలో పలు రకాల ఆటల పోటీలను నిర్వహించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి బస్టాండులో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు ఘట్టమనేని వీరమ్మ, ఎంపీడీవో విజయశేఖర్, పోకూరు, పోలినేనిపాలెం ఎంపీటీసీ సభ్యులు ఎస్తేరమ్మ, మాదాల లక్ష్మీనరసింహం, ఏపీఎం లాజర్, ఏఈ శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ప్రసాదరావు, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

శింగమనేనిపల్లె(వలేటివారిపాలెం), న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటోన్న అనేక సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకునే మంచి వేదిక 'జన్మభూమి- మా ఊరు' గ్రామ సభ అని ఎంపీపీ బండారు మాధవి అన్నారు. శింగమనేనిపల్లె బీసీ కాలనీలో సర్పంచి గరికపాటి సురేంద్రమోహన చౌదరి ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేలా అధికారులు పథకాల సమాచారాన్ని వివరిస్తున్నారని అన్నారు. అనంతరం రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకలు, ఉపకార వేతనాలు వంటి వాటిని లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ చెంచమ్మ, ఏపీవో సమీర్‌బాషా, ఏఈ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సైదాబీ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుడ్లూరు, న్యూస్‌టుడే: జన్మభూమి రుణం తీర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని ఉన్నత పాఠశాల హెచ్ఎం కమల్ కుమార్ అన్నారు. 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా గుడ్లూరు ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలను గురువారం నిర్వహించారు. విద్యార్థులు కదులుదాం.. రండి.. మనం జన్మభూమికి అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతంర బస్టాండు కూడలిలో మానవహారం ఏర్పాటుచేసి జన్మభూమి విశిష్టతను తెలిపేలా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషగిరిరావు, వెంకటేశ్వర్లు, ప్రసాదరావు, జీవన్‌బాబు, పద్మావతి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పూరేటిపల్లి, దారకానిపాడు(గుడ్లూరు).న్యూస్‌టుడే: మండలంలో 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమం పూరేటిపల్లి, దారకానిపాడులో గురువారం సందడిగా సాగింది. ముగ్గుల పోటీలు, సీమంతాలు, అన్నప్రాసన, ఉపకార వేతనాల పంపిణీ, చంద్రన్న బీమా పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. పూరేటిపల్లిలో చంద్రన్న బీమా రూ.2.30 లక్షల చెక్కును సర్పంచి తేజస్వి అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకఅధికారి నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ ఇందిరాదేవి, సర్పంచి బసవయ్య, నీటి సంఘం అధ్యక్షులు యు.సుబ్బారావు, ఏఈలు సుబ్బారావు, జయరావు, రమేష్, మనోహర్, ఏవో గీతాప్రకాష్, ఏపీఎం కృష్ణారావు, ఏపీవో వాక్యవతి, ఎంపీఈవో వెంకట్రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మేదరమెట్లపాలెం(లింగసముద్రం), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ఆశయమని మండల ప్రత్యేకాధికారి కె.ఎన్.రమేష్ అన్నారు. మేదరమెట్లపాలెం, ముత్యాలపాడు గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు గ్రామ సభలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేదరమెట్లపాలెంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన అధికారులు పరిశీలించి పరిష్కారానికి రెండు బోర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ముత్యాలపాడులో శ్మశాన సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు ఉప తహసీల్దార్‌తో వాగ్వాదానికి దిగారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వారికి వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సత్తార్, పద్మావతి, సుబ్బుల నాయుడు, మాజీ సర్పంచి బి.శ్రీనివాసులు, చెంచయ్య, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు: ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు


గుడ్లూరు బస్టాండు కూడలిలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు


శింగమనేనిపల్లె: జాతీయ గీతం ఆలపిస్తున్న విద్యార్థులు


దారకానిపాడు: సీమంతం కార్యక్రమంలో ప్రత్యేకాధికారి నాగరాజు

మొక్కుబడిగా కాదు.. బాధ్యతగా నిర్వహించాలి

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా బాధ్యతగా నిర్వహించాలని ఎమ్మెల్యే పోతుల రామారావు సూచించారు. ఆర్డీవో మల్లికార్జున ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి అధికారుల సమీక్షా సమావేశం గురువారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోతుల రామారావు పాల్గొని మాట్లాడారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు అనేక పథకాల ద్వారా సహాయం అందిస్తున్నారన్నారు. అనంతరం ఆర్డీవో మల్లికార్జున మాట్లాడుతూ.. అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. అధికారులందరూ జన్మభూమిలో పాల్గొని ఆయా శాఖల అభివృద్ధి పథకాలను గ్రామాల్లో వివరించాలన్నారు. కార్యక్రమంలో అయిదు మండలాల అధికారులు పాల్గొన్నారు.


హాజరైన అయిదు మండలాలకు చెందిన అధికారులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోతుల రామారావు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

రెవెన్యూ కాలనీ(కందుకూరు), న్యూస్‌టుడే: పట్టణంలోని రెవెన్యూ కాలనీ, ప్రకాశం కాలనీల్లో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ మధుబాబు గురువారం తెలిపారు. కవర్డ్ కండక్టర్ తీగలను బిగిస్తున్నందు వలన ఈ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెదపవని(లింగసముద్రం): మరుగుదొడ్లు నిర్మించుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెదపవని గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ పరంజ్యోతి అన్నారు. కళాశాల నుంచి పెదపవని గ్రామంలోని బస్టాండ్ వరకు స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై గురువారం విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలను శుభ్రం ఉంచుకోవడం వల్ల ప్రాణాంతకమైన వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రతతోపాటు గ్రామాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.


గురుకుల పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయనుల ర్యాలీ

జన్మభూమి అధికారులకు గాయాలు

దారకానిపాడు(గుడ్లూరు), : మండలంలోని దారకానిపాడు అడ్డరోడ్డు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రమేష్, జల వనరుల శాఖ జేఈ మనోహర్‌లకు గాయాలయ్యాయి. పూరేటిపల్లిలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో గురువారం పాల్గొని దారకానిపాడుకు వారు వస్తున్నారు. గుడ్లూరు రహదారి మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న పంట కాలువలోకి దూసుకుపోయింది. దీంతో ఇద్దరు నీటిలో పడిపోవడంతో స్వల్ప గాయాలయ్యాయి.

కలాం కళాశాల ఛాత్రోపాధ్యాయుల రక్తదానం

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి కలాం డీఎడ్ కళాశాలలో ఛాత్రోపాధ్యాయులు అబ్దుల్ కలాం హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆ కళాశాల డైరెక్టర్ సయ్యద్‌సుభాని మాట్లాడుతూ.. రక్తదానం చేయడం వల్ల ప్రాణాలు కాపాడిన వాళ్లమవుతామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు స్థల పరిశీలన

పామూరు, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, కనిగిరి మాజీ శాసన సభ్యుడు ఇరిగినేని తిరపతినాయుడుల విగ్రహాల ఏర్పాటుకు జాతీయ రహదారి దగ్గర ఎమ్మెల్యే కదిరి బాబూరావు గురువారం స్థలాన్ని పరిశీలించారు. ఫిబ్రవరి 12న ఇరిగినేని ప్రథమ వర్థంతి నాటికి విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఏఎంసీ ఛైర్మన్ దారపనని చంద్రశేఖర్ విజ్ఞప్తి మేరకు స్థలం పరిశీలించామని చెప్పారు.


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

విద్యార్థుల అవగాహన ర్యాలీ

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని గ్రామాల్లో నిరంతర చర్యగా నిర్వహించాలని హెచ్ఎంపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవీ.సురేష్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని హనుమంతునిపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వచ్ఛ భారత్ అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మరుగుదొడ్లు శుభ్రం చేసి చెత్తను తొలగించారు. గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు పాటించాలని, ఇంటింటికీ మరుగుదొడ్డి ఏర్పాటు చేసుకోవాలని, నీటి నిల్వకు గుంతలు తీసి బోర్ల వద్ద రీఛార్జి చేయాలని విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు చీకటి వెంకటసుబ్బయ్య, బొప్పరాజు సుబ్బారావు, నాగయ్య, సుబ్రహ్మణ్యం, గౌస్‌బాషా, వ్యాయామ ఉపాధ్యాయులు అరుణ, గౌస్, నాలి వెంకటేశ్వర్లు, రెహెనాబేగం, ఆదిలక్ష్మమ్మ, భాగ్యరేఖ, రామయ్య, సీఆర్పీ పవిత్రకుమారి తదితరులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై చైతన్యం తేవాలి

పీసీపల్లి, న్యూస్‌టుడే: మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజల్లో చైతన్యం తేవాలని నియోజకవర్గ పరిశీలకుడు వి.రాములు తెలిపారు. మండలంలోని మురుగమ్మి, నేరేడుపల్లి గ్రామ పంచాయతీల్లో 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరని అని తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.వేణుగోపాల్ మాట్లాడుతూ.. బహిరంగ మల విసర్జన వల్ల అనేక వ్యాధులు వస్తాయని, కావున ప్రతీ ఒక్కరు ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, తహసీల్దార్ మౌలాసాహెబ్, వ్యవసాయాధికారి సుచేంద్రప్రసాద్, పశుసంవర్థక శాఖ అధికారి నరేందర్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉప్పలపాడులో 'చెంబుకు శవయాత్ర'

ఉప్పలపాడు(సి.ఎస్.పురం) : మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రతి ఇంట్లో తప్పక వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకుని తప్పక ఉపయోగించాలని ఎంపీడీవో కె.శ్రీనివాసులు, ఎంఈవో జె.ప్రసాదరావు తెలిపారు. మండలంలోని ఉప్పలపాడులో 'జన్మభూమి - మా ఊరు' గ్రామసభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధికారులు చెంబుకు శవయాత్ర నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు వంద శాతం మరుగుదొడ్డు నిర్మించుకోవాలన్నారు. బహిరంగ మల మూత్ర విసర్జను నివారించి మరుగుదొడ్లను ఉపయోగిస్తే చాలా వరకు వ్యాధులు దరి చేరవని సూచించారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ పి.వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణ సంస్థ ఏఈఈ పి.రామనాథం, ఏపీవో జి.రాంబాబు, ఉప్పలపాడు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.శివప్రసాద చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.


చెంబుకు శవయాత్ర చేస్తున్న విద్యార్థులు

ప్రగతి మిత్రులొచ్చారు...

- ప్రజలు.. ప్రభుత్వానికి మధ్య వారధులు
- ప్రతి ముప్పై అయిదు కుటుంబాలకు ఒకరు
- నియోజకవర్గంలో 2816 మంది నియామకం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే

ఇప్పటి వరకు రైతు, ఆరోగ్య, గోపాలమిత్రలు వచ్చారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు ఏ విధంగా సాధించవచ్చో రైతు మిత్రలు అవగాహన కల్పిస్తున్నారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం ఏ ఏ రకాల వ్యాధులకు ఏ విధంగా వైద్య చికిత్సలు పొందవచ్చో ఆరోగ్యమిత్రలు వివరిస్తున్నారు. పశువులకు మెరుగైన వైద్యం అందించే దిశగా గోపాలమిత్రలు పనిచేస్తున్నారు. ప్రభుత్వం వెలుగు ఆధ్వర్యంలో కొత్తగా ప్రతి 35 కుటుంబాలకు ఒక్కో సాధికార మిత్రను నియమించింది. 8వ తరగతి చదివి ఉండాలి. ఏ విధమైన ప్రతిఫలం ఆశించకుండా సేవాభావం కలిగి ఉండాలి.

విధుల నిర్వహణ ఇలా...

ప్రతి సాధికార మిత్రకు 35 కుటుంబాలను కేటాయిస్తారు. వీరికి సంబంధించిన అన్ని విషయాలు ఈ మిత్రలు తెలుసుకోవాల్సి ఉంది. ప్రభుత్వం అర్హులైన పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సంబంధిత కుటుంబాలకు చేరుతున్నాయో.. లేదో చూడాల్సిన బాధ్యత వీరిపై ఉంది. ప్రభుత్వ పథకాల వినియోగం ఎలా ఉందో కూడా తెలుసుకోవాల్సి ఉంది. ఎప్పటికప్పుడు అధికారులకు నివేదించాల్సి ఉంటుంది. ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వీరు వారధిలా పని చేస్తారు. ఈ విధంగా


సాధికార మిత్రలకు శిక్షణ ఇస్తున్న వెలుగు అధికారులు

పనిచేసిన వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి గౌరవ వేతనాలు, భత్యాలుండవు. కేవలం వీరు సేవా భావంతో పనిచేయాల్సి ఉంటుంది.

40 శాఖలు.. ప్రభుత్వ పథకాలు...

నియోజకవర్గంలోని సి.ఎస్.పురం, పామూరు, వెలిగండ్ల, కనిగిరి, పీసీపల్లి, హనుమంతునిపాడు మండలాల్లో ఆయా మండలాలకు సంబంధించిన సాధికార మిత్రలకు ఒక్కో మండలంలో మూడు నుంచి నాలుగు రోజుల పాటు ఇటీవల వెలుగు అధికారులు శిక్షణ ఇచ్చారు. మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం నిర్దేశించిన 40 శాఖలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభల్లో పాల్గొనాలని సాధికార మిత్రలకు అధికారులు సూచించారు.

- కనిగిరి నియోజకవర్గ జనాభా: 3,94,240
- మొత్తం కుటుంబాలు: 98,560
- సాధికార మిత్రలు: 2816
- సాధికారమిత్రకు కేటాయించే కుటుంబాలు: 35

మండలం	సాధికార మిత్రల సంఖ్య
సి.ఎస్.పురం	406
పామూరు	575
వెలిగండ్ల	320
కనిగిరి	550
పీసీపల్లి	350
హనుమంతునిపాడు	315
కనిగిరి నగర పంచాయతీ	300
మొత్తం సాధికార మిత్రల సంఖ్య	2816

ఎంతో ప్రయోజనం...

- ఆర్.చిన్నయ్య, వెలుగు ఏపీఎం



మండలంలో ఉన్న కుటుంబాల సంఖ్యను అనుసరించి సి.ఎస్.పురం మండలంలో 406 మంది సాధికార మిత్రలను నియమించాం. మండలంలో మొత్తం 14210 కుటుంబాలున్నాయి. సాధికారమిత్రల వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. వీరు అందించే నివేదిక ప్రకారం వారి పరిధిలో ఉన్న 35 కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందుతాయి. వీరికి ప్రభుత్వం సూచించిన విధంగా అన్ని అంశాలపై శిక్షణ తరగతులు కూడా పూర్తిచేశాం.

క్రీడలతో మానసిక ఉల్లాసం

పామూరు, న్యూస్‌టుడే: శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే కదిరి బాబూరావు పేర్కొన్నారు. కదిరి యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకుని గతంలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే కదిరి బాబురావు గురువారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సన్మార్గంలో పయనించడానికి, మత సామరస్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం క్రికెట్‌లో మొదటి బహుమతి సాధించిన పామూరు బుల్స్ వారియర్స్‌కు రూ.25000ను ఆయన అందజేశారు. ద్వితీయ బహుమతి పొందిన సీఎస్‌పురం ఏఎస్ఎల్ఎం జట్టుకు పామూరు పట్టణ యూత్ అధ్యక్షుడు గుత్తి మాధవ రూ.15000ను, తృతీయ బహుమతి సాధించిన పామూరు సైలెంట్ కిల్లర్స్‌కు రూ.10000ను అందజేశారు. తొలుత ఎమ్మెల్యే కదిరి కొద్దిసేపు క్రికెటు ఆడి యువతలో ఉత్తేజం నింపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచి డీవీ.మనోహర్, తెదేపా మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు హరిబాబు, మోపాడు ప్రాజెక్టు ఛైర్మన్ ప్రభాకర్ చౌదరి, వీరభోజయ్య చారి, ఖాజారంతుల్లా, మౌలాలి, ఆర్ఆర్ రఫి, నిర్వాహకులు రజాక్ తదితరులు పాల్గొన్నారు.


క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే కదిరి బాబూరావు

విద్యార్థులకు ఖోఖో పోటీలు

అంబవరం(సి.ఎస్.పురం), న్యూస్‌టుడే: మండలంలోని అంబవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు పీఈటీ పి.సాయి గురువారం ఖోఖో పోటీలను నిర్వహించారు. పాఠశాల క్రీడా మైదానంలో విద్యార్థులకు వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయని పి.నాగలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.


గర్భిణులకు సీమంతాలు చేస్తున్న అధికారులు

గర్భిణులకు సామూహిక సీమంతాలు

డీజీపేట(సి.ఎస్.పురం), న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పలపాడు, డీజీపేట గ్రామాల్లో గర్భిణులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఉప్పలపాడు ఎంపీటీసీ సభ్యురాలు బొర్రాజు వెంకటరత్తమ్మ సహకారంతో 15 మందికి, డీజీపేట సర్పంచి గోదాసు బాలసుబ్బమ్మ సహకారంతో 12 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. వెంకటరత్తమ్మ 15 మంది గర్భిణులకు ఉచితంగా పేట్లు అందజేశారు. డీజీపేట జన్మభూమి గ్రామసభలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక ఆహార పదార్థాలను చక్కగా రుచికరంగా తయారు చేసి ప్రదర్శనలో ఉంచారు. కార్యక్రమంలో ఎంపీపీ టి.పెదఅల్లూరయ్య, జడ్పీటీసీ సభ్యుడు ఎం.డేవిడ్, మండల ప్రత్యేకాధికారి సీహెచ్.చెంచురామయ్య, తహసీల్దార్ వి.పుల్లారావు, ఎంపీడీవో కె.శ్రీనివాసులు, ఎంఈవో జె.ప్రసాదరావు, ఐసీడీఎస్ పర్యవేక్షకులు షకీలాబేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పామూరులో 'స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్' ప్రదర్శన

పామూరు, న్యూస్‌టుడే: మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇబ్బంది పడటమే కాకుండా అనేక వ్యాధుల బారిన పడతారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రంగపుల్లయ్య పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐవో మనోహర్‌బాబు ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఒమీగా జూనియర్ కళాశాల, ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల ఆవశ్యకతపై గురువారం అగాహన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అధ్యాపకులు, విద్యార్థుల ప్రదర్శన

కూరగాయల ధరలు

టమాటా-10, మిర్చి-20, దొండ-24, బెండ-30, బంగాళదుంప-25, దోస-10, వంగ-25, క్యారెట్-40, గోరుచిక్కుడు-30, కాకర-50, చిక్కుళ్లు-60, చామదుంప-25

కనిగిరి



11 నుంచి మెగా క్రికెట్ పోటీలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సి.ఎస్.పురంలో ఈ నెల 11వ తేదీ నుంచి కె.శ్రీధర్ రాయల్ స్మారక క్రికెట్ పోటీలు కె.ఎస్.రాయల్ యూత్ ఆధ్వర్యంలో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల స్థాయిలో నిర్వహించే ఈ మెగా క్రికెట్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ.25,000, రూ.15,000, రూ.10,116 అందించనున్నట్లు వివరించారు. ఈ పోటీలను ఎమ్మెల్యే కదిరి బాబూరావు ప్రారంభిస్తారని తెలిపారు.

తెరపై ఈనాడు

కనిగిరి: సుదర్శన్‌– 2 కంట్రీస్, శ్రీనివాస– ఎంసీఎ(మిడిల్ క్లాస్ అబ్బాయి), పామూరు: శేషమహల్: ఎంసీఎ(మిడిల్ క్లాస్ అబ్బాయి), కేబీ సినీమ్యాక్స్: ఒక్క క్షణం

ప్రతి ఒక్కరికీ పథకం.. పారదర్శకంగా పని విధానం...

❑ అర్హులందరికీ లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కృషి ❑ 'జన్మభూమి- మా ఊరు' సభల్లో ప్రజాప్రతినిధులు

బలిజపాలెం(పామూరు), న్యూస్‌టుడే: పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కదిరి బాబూరావు పేర్కొన్నారు. మండలంలోని బలిజపాలెం, కోడిగుంపల గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి -మా ఊరు గ్రామ సభలకు ఎమ్మెల్యే కదిరి బాబూరావు హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందన్నారు. రైతులకు రైతు రథాలు, అర్హులకు పెట్టుబడి రాయితీలు, పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తొలుసూరి రమేష్, పామూరు ఎంపీటీసీ సభ్యులు హరిబాబు, మోపాడు ప్రాజెక్టు ఛైర్మన్ ప్రభాకర్ చౌదరి, మండల ప్రత్యేక అధికారి చల్లా సుబ్బరాయుడు, ఎంపీడీవో నాగభూషణరావు, తహసీల్దార్ గోగు వెంకటేశ్వర్లు, సీడీపీవో లక్ష్మీప్రసన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

◗ సీసీ రహదారులకు భూమి పూజ...: మండలంలోని కోడిగుంపలలో ప్రత్యేక అభివృద్ధి నిధులు, ఉపాధి హామీ నిధులు రూ.13 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రహదారులను ఎమ్మెల్యే కదిరి బాబూరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో సీసీ రహదారులు నిర్మించేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు హరిబాబు, తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తొలుసూరి రమేష్, ప్రభాకర్ చౌదరి, దయిండే తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పేదలకు వరమని తెదేపా మండల అధ్యక్షుడు శ్యామలా కాశిరెడ్డి అన్నారు. మండలంలోని వెదుళ్లచెరువు, రాళ్లపల్లి గ్రామాల్లో 'జన్మభూమి -మా ఊరు' కార్యక్రమాన్ని తహసీల్దార్ చంద్రావతి, ఎంపీడీవో యజ్ఞేశ్వరరావు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెలుగు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు రూ. 45,600 మంజూరైనట్లు తెలిపారు. చంద్రన్న బీమా కింద మండలంలోని 21 పంచాయతీల్లో 552 మంది లబ్ధి పొందారన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికీ పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. రాళ్లపల్లిలో మరుగుదొడ్ల నిధులు మంజూరు కాలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణులకు ఐసీడీఎస్ అధ్వర్యంలో సీమంతాలు చేశారు. అనంతరం గ్రామాల్లో మానవహారం నిర్వహించారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గవదగట్ల మాలకొండయ్య, మండల ఉపాధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి రుణ ఉపశమన పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కడియం శ్రీరాములు, యంపీసీలు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం 'జన్మభూమి - మా ఊరు' గ్రామసభలను అమలు చేస్తోందని ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. ప్రజలు సభల్లో పాల్గొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ జి.సావిత్రీదేవి, ఎంపీడీవో కేఎస్. మల్లికార్జునరావులు కోరారు. మండలంలోని ముప్పాళ్లపాడు, వీరరాంపురం గ్రామాల్లో గురువారం నిర్వహించిన గ్రామసభల్లో వారు పాల్గొన్నారు. ముప్పాళ్లపాడులో 8 మంది లబ్ధిదారులకు, వీరరాంపురంలో 8 మందికి కొత్తగా రేషన్‌కార్డులు మంజూరవగా పంపిణీ చేశారు. ముప్పాళ్లపాడులో మంచినీటి సమస్య, పక్కా గృహాలు, మరుగుదొడ్డి బిల్లులు వంటి వాటిపై ప్రజలు ఫిర్యాదు చేశారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు పిచ్చిరెడ్డి, వెంకట నారాయణతో పాటు ఎంపీటీసీ సభ్యురాలు వసుంధరమ్మ, ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఉప తహసీల్దార్ జగదీశ్వరరావు, వైద్యాధికారులు ప్రతాపరెడ్డి, ఆర్.రమేష్‌తో పాటు ఎంపీపీ గాయం బలరామిరడ్డి, జన్మభూమి కమిటీల సభ్యులు డి.రఘునాథకాశిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, ఎస్.తిరుపతిరెడ్డి, కోడిపిల్ల ఆంజనేయులు, కందుల వెంకట సుబ్బయ్య, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, గాయం రామిరెడ్డి, బ్రహ్మాంగౌడ్, శ్యామల వెంకటేశ్వర్లు, నాలి వెంకటేశ్వర్లుతో పాటు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

డీజీపేట(సి.ఎస్.పురం), న్యూస్‌టుడే: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందని ఎంపీపీ టి.పెదఅల్లూరయ్య, జడ్పీటీసీ సభ్యుడు ఎం.డేవిడ్ తెలిపారు. మండలంలోని డీజీపేట, ఉప్పలపాడు గ్రామాల్లో 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభలను గురువారం నిర్వహించారు. అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, రాయితీ రుణాలు, రుణమాఫీ, పండుగలకు ఉచిత చంద్రన్న కానుకలు తదితర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందుతోందన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. విద్యార్థినులు, యువతులు ముగ్గులు వేశారు. డీజీపేట, ఉప్పలపాడు పాఠశాలల విద్యార్థులు, అధికారులు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో డీజీపేట, ఉప్పలపాడు ఎంపీటీసీ సభ్యులు ఎం.గురవయ్య, బి.వెంకటరత్తమ్మ, డీజీపేట సర్పంచి జి.బాలసుబ్బమ్మ, మండల ప్రత్యేకాధికారి సీహెచ్.చెంచురామయ్య, తహసీల్దార్ వి.పుల్లారావు, ఎంపీడీవో కె.శ్రీనివాసులు, ఎంఈవో జె.ప్రసాదరావు, ప్రభుత్వ వైద్యాధికారి మహబూబ్‌వలి, అరివేముల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి జి.ఏడుకొండలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.


కోడిగుంపల: సీసీ రహదారిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కదిరి బాబూరావు


వీరరామపురం: చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేస్తున్న దృశ్యం


డీజీపేట: ఉపకార వేతనాల నగదు అందిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు


డీజీపేటలో ప్రదర్శన నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు


వెదుళ్లచెరువులో చిన్నారులు, అధికారుల ప్రదర్శన

'పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం'

పామూరు, న్యూస్‌టుడే: పేద, ధనిక వర్గాల్లో తేడా ఉన్నంత కాలం ప్రపంచంలో కమ్యూనిజానికి అంతం లేదని.. అజయమైనదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వెంకయ్య అన్నారు. స్థానిక మణిహర్ష ఫంక్షన్ హాల్‌లో సీపీఐ కనిగిరి నియోజకవర్గ ద్వితీయ మహాసభలు రామారావు, పుల్లమ్మ, లక్ష్మీరెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబుల పాలనలో అవినీతి, అక్రమాలు పెరిగాయన్నారు. దళిత, మైనార్టీలపై మతోన్మాద దాడులు ఎక్కువయ్యాయన్నారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని కొంత మంది వక్రీకరించి మాట్లాడటం వారి మూర్ఖత్వం అన్నారు. దేశంలోని కేరళ, త్రిపుర వంటి కమ్యూనిస్టుల పాలనలో ఉన్న రాష్ట్రాలను అభివృద్ధిని చూసి ఓర్చుకోలేని నరేంద్రమోదీ ప్రభుత్వం అరాచకాలు సృష్టించి కూల్చడానికి కుట్రలు చేస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాడని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును ఎన్నుకున్న ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నేత అభివృద్ధి చేయాల్సిన చంద్రబాబునాయుడు తమ కేసుల నుంచి బయటపడేందుకు నరేంద్రమోదీని ప్రసన్నం చేసుకునే పనిలో పోటీ పడుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అరుణ, సహాయ కార్యదర్శి ఎంఎల్.నారాయణ, మౌలాలి, రవీంద్రబాబు, నాయబ్ రసూల్, యాసిన్, పెదమస్తాన్, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వెంకయ్య

కాంగ్రెస్ మహా పాదయాత్ర గోడపత్రం ఆవిష్కరణ

కనిగిరి, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్ట్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఈ నెల 7వ తేదీ నుంచి చేపడుతున్న మహా పాదయాత్ర గోడపత్రాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ బాధ్యుడు పాశం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ పేరుతో అధికార పార్టీ దోచుకుంటుందే తప్ప నిర్మాణం ముందుకు సాగటం లేదన్నారు. అందుకే కాంగ్రెస్ నాయకులు చేపట్టిన ఈ మహా పాదయాత్ర ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయి, తిరుపతిరెడ్డి, మంగయ్య, రమణ యాదవ్, నవకుమార్ తదితరులు పాల్గొన్నారు.


గోడపత్రాన్ని విడుదల చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉపాధి కూలీలకు జాబ్ కార్డుల పంపిణీ

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: ఉపాధి కూలీలకు పారదర్శకంగా వేతనాలు అందాలంటే ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన నూతన జాబ్‌కార్డు ప్రామాణికంగా నిలుస్తుందని ఉపాధి ఏపీవో గురువరకుమార్ అన్నారు. మండలంలోని హనుమంతునిపాడు పంచాయతీలో 232 మంది కూలీలకు కొత్తగా విడుదలైన జాబ్ కార్డులను గురువారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పంపిణీ చేశారు. అనంతరం ఆయన కూలీలకు సూచనలిచ్చారు. మండలంలో మొత్తం 4,396 మంది కూలీలకు జాబ్‌కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విడుదల చేసిన జాబ్‌కార్డు పండ్లతోటల పెంపకం, మరుగుదొడ్లు, ఇళ్ల నిర్మాణాలు, నాడెప్ తొట్ల నిర్మాణాలు, పంట కుంటలు తీసుకునేందుకు, బోర్లు వేయించుకునేందుకు ఉపయోగ పడుతుందన్నారు. జాబ్‌కార్డు అవసరాలు పెరిగే నేపథ్యంలో ప్రభుత్వం కొత్త విధానంతో ఈ కార్డులను విడుదల చేసిందన్నారు. జాబ్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో క్షేత్ర, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.


హెచ్‌ఎంపాడులో ఉపాధి కూలీలకు జాబ్ కార్డులు పంపిణీ చేస్తున్న సిబ్బంది



చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న జేసీ నాగలక్ష్మి, అధికారులు, నాయకులు

కొండపి



రేషను కార్డులు అందజేస్తున్న జడ్పీ వైస్ ఛైర్మన్, అధికారులు

సంక్షేమాభివృద్ధికే పథకాలు

▶ జన్మభూమి సభలో జేసీ నాగలక్ష్మి

చోడవరం(కొండపి), న్యూస్‌టుడే: ప్రభుత్వం వివిధ రకాల పథకాల ద్వారా ప్రజలకు ఆసరాగా నిలుస్తోందని జేసీ నాగలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని చోడవరంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మూడు సంవత్సరాలుగా ప్రభుతం చేపడుతున్న అభివృద్ధి పథకాలు వివరించారు. పేదలకు పింఛన్లు ఆరోగ్య భద్రత, విద్య, వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధి, మహిళలకు చేయూత ఇలా వివిధ అంశాలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఆమె ఈ-పాస్ పుస్తకాలు, నూతన రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో సీడీపీవో కె.కృష్ణకుమారి, డీఎల్‌పీవో భాస్కర్ రెడ్డి, ఎంపీపీ డి.రత్తమ్మ, వైస్ ఎంపీపీ ఆర్.మధుసూదన్‌రావు, తహసీల్దారు శ్రీశిల్ప, ఎంపీడీవో ఎ.ప్రభాకర్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గోగినేనివారిపాలెంలో...

గోగినేనివారిపాలెం(కొండపి), న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే స్వామి అన్నారు. గురువారం సాయంత్రం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామానికి సుమారు రూ.కోటితో వాడవాడల చంద్రన్న బాటలో సీసీ రోడ్లు పూర్తిచేశామన్నారు. మరో రూ.20 లక్షలు సీసీ రోడ్లు, రూ.కోటితో ముప్పవరం నుంచి తారు రోడ్డు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ జి.రామయ్య, ఎంపీపీ డి.రత్తమ్మ, వైస్ ఎంపీపీ ఆర్.మధుసూదన్‌రావు, సర్పంచి చింతల సుబ్బారావు జన్మభూమి ప్రత్యేకాధికారి ఉమాదేవి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

జరుగుమల్లిలో...

పాలేటిపాడు, తూమాడు(జరుగుమల్లి), న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధితోపాటు ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. మండలంలోని పాలేటిపాడు, తూమాడు గ్రామాల్లో గురువారం జన్మభూమి-మా ఊరు గ్రామసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఉపకార వేతనాలు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, జడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి, జన్మభూమి కమిటీ సభ్యులు మురళి, శ్రీనివాసురెడ్డి, మక్కెన శ్రీనివాసరావు, సర్పంచులు ప్రభుదాస్, బ్రహ్మయ్య, ఎంపీటీసీ సభ్యుడు మాధవ, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ సువర్ణరావు పలువురు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

రామాయపాలెంలో...

రామాయపాలెం(మర్రిపూడి), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నారని సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనువాసులు అన్నారు. గురువారం మండలంలోని రామాయపాలెం, చిలంకూరు గ్రామాల్లో ఏర్పాటుచేసిన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కార్డులు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బారావు, ఈవోఆర్డీ రాజశేఖర్, వ్యవసాయాధికారి మధుబాబు, వైద్యాధికారిణి సంగీత, ఇరిగేషన్ ఏఈ విశ్వనాథ్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పొన్నలూరులో...

బోగనంపాడు, రాజోలుపాడు(పొన్నలూరు), న్యూస్‌టుడే: మనకు వచ్చే వ్యాధుల్లో మూడొంతలు బహిరంగ మల విసర్జన వల్లే వ్యాపిస్తున్నాయని జడ్పీ డిప్యూటీ సీఈవో సాయికుమారి అన్నారు. మండలంలోని బోగనంపాడు, రాజోలుపాడు, వెంకుపాలెం గ్రామాల్లో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. రాజోలుపాడులో జరిగిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న పోత్సాహంతో ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకొని గ్రామాలన్నీ ఓడీఎఫ్‌గా మారాలని సూచించారు. మండలంలో ఓడీఎఫ్‌గా గుర్తింపుపొందిన గ్రామం ఇదేనని తెలిసి గ్రామస్థులను అభినందించారు. బోగనంపాడులో జరిగిన గ్రామసభలో ఎంపీపీ వీరకుమారి గ్రామస్థులతో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, బాలామృతం, చంద్రన్న సంక్రాంతి సరకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, తహసీల్దార్ ఎస్‌కే హుస్సేన్, పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, సర్పంచులు వీరయ్య, రమణారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పి.వెంకటేశ్వరరెడ్డి మండల నాయకులు మండవ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బింగినపల్లి సభలో పాల్గొన్న జడ్పీ వైస్ ఛైర్మన్...

బింగినపల్లి(సింగరాయకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని అందరూ అభివృద్ధి చెందాలని జడ్పీ వైస్ ఛైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. బింగినపల్లిలో గురువారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పథకాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వలలు, సైకిళ్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు కామేశ్వరరావు, ఎంపీడీవో జమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరులో...

సూరారెడ్డిపాలెం, మల్లవరప్పాడు(టంగుటూరు), న్యూస్‌టుడే: వల్లూరు చెరువును సాగర్ ఆయుకట్టు పరిధిలోకి తీసుకరావాలని సూరారెడ్డిపాలెం గ్రామస్థులు గ్రామసభలో ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని సూరారెడ్డిపాలెం, మల్లవరప్పాడు గ్రామాల్లో గురువారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి సాయికుమారి రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షురాలు శైలజ, సర్పంచులు రమణమ్మ, రాచగర్ల శివలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు వెంకట్రావు, జన్మభూమి కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, కామని విజయకుమార్, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



జరుగుమల్లి: చంద్రన్న కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే స్వామి



నూతన రేషన్‌కార్డు పంపిణీ చేస్తున్న సహకార సంఘం అధ్యక్షుడు, తహసీల్దార్



టంగుటూరు: కానుకలు అందజేస్తున్న నాయకులు, అధికారులు

విద్యార్థుల శ్రమదానం

సోమరాజుపల్లె(సింగరాయకొండ), న్యూస్‌టుడే: జాతీయ సేవా పథకంలో భాగంగా పీఎన్‌సీఏ కళాశాల విద్యార్థులు దత్తత గ్రామమైన సోమరాజుపల్లెలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల సమన్వయకర్త సయ్యద్ సుభాని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా, సంకాంత్రి పండగల సమయంలో ప్రత్యేక శిబిరాలను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల నుండి పంచాయతీ కార్యాలయం వరకు రహదారుల వెంట పిచ్చి మొక్కలను తొలిగించారు. అదేవిధంగా నీటి ట్యాంకు పరిసరా ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. శుక్రవారం ఎస్సీ కాలనీ, రైల్వే గేట్ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.



పిచ్చి మొక్కలను తొలిగిస్తున్న పీఎన్‌సీఏ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం

కోడి పందెం నిర్వాహకుల అరెస్టు

సింగరాయకొండ, న్యూస్‌టుడే: కోడి పందెం శిబిరంపై పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకొన్న సంఘటన పాతసింగరాయకొండ పంచాయతీ పరిధిలోని అయ్యప్పనగర్ సమీపంలో గురువారం చోటుచేసుకొంది. ఎస్సై హజరత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం పోలాల్లో కోడి పందాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి రూ.5,120 నగదు స్వాధీనం చేసుకొన్నట్లు పేర్కొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీ

పొన్నలూరు, న్యూస్‌టుడే: గిరిజనాభివృద్ధి సంస్థ జిల్లా అధికారిణి కె.రాజ్యలక్ష్మి గురువారం స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనికీ చేశారు. సాయంత్రం 3 గంటల సమయంలో పొన్నలూరు వచ్చిన ఆమె పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పలువురు విద్యార్థులను వెంటబెట్టుకొని వెంకుపాలెంలో జరిగిన గ్రామసభలో పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీటీడబ్ల్యూవో రాజ్యలక్ష్మి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అగ్రహారం(పొన్నలూరు), న్యూస్‌టుడే: మండలం అగ్రహారం సమీపంలోని విద్యుత్తు ఉపకేంద్రంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక మరమ్మతులు జరుగుతాయని ఏఈ సాంబశివరావు తెలిపారు. కావున ఉపకేంద్రం పరిధిలోని అగ్రహారం, చెరువుకొమ్ముపాలెం, బోగనంపాడు, రాజోలుపాడు, మంగినంపాడు, కొత్తపాలెం, కోటపాడు, కల్లూరివారిపాలెం, బాలిరెడ్డిపాలెం, మేకపాడు, ఓరుగంటివారిపాలెం గ్రామాలకు సరఫరా నిలిపివేయనున్నట్లు వివరించారు.



దూడలకు చికిత్స చేస్తున్న వైద్యులు

పశు వైద్యశిబిరం పరిశీలన

సూరారెడ్డిపాలెం(టంగుటూరు), న్యూస్‌టుడే: రాయితీపై అందజేస్తున్న గడ్డి, దాణా, దాణామృతాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంయుక్త సంచాలకుడు డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్ కోరారు. మండలంలోని సూరారెడ్డిపాలెంలో జన్మభూమి గ్రామసభ సందర్భంగా ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపోషకుల కోసం ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం గేదెలు, దూడలకు నట్టల నివారణ మందు తాగించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి సుధీర్‌బాబు, జూనియర్ పశువైద్యాధికారి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కొండపి

తెరపై ఈనాడు

సింగరాయకొండ: ప్రశాంతి: ఎంసీఏ, శాంతి: ఒక్క క్షణం, **ఒంగోలు:** రత్నమహల్– ఇన్‌సిడియస్, జుమంజి, **గోరంట్ల కాంప్లెక్స్**- ఒక్క క్షణం, జుమంజి, అడ్వెంచర్, ఇన్‌సిడియస్, **గోపి**- ఎంసీఏ, **సరోజ్‌మయూరి**- 2 కంట్రీస్, **తులసీరామ్**- జ్యుమంజి, **సత్యం**-హలో, **జయరామ్**- గరుడవేగ

పారిశుద్ధ్యం పెంపునకు కృషి చేద్దాం

కొండపి, న్యూస్‌టుడే: బహిరంగ మూత్ర, మల విసర్జన నిర్మూలిద్దామని కొండపిలోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురుకుల కళాశాల ప్రాంగణం నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రాచర్ల భాస్కర్, బోధన సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఊరూరా అవగాహన ప్రదర్శనలు


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామి తదితరులు

కొండపిలో...

చోడవరం(కొండపి), న్యూస్‌టుడే: మండలంలోని చోడవరం గ్రామంలో మండల ఉపాధ్యక్షుడు ఆర్.మధుసూదన్ రావు ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు 'చెంబు శవ యాత్ర' ర్యాలీ నిర్వహించారు. ఆరు బయట మలవిసర్జనను విడనాడాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో భాస్కర్‌రెడ్డి, సర్పంచి నిమ్మగడ్డ ప్రసాద్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బింగనంపల్లిలో

బింగినపల్లి(సింగరాయకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకొని బహిరంగ మలవిసర్జనను అరికట్టాలని విద్యార్థులు 'చెంబు శవ యాత్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ చేసి కూడలిలో మానవహారంగా ఏర్పడి మరుగుదొడ్డి నిర్మాణం వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పులి వీరప్రసాద్, మండల ప్రత్యేక అధికారి జెన్నమ్మ, సర్పంచి నాగమాలతి, నీటి సంఘం ఛైర్మన్ పి.మాలకొండయ్య, ఈవో బి.శివన్నారాయణ, ఏవో కేవి.శేషారెడ్డి, పంచాయతీ రాజ్ జేఈ కె.శ్రీహరి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సింగరాయకొండలో...

సింగరాయకొండ, న్యూస్‌టుడే: స్వచ్ఛ పంచాయతీగా రూపొందించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచి కుంభా నాగమణి కోరారు. జన్మభూమి - మా ఊరులో భాగంగా గురువారం పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఏఎన్‌ఎంలకు ఉచితంగా చెత్త బుట్టలను పంపిణీ చేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


కొండపిలో ప్రదర్శన నిర్వహిస్తున్న గురుకులం విద్యార్థినులు


చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న సర్పంచి నాగమణి తదితరులు

ఈనాడు మీ తోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నెంబర్లు

కొండపి	:	80086 27772
జరుగుమల్లి	:	80085 64422
సింగరాయకొండ గ్రామీణం	:	80085 52686
టంగుటూరు	:	80085 64422
సింగరాయకొండ	:	79950 67038
పొన్నలూరు	:	80085 74083
మర్రిపూడి	:	80085 64433

పన్నూరు(మర్రిపూడి), న్యూస్‌టుడే:

సమస్య: మండలంలోని పన్నూరు ఎస్సీకాలనీలో కాలువలు లేక ఎక్కడి మురుగు అక్కడి నిల్వచేరి దుర్గంధం వెదజల్లుతోంది. – శ్రీనువాసులు, స్థానికుడు

సమాధానం: కార్యదర్శితో మాట్లాడి వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. – సుబ్బారావు, ఎంపీడీవో


వృద్ధులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న అధికారులు

వేలిముద్రలు పడని వారు సంప్రదించాలి

మర్రిపూడి: పింఛన్లు పొందుతున్న వృద్ధుల్లో వేలిముద్రలు పడని వారు మరోసారి మీ సేవ కేంద్రాల్లో ఆధార్ నంబరును మళ్లీ నమోదు చేయించుకోవాలని డీఆర్డీఏ ప్రాజెక్టు అధికారి జి.వి.వర ప్రసాద్ సూచించారు. గురువారం మర్రిపూడిలో వేలిముద్రలు పడని వారికి కార్యదర్శి వేలిముద్ర వేసి పింఛన్లు అందిస్తున్నారన్నారు. ఈ క్రమంలో పంచాయతీలో 73 మందికి గాను 54 మందిని వృద్ధులను విచారించగా పింఛన్లు అందుతున్నాయని చెప్పటంతో వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట డీఆర్డీఏ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, కార్యదర్శి ప్రసాద్, సర్పంచి శ్రీనువాసులు ఉన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

పెదకండ్లగుంట(కొండపి), న్యూస్‌టుడే: ఎన్టీఆర్ 22వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుంచి మండలంలోని పెదకండ్లగుంటలో జిల్లా స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. పాల్గొనదలచిన వారు తొమ్మిదవ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

గ్యాస్ సమాచారం

కొండపి: సాయిరాం హెచ్.పి గ్యాస్ ఏజెన్సీ ద్వారా శుక్రవారం కొండపి, కట్టవారిపాలెం, ఇలవర, కామేపల్లి, చతుకుపాడు, జనార్దనపురం, రెడ్డిపాలెం, పైడిపాడు, రామచంద్రపురం, పెదకండ్లగుంట, జాళ్లపాలెం, పీరాపురం, వర్దినేనివారిపాలెం, ఎన్.ఎన్.కండ్రిక, పచ్చవ, కె.అగ్రహారం గ్రామాల్లో సిలిండర్లు సరఫరా చేస్తారు.
టంగుటూరు: నిర్మలా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ శుక్రవారం ఎం.నిడమలూరు, పొందూరు, కొణిజేడు, మర్లపాడు గ్రామాల్లో సిలిండర్లు పంపిణీ చేస్తారు.
మర్రిపూడి: నివేదిత ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారు శుక్రవారం మండలంలోని రేగలగడ్డ, గుండ్లసముద్రం, కెల్లంపల్లి, పన్నూరు, కాకర్ల, శివరాయునిపేట, చిలంకూరు గ్రామాల్లో సిలిండర్లు పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు.
పొన్నలూరు: కందుకూరు లక్ష్మీవెంకటేశ్వర ఇండేన్‌గ్యాస్ కంపెనీవారు శుక్రవారం పొన్నలూరు మండలంలోని ఏ గ్రామంలోను సిలెండర్లు సరఫరా చేయరు. అయితే జరుగుమల్లి మండలంలోని చిర్రికూరపాడు, నర్శింగోలు, కట్టుబడిపాలెం గ్రామాల్లో సరఫరా చేస్తారు.
సింగరాయకొండ: శివసాయి హెచ్.పి గ్యాస్ వారు శుక్రవారం మండలంలోని కలికివాయి, జరుగుమల్లి మండలంలోని నందనవనం, కె.బిట్రగుంట, పాలేటిపాడు, తూమాడ, టంగుటూరు మండలంలోని జమ్ములపాలెం, కాకుటూరివారిపాలెం, జయవరం, మల్లవరపాడు, తూర్పునాయుడుపాలెం, సూరారెడ్డిపాలెం, వల్లూరు, శివపురం తదితర గ్రామాల్లోని వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు.

చంద్రన్న కానుకల పంపిణీ

గుండ్లసముద్రం(మర్రిపూడి), న్యూస్‌టుడే: రేషన్ దుకాణాల్లో వేలిముద్ర పడని వృద్ధులకు వీఆర్వో అనుమతితో నిత్యావసరాలు పంపిణీ చేయాలని రాష్ట్ర ఆహారభద్రత సభ్యురాలు గీత అన్నారు. గురువారం మండలంలోని గుండ్లసముద్రం, మర్రిపూడి గ్రామాల్లోని రేషన్ దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. చంద్రన్న కానుకలు లబ్ధిదారులకు ఉచితంగా ఇవ్వాలని సూచించారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. వారి వెంట ఒంగోలు, పొదిలి ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు బ్రహ్మయ్య, లక్ష్మీనారాయణ, ఆహారతనిఖీ అధికారి భూపతి ఉన్నారు.


సరకులు అందిస్తున్న ఆహార భద్రత కమిటీ సభ్యురాలు గీత తదితరులు

పుస్తకాల బహూకరణ

ఉలవపాడు: కొత్తపట్నం గ్రంథపాలకురాలు కాళహస్తి సంపూర్ణమ్మ సుమారు రూ.ఏడు వేల విలువైన 75 నవలలను ఉలవపాడు గ్రంథాలయానికి బహూకరించినట్లు గ్రంథపాలకుడు కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను స్థానిక ఆర్యవైశ్య సంఘం మహిళలు పలువురు సత్కరించారు. రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం కోశాధికారి ప్రసాదు, సింగరాయకొండ గ్రంథపాలకురాలు రోహిణి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ

కనమళ్ల(సింగరాయకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో బంగారు పతకం సాధించిన క్రీడాకారుడికి మలినేని కళాశాల ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు. కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థికి ప్రశంసలు అందించారు. గత నెలలో కేరళలోని పయనూర్‌లో జరిగిన క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 65 కిలోల విభాగంలో గెలుపొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ లక్ష్మయ్య, డైరెక్టర్ పూర్ణచంద్రరావు, వ్యాయమ శిక్షకులు సుబ్బారావు, పోలయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


బంగారు పతకం సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న యాజమాన్యం

చెరువు పరిరక్షణకు సహకరించాలి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: బింగినపల్లి చెరువును వ్యర్థ జలం నుంచి కాపాడాలని గ్రామస్థులు అధికారులకు విన్నవించారు. చెరువుకు రొయ్యల ఎగుమతి పరిశ్రమల వ్యర్థపు నీరు, లిక్కరు పరిశ్రమ మురుగు నీరు వస్తుండటంతో చెరువు కింద సాగులో ఉన్న సుమారు 2 వేల ఎకరాల భూమి చౌడుగా మారుతోందని స్థానికులు అధికారులు దృష్టికి తెచ్చారు. స్పందించిన జడ్పీవైస్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఎంపీడీవో జమీవుల్లా, తహసీల్దారు కామేశ్వరరావు, మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు బుధవారం చెరువును పరిశీలించారు.

చర్యలు తీసుకుంటాం.....: బింగినపల్లి పాతవరవ ప్రాంతంలో రొయ్యల చెరువులు సాగు చేస్తున్న వారికి నోటీసులు జారీ చేసి ఈ నెల 20న సమావేశం ఏర్పాటు చేస్తామని తహసీల్దారు, ఎంపీడీవో ఇతర అధికారులు రైతులకు తెలిపారు. కొత్తగా రొయ్యల చెరువుల సాగుకు అనుమతులు మంజూరు చేయవద్దని మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావుకు సూచించారు. చెరువు పరిరక్షణకు అధికారులు, ప్రజాప్రతినిధులు కట్టుబడి పనిచేయాలని జడ్పీ వైస్ ఛైర్మన్ సూచించారు. కాలువ పరిశీలనకు వచ్చిన వారిలో నీటి సంఘం ఛైర్మన్ పులి మాలకొండేశ్వరరావు రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.


చెరువుకు వస్తున్న వ్యర్థపు నీటిని పరిశీలిస్తున్న జడ్పీ వైస్ ఛైర్మన్, అధికారులు

మార్కాపురం



8వ వార్డులో సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే గ్రామ సభలు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని 8, 9, 10, 11 వార్డుల్లో అయిదో విడత జన్మభూమి సభలను గురువారం నిర్వహించారు. 8వ వార్డులో ఆయన మాట్లాడుతూ అర్హులై ఉండీ పథకాలు అందనివారు ఉంటే... వెంటనే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేస్తున్న ఘనత తెదేపా ప్రభుత్వానిదన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. అర్హులకు రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక, నియోజకవర్గ ప్రత్యేకాధికారి లక్ష్మీసుధ, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, డీఈ షేక్ సుభాని, అర్బన్ సీడీపీవో జి. లక్ష్మీదేవి, కౌన్సిలర్లు మల్లికార్జున్, షేక్ బషీరున్నీసాబేగం, దొడ్డా పార్వతి, నిశనం నాగలక్ష్మి, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జంకె, అధికారులు



విద్యార్థికి ఉపకార వేతన మంజూరు పత్రం అందజేత

అర్జీలకు పరిష్కారం చూపాలి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అన్నిశాఖల అధికారులపై ఉందని ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అన్నారు. చింతకుంట, గొట్టిపడియ గ్రామాల్లో గురువారం జన్మభూమి - మా ఊరు గ్రామసభలు జరిగాయి. చింతకుంటలో ఎమ్మెల్యే జంకె ప్రసంగించారు. ఏటా జన్మభూమిని నిర్వహించడం తప్ప వచ్చే అర్జీల్లో సగం కూడా పరిష్కారం కావడం లేదన్నారు. కరవు కారణంగా మార్కాపురం డివిజన్‌లోని రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు సాకారమైతేనే ఈ ప్రాంత తాగు, సాగునీటి సమస్యలు తీరతాయన్నారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారి బి.రామ్‌కుమార్ మాట్లాడుతూ జన్మభూమి- మా ఊరు ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడం జరుగుతుందన్నారు. మార్కాపురం గ్రామీణ ప్రాజెక్టు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సాముహిక సీమంతాలు నిర్వహించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడం జరుగుతుందన్నారు. వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎంపీపీ ఎల్.మాలకొండయ్య, సర్పంచి ఎన్.కోటమ్మ, సీడీపీవో షేక్ రమిజాబాను, డీఈలు వేణుగోపాల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ఆయా శాఖల అధికారులు విజయబాబు, నారాయణరెడ్డి, పి.రమేష్, ఎన్.లక్ష్మీనారాయణ, భాస్కర్‌రెడ్డి, తేజ, నాగేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◗ గొట్టిపడియలో తహసీల్దారు పి. ఉమారాణి ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. సర్పంచి ఎం.రమాదేవి, ఈవో ఆర్డీ నాగేశ్వరరావు, ఎంఈవో బి.రాందాసునాయక్, ఏపీవో బి.జీవరత్నం, పలుశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. పలు సమస్యలపై స్థానికులు అర్జీలు అందజేశారు.



సభలో మాట్లాడుతున్న నియోజకవర్గ ప్రత్యేక అధికారి కొండయ్య

శాఖల ప్రయోజనాలను తెలియజెప్పాలి

ఓబులక్కపల్లి (పొదిలి గ్రామీణం), న్యూస్‌టుడే: ఆయా ప్రభుత్వ శాఖల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు అర్థమయ్యే తెలియజెప్పాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి కొండయ్య తెలిపారు. ఓబులక్కపల్లిలో జరిగిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడుతూ... అధికారులు తమ ప్రగతి నివేదికలతో పాటు గతంలో శాఖకు వచ్చిన అర్జీలు, ఎంత మేర పరిష్కరించారో తెలియజేయాలన్నారు. విద్యార్థులకు మంజూరైన ఉపకార వేతనాలు, చంద్రన్న సంక్రాంతి సరకులను పంపిణీ చేశారు. ఓబులక్కపల్లి, మాదాలవారిపాలెంలో మండల ప్రత్యేకాధికారి బండ్లమూడి రమేష్‌బాబు, తహసీల్దారు విద్యాసాగరుడు, ఎంపీడీవో రత్నజ్యోతి, ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, సర్పంచులు లక్ష్మీకుమారి, వెంకటేశ్వరరెడ్డి, ప్రాదేశిక సభ్యులు దోర్నాల సీతామహాలక్ష్మి, వేల్పుల సమాధానం, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. నివేశన స్థలాలు, కుటుంబ సరఫరా కార్డులు, పింఛన్ల మంజూరుకు పలువురు అర్జీలు అందజేశారు.



ప్రత్యేక అధికారికి సమస్యలు విన్నవిస్తున్న స్థానికులు

ఇది చేతల ప్రభుత్వం

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. చినారికట్ల, పెదారికట్లలో నిర్వహించిన జన్మభూమి సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ గ్రామాల మీదుగా వెళ్తున్న సాగర్ పైపులైను నుంచి స్థానికులకు నీరందేలా ఉన్నతాధికారులతో మాట్లాడతామన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. నియోజవర్గ ప్రత్యేక అధికారి కొండయ్య మాట్లాడుతూ గ్రామసభల్లో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని... సమస్యలను నేరుగా వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం పొందాలని పేర్కొన్నారు. ఎంపీడీవో హనుమంతరావు మాట్లాడుతూ ఏవైనా సమస్యలుంటే గ్రామసభల దృష్టికి ప్రజలు తీసుకురావాలన్నారు. మండల ప్రత్యేక అధికారి సుబ్బారావు మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు. అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్లు రావడం లేదని పలువురు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సాగర్ నీటి ట్యాంకు నిర్మించినా నీటిని ఎక్కించకపోవడంతో సమస్య నెలకొందన్నారు. స్పందించిన ఎంపీడీవో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. తెదేపా మండల కన్వీనర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్తు ఏఈ నాగూర్‌వలి, జడ్పీటీసీ సభ్యుడు మెట్టు వెంకటరెడ్డి, ఎంపీపీ రాంనారాయణరెడ్డి, ఉపాధి ఏపీవో రవికుమార్, వెలుగు ఏపీఎం సుధాకర్, ఇరిగేషన్ ఏఈ విశ్వనాథ్, సర్పంచి వజ్రమ్మ, మండల స్థాయి అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆయా పథకాల లబ్ధిని లబ్ధిదారులకు అందజేశారు.



చినారికట్లలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



తర్లుపాడులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

పారదర్శక పాలనే లక్ష్యం

తర్లుపాడు, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ ఫలాలతో పాటు పారదర్శక పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ ఏసుదాసు తెలిపారు. తర్లుపాడు, చెన్నారెడ్డిపల్లెలో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. చెన్నారెడ్డిపల్లె వాసులు తాగునీటి సమస్యపై అధికారులకు విన్నవించారు. రెండేళ్ల క్రితం ఉపాధి హామీలో మరుగుదొడ్డి నిర్మించుకున్నా ఇప్పటికీ బిల్లు ఇవ్వలేదని ఓ యువకుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్లాడు. తన బిల్లులను వేరొకరి ఖాతాకు జమచేశారని... విషయం అధికారులకు చెప్పినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. త్వరలోనే బిల్లులు వచ్చేలా కృషి చేస్తామని అధికారులు సర్దిచెప్పారు. మధ్యాహ్నం... తర్లుపాడులో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్థులు, అధికారులు స్వచ్ఛభారత్ సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో చెన్నారెడ్డిపల్లె, తర్లుపాడు సర్పంచులు అంజలి, విజయకళావతి, ఎంపీడీవో శ్రీకృష్ణ, తహసీల్దార్ విజయభాస్కర్ రెడ్డి, విద్యుత్తు ఏఈ అనిల్ నాయక్, మండల వైద్యాధికారి రాహుల్, ఎంఈవో సుజాత, హౌసింగ్ ఏఈ పాండురంగారెడ్డి, ఏపీఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బేల్దారీ మేస్త్రిల కూలీ ధరల పెంపు!

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి పట్టణంలో బేల్దారీ మేస్త్రిలు, కూలీల ధరలు పెంచాలని కోరుతూ ఈ నెల ఒకటో తేదీ నుంచి... పొదిలి పట్టణంలో మేస్త్రీలు పనులకు రాకుండా బంద్ నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు మేస్త్రికి రోజువారి కూలీ రూ. 420, కూలీలకు రూ. 300 చొప్పున చెల్లిస్తున్నారు. వాటిని రూ. 450, రూ. 330కి చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పట్టణంలోని మేస్త్రిలంతా గురువారం సమావేశమై ఈ మేరకు కూలీ రేట్లు పెంచుతున్నట్లు చెప్పారు.

మహిళలకు చట్టాలపై అవగాహన తప్పనిసరి

పొదిలి, న్యూస్‌టుడే: మహిళలు తమకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పొదిలి జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్.సి. రాఘవేంద్ర పేర్కొన్నారు. గురువారం... పొదిలి ఎస్.ఎస్. శిక్షణ కేంద్రంలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ భర్త ఆదరణకు దూరమైన మహిళలకు మాత్రమే భరణం పొందే అవకాశం ఉంటుందన్నారు. న్యాయవాదిని నియమించుకోలేని వారికి కోర్టు ఒక న్యాయవాదిని నియమించి వారి కేసును నడిపిస్తుందన్నారు. మహిళల రక్షణకు, మహిళల సంక్షేమానికి వివిధ రకాల చట్టాలు ఉన్నాయన్నారు. వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం శిక్షణ పొందుతున్న మహిళలకు ప్రభుత్వం మంజూరుచేసిన మెటీరియల్‌ను అందజేశారు. సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదిలక్ష్మి, ఉపాధ్యక్షులు ఎం.వి.రమణకిషోర్, న్యాయవాదులు జె.వి. సుబ్బారావు, ఎస్.ఎం.బాషా, వి.నాగరాజు, పెద్దయ్య, నాయబ్‌రసూల్ వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. కేంద్రం నిర్వాహకులు, శిక్షకులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎస్.సి.రాఘవేంద్ర



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చీఫ్ మేనేజర్ సుధాకరరావు

ఎస్‌బీఐలో ఆధార్ సేవా కేంద్రం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక తర్లుపాడు రోడ్డులోని ఎస్‌బీఐ ప్రధాన శాఖలో ఆధార్ సేవా కేంద్రాన్ని చీఫ్ మేనేజర్ సీఎన్‌వీ సుధాకరరావు ప్రారంభించారు. ప్రజలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ సీహెచ్ శశికుమార్, కె. ఓబుల్‌రెడ్డి, టీఆర్ బాబు, జి.చెన్నకేశవులు సిబ్బంది పాల్గొన్నారు.

మార్కాపురం

తెరపై ఈనాడు

మార్కాపురం: జగదీశ్వరి: ఒక్క క్షణం, శ్రీనివాస: ఎంసీఏ, విశ్వేశ్వర: అడ్వెంచర్, విజయా: ఆక్సిజన్, రాధాకృష్ణ: 2 కంట్రీస్, సాయిబాలాజీ: హలో!, **పొదిలి:** శ్రీవెంకటేశ్వర: హలో!, హరికృష్ణ : 2 కంట్రీస్, రాఘవేంద్ర: ఎంసీఏ



స్వచ్ఛాంధ్ర సాధిద్దాం



రాయవరం: చెంబుకు శవయాత్ర నిర్వహించిన అనంతరం గోతిలో పూడ్చి పెడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు

రాయవరం (మార్కాపురం గ్రామీణం), న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర సాధనకు అంతా నడుం బిగించాలని వక్తలు పేర్కొన్నారు. ప్రతి కుటుంబమూ మరుగుదొడ్డి నిర్మించుకోవడంతో పాటు... ఆరుబయటకు వెళ్లకుండా వాటిని వినియోగించుకోవాలన్నారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో ర్యాలీలు, చెంబుకు శవయాత్రలు నిర్వహించారు. రాయవరంలో ఎంపీడీవో సాయికుమార్ ఆధ్వర్యంలో చెంబుకు శవయాత్ర నిర్వహించారు. అనంతరం గొయ్యి తవ్వి... చెంబులను పూడ్చి పెట్టారు. మార్కెట్ యార్డు మాజీ ఉపాధ్యక్షుడు కాకర్ల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు టి.శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ప్రిన్సిపల్ కె.ఆంజనేయులు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్ల ఆవశ్యకతను తెలియజేశారు. ఎస్వీకేపీ డిగ్రీ కళాశాల విద్యార్థులు రామ్‌నగర్‌లో ర్యాలీ చేపట్టారు. స్వచ్ఛభారత్ ప్రాధాన్యాన్ని స్థానికులకు వివరించారు. ప్రిన్సిపల్ రత్నశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు. పొదిలి పట్టణంలోని బాప్టిస్టుపాలెం ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు అన్ని ప్రభుత్వ బడుల్లో ఖోఖో పోటీలు నిర్వహించారు.

తర్లుపాడు, న్యూస్‌టుడే: తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే నష్టాలను వివరించారు. అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయని యానివిలాషిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఖోఖోలో తలపడుతున్న పొదిలి బాప్టిస్టుపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు



పొదిలి కొత్తూరులో ర్యాలీ నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు



తర్లుపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పురస్కార గ్రహీతకు సన్మానం



వరలక్ష్మమ్మను సత్కరిస్తున్న విద్యార్థులు

పాతూరు (పొదిలి), న్యూస్‌టుడే: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దోర్నాల వరలక్ష్మమ్మ... పొదిలి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేసి... అవార్డు అందుకోవడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు సీహెచ్.సుబ్బారావు అన్నారు. అనంతరం విద్యార్థులు ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం పట్టణంలో 11 కేవీ తీగలు మార్పిడి చేస్తున్నందున ఆ పరిధిలోని ప్రాంతాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ ఎస్.బాలంకయ్య తెలిపారు. గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు... ఎస్సీ, బీసీ కాలనీ, చెన్నకేశవనగర్, ఆకాశవాణి కేంద్రం ఏరియా, దొడ్డవారి వీధి, తులసికోట వీధి, ఆర్టీసీ బస్టాండ్ వెనుకభాగం, ఒంగోలు రహదారి తదితర ప్రాంతాలకు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

మార్కాపురం పట్టణం	80085 74122
మార్కాపురం గ్రామీణం	80086 31313
పొదిలి	80085 50360
పొదిలి గ్రామీణం	80085 52682
తర్లుపాడు	80086 32223
కొనకనమిట్ల	91775 05721

వద్దిమడుగు (కొనకనమిట్ల), న్యూస్‌టుడే:



సమస్య: చౌటపల్లి నుంచి వద్దిమడుగు వెళ్లే రహదారిలో గుంతలు పడడంతో పాటు ఇరువైపులా ముళ్లచెట్లు పెరిగి... రాకపోకలకు వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. – చంద్రశేఖర్, వద్దిమడుగు

సమాధానం: పరిశీలించి... మరమ్మతులు చేపడతాం. – పాములయ్య, పీఆర్ ఏఈ

బసాపురం (కొనకనమిట్ల), న్యూస్‌టుడే:



సమస్య: మునగపాడు పంచాయతీ బసాపురంలో చేతిపంపులు మరమ్మతులకు గురయ్యాయి. స్థానికులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. – వెంకటేశ్వర్లు, బసాపురం

సమాధానం: వారం రోజుల్లో చేతి పంపులను బాగు చేసి సమస్యను పరిష్కరిస్తాం .– కుసుమకుమారి, సర్పంచి

చదువునేర్పిన బడిని మరువరాదు



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దర్శి రామకృష్ణ



పోతలపాడులో రవీంద్రబాబును సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

తర్లుపాడు, న్యూస్‌టుడే: ఏస్థాయికి చేరినా చదువునేర్పిన బడిని మరవకుడదని మార్కాపురం పట్టణంలో ప్రైవేటు వైద్యశాలను నిర్వహిస్తున్న డాక్టర్ దర్శి రామకృష్ణ పేర్కొన్నారు. తుమ్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థి అయిన ఆయన... పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున మాట్లాడుతూ... అక్షరాలు నేర్పిన బడికి ఏటా ఏదో రూపంలో సాయం అందిస్తుండడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కూడా దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు వెళ్లాలన్నారు.

* పోతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తించిన రవీంద్రబాబును... పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన వంగడాల సాగును ప్రోత్సహించండి



నూతన వంగడం కొలంబియా కంది పంటను పరిశీలిస్తున్న అధికారులు, రైతులు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: నూతన వంగడాల సాగు దిశగా రైతులను అధికారులు ప్రోత్సహించాలని ఆత్మ ప్రకాశం జిల్లా ఉప సంచాలకులు వజ్రశ్రీ అన్నారు. నికరం పల్లెలోని మారం వెంకటేశ్వరరెడ్డి పొలంలో ఆత్మ ఆధ్వర్యంలో మార్కాపురం డివిజన్‌లోని 12 మండలాల రైతులకు విజ్ఞాన యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కొత్త వంగడాలతో నష్టాలు వస్తాయన్న భయంతో రైతులు వాటి సాగుకు ఆసక్తి చూపరన్నారు. అధికారులే వారికి అన్ని విషయాలు తెలియజెప్పి... నూతన వంగడాల సాగును ప్రోత్సహించాలన్నారు. నికరంపల్లె రైతు.. . నూతన కంది వంగడం కొలంబియా కందిని సాగు చేశారు. ప్రస్తుతం పంట బాగా ఉందన్నారు. రైతులు ఎప్పుడూ ఒకే విధమైన పంటలు, పద్ధతుల్లో సాగు చేయకుండా నూతన విధానాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో ఎన్.లక్ష్మీనారాయణ, బీటీఎం సిద్ధేశ్వర రెడ్డి, డివిజన్‌లోని అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నీటి సరఫరా వేళలు

మార్కాపురం: ఈ నెల 6న శనివారం ఉదయం 5 గంటలకు పెద్దట్యాంకు ద్వారా ఒంగోలు రోడ్డు, గొర్లగడ్డ, మెయిన్ బజారు, రజకవీధి, తూర్పువీధి, పేరం బజారు, పాండురంగస్వామి గుడివీధి, కోనేటి బజారు, గాంధీబజారు, నెహ్రూబజారు, జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలోని ట్యాంకు ద్వారా విజయాటాకీస్ రోడ్డు, సత్యనారాయణస్వామి గుడి, వివేకానంద విద్యాపీఠం ప్రాంతాల్లో నీటి సరఫరా ఉంటుందని మున్సిపల్ డీఈ షేక్ సుభాని తెలిపారు.

గ్యాస్ సమాచారం

మార్కాపురం: స్థానిక సుధాగ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ 24న ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న వినియోగదారులకు శుక్రవారం సిలిండర్లు సరఫరా చేస్తారు.

● స్థానిక భారత్, పీఎల్‌పీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీల్లో ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న వినియోగదారులకు మరుసటి రోజున సిలిండర్లు అందజేస్తారు.

కొనకనమిట్ల: కొనకనమిట్ల సహజ భారత్ గ్యాస్ ఏజెన్సీలో నేరుగా గురువారం నమోదు చేసుకున్న వినియోగదారులకు శుక్రవారం సిలిండర్లు పంపిణీ చేస్తారు. ఐవీఆర్ఎస్ ద్వారా నమోదు చేసుకున్న వారికి మరుసటి రోజున పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పొదిలి: పొదిలి కరుణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో డిసెంబరు 30 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. 98488 24365 నెంబరుకు ఫోన్ చేసి గ్యాస్ బుక్ చేసుకోవాలి.

చెన్నకేశవ దర్శనం

మార్కాపురం: స్థానిక లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరుగుతాయని అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, నంద్యాల తిరుమలాచార్యులు తెలిపారు. ఉదయం 6 నుంచి 7 గంటల మధ్య లక్ష్మీచెన్నకేశవస్వామి, రాజ్యలక్ష్మి అమ్మవార్లకు అభిషేకాలు జరుగుతాయన్నారు. ఉదయం 7.30 గంటలకు స్వామివారికి సహస్రనామార్చన, 8 గంటలకు పొంగలి, నివేదన, మంగళహారతి అనంతరం సర్వదర్శనం ఉంటుందన్నారు. రాత్రి... సర్వదర్శనం, 8.30 గంటలకు పూజ, నైవేద్యం, మంగళహారతి అనంతరం దేవాలయం తలుపులు మూసి వేయనున్నట్లు తెలిపారు.

ఒంగోలు

సీఆర్పీలను రెగ్యులర్ చేయాలి

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: జిల్లాలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు(సీఆర్పీ)లను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఆర్పీల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీవీ శ్రీనివాసాచార్యులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండల స్థాయిలో ఎంఈవోలకు సహాయకులుగా, మండల అకడమిక్ సమన్వయకర్తలుగా గుర్తించాలని కోరారు.

రేపు త్యాగరాజ ఆరాధనోత్సవం

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: సద్గురు త్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాన్ని కోర్టు సెంటరులోని త్యాగరాజమందిరంలో శనివారం నిర్వహిస్తున్నట్లు మందిర మేనేజింగ్ ట్రస్టీ రామచంద్రమూర్తి తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు సీతారాములు, త్యాగరాజ స్వామి చిత్రపటాలకు నాదస్వర బృందాలతో నగరోత్సవం నిర్వహిస్తారన్నారు. సంగీతాభిమానులంతా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పారిశుద్ధ్యంపై ప్రజా బ్యాలెట్

● జన్మభూమి సభల వద్ద పెట్టెలు



3 ప్రజాబ్యాలెట్ బాక్సులో తన అభిప్రాయ పత్రాన్ని వేస్తున్న పౌరుడు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలో పారిశుద్ధ్య పరిస్థితిని అంచనా వేసేందుకు నగరపాలక సంస్థ జన్మభూమి కార్యక్రమంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. కార్పొరేషన్ చేపట్టే పనులతో ప్రజలు సంతృప్తి చెందుతున్నారా లేదా తెలుసుకునేందుకు ప్రజాబ్యాలెట్ ప్రవేశపెట్టారు. దీని కోసం నాలుగు ప్రశ్నలతో ఒక బ్యాలెట్ ముద్రించారు. గ్రామసభల వద్ద ప్రత్యేకంగా తయారు చేయించిన బాక్సులను ఏర్పాటు చేశారు. అక్కడికి వచ్చే ప్రజలు బ్యాలెట్ పత్రం మీద ఉన్న ప్రశ్నల ఎదుట తమ సమాధానాన్ని టిక్ చేసి పత్రాన్ని పెట్టెలో వేయాల్సి ఉంటుంది. నాలుగు ప్రశ్నలకు ఎదుట ఏ బీ సీ అనే ఐచ్ఛికాలు ఇచ్చారు. గ్రామసభల వద్ద ఇది ప్రజలను ఆకర్షిస్తోంది.

ప్రశ్నలివీ...

డ్రెయిన్లు కనీసం రెండు రోజులకొకసారి శుభ్రం చేస్తున్నారా, రెండు బుట్టల ద్వారా ప్రతి రోజూ చెత్త సేకరణ జరుగుతోందా, వారానికి ఒకసారి దోమల నివారణ మందును కాలువల్లో పిచికారీ చేస్తున్నారా, మీ డివిజన్‌లో పారిశుద్ధ్యం బాగుందా అనే ప్రశ్నలకు సమాధానాలు రాబడుతున్నారు. వచ్చిన బ్యాలెట్లు మొత్తం ఒక చోట ఉంచి జన్మభూమి కార్యక్రమం పూర్తయ్యాక ఎక్కడ ఏ విధమైన లోపాలు ఉన్నాయో సమీక్షించి వాటిని చక్కదిద్దడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెంకటకృష్ణ తెలిపారు. ఈ ఏర్పాటు చేయడంతో ప్రజలు ఎక్కువ మంది స్పందించి వారి అభిప్రాయాలు తెలియజేస్తున్నారు. ప్రతి సభలో సుమారు 50 వరకు బ్యాలెట్లు నింపి పెట్టెలో వేస్తున్నట్లు వాటిని నిర్వహిస్తున్న సిబ్బంది తెలిపారు. దీనివల్ల 50 డివిజన్లలో పారిశుద్ధ్య పరిస్థితిపై ఒక అంచనాకు రాగలమని భావిస్తున్నారు.



యోగా సాధన చేయిస్తున్న బాలసుబ్రహ్మణ్యం

యోగాతో ఒత్తిళ్లు దూరం

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: యోగాతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి దూరమవడంతో పాటు ఆలోచనాశక్తి పెరుగుతుందని పతాంజలి యోగా భారత్ స్వాభిమాన్ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం అన్నారు. పతాంజలి ఆధ్వర్యంలో క్విస్ కళాశాలలోని విద్యార్థినులతో గురువారం యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు చక్కని ఆరోగ్యం కలిగి ఉండాలంటే రోజూ గంటపాటు యోగా సాధన చేయాలన్నారు. కార్యక్రమంలో సూర్యకల్యాణ్, నాగేశ్వరరావు, సుబ్బారావు, లింగారావు పాల్గొన్నారు.

మంద కృష్ణ అరెస్టు అన్యాయం

ఒంగోలు సంతపేట , న్యూస్‌టుడే: ఉపవాస దీక్షకు వెళ్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి టి. ఆనంద్ అన్నారు. వర్గీకరణ బిల్లుకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు చేపట్టిన దీక్ష గురువారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. మందకృష్ణను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్‌కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. మందా కృష్ణను విడుదల చేయకపోతే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. నాయకులు పి.పురుషోత్తం, టి.ఇశ్రాయేలు, టి.కృపారావు తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

ఘనంగా లూయీ బ్రెయిలీ జయంతి

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: గద్దలగుంటలోని భవిత కేంద్రంలో గురువారం లూయీ బ్రెయిలీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సహిత విద్య జిల్లా సమన్వయకర్త సుధామాధురి, ఆర్.జగన్నాథరావు, ఫిజియోథెరపిస్టు యువరాణి, మాలిక్, మోహినుద్దీన్, నాగేంద్రం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: లూయీ బ్రెయిలీ జయంతి సందర్భంగా మంగమూరురోడ్డులోని ఎస్ఎస్ఎన్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు స్థానిక శాంతినికేతన్ పాఠశాల అంధ విద్యార్థులకు గురువారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు బ్రహ్మారెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి రాజేంద్రబాబు, ధన్‌పాల్‌రెడ్డి, శివజ్యోతి పాల్గొన్నారు.



భవిత కేంద్రంలో బ్రెయిలీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

నగరంలో పేదలకు సామాజిక భవనాలు

◆ జన్మభూమి సభల్లో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పేదవర్గాల ప్రజలకు నగరంలో సామాజిక భవనాలు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం 11, 12, 13, 14, 15 డివిజన్లలో సభలు జరగ్గా ఎమ్మెల్యే డీఆర్ఎంఎం స్కూలు, రామనగర్, మరాఠీపాలెంలో జరిగిన సభల్లో పాల్గొని మాట్లాడారు. కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో దామచర్ల మాట్లాడుతూ నగరంలో పేదవర్గాలవారు వివాహాలు, ఇతర శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి వసతి లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. త్వరలో బీసీ, కాపు, బ్రాహ్మణ, క్రిస్టియన్ భవన్‌లు నిర్మించడానికి స్థల సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఇతర పేద వర్గాల వారికి కూడా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నగరంలో 3200 పొదుపు సంఘాలు ఉన్నాయని, మెప్మా ద్వారా వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వారి పిల్లల చదువులకు ఉపకార వేతనాలు, మహిళలకు వృత్తి శిక్షణ, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

తెలిపారు. గుండ్లకమ్మ నుంచి పైపులైన్ ఏర్పాటు పనులు వచ్చే ఏడాదికి పూర్తవుతాయని, అప్పుడు రోజూ తాగునీరు సరఫరా చేస్తారన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. డీఆర్ఆర్ఎం స్కూలు విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయిలను ప్రారంభించారు. సభలో నగర తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు కొటారి నాగేశ్వరరావు, దాయినేని ధర్మా, ఇతర నాయకులు మదన్‌మోహన్, ప్రసాద్, వైవీ సుబ్బారావు, టి.అనంతమ్మ, ఆరిగ శైలజ పాల్గొన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం తరఫున లైజాన్ అధికారులుగా నియమితులైన పీజీ కేంద్రం అధ్యాపకులు హర్షప్రీతమ్ దేవ్ తదితరులు సభలో సమాచారం సేకరించారు.

నేడు జన్మభూమి జరిగే ప్రాంతాలివే...

శనివారం నగరంలోని 16, 17, 18, 19, 45 డివిజన్లలో జన్మభూమి సభలు జరుగుతాయి. వీటికి సంబంధించి బాలాజీ నగర్ యూపీ స్కూలు, పెళ్లూరు కమ్యూనిటీ హాలు, చెరువుకొమ్ముపాలెం, హౌసింగ్‌బోర్డు కాలనీ పార్కు వద్ద ఏర్పాట్లు చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

దేవరంపాడు(ఒంగోలు గ్రామీణం), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని మండల ప్రత్యేకాధికారి, పశుసంవర్ధక శాఖ ఏడీ రవికుమార్ అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేవరంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలకు పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేశారని తెలిపారు. ఇంకా అర్హులెవరైనా మిగిలి ఉంటే గ్రామసభలో అధికారులకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలచెన్నయ్య, మండల వైద్యాధికారి రహీమున్నీసా, పశువైద్యాధికారి భూపాల్‌రెడ్డి, విద్యుత్‌శాఖ ఏఈ శివప్రసాద్, డ్వామా ఏపీవో నాగరాజు, పంచాయతీ సర్పంచి చుంచు దశరథరామయ్య తదితరులు పాల్గొన్నారు. ఆరోగ్య, పశువైద్య శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

● పాదర్తి, రంగాయపాలెం(ఒంగోలు గ్రామీణం), న్యూస్‌టుడే: పేదల సంక్షేమం కోసమే జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఒంగోలు నియోజకవర్గ ప్రత్యేకాధికారిణి, మెప్మా పీడీ అన్నపూర్ణ అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా కొత్తపట్నం మండలం పాదర్తి, రంగాయపాలెం గ్రామాల్లో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలస్థాయి అధికారుల బృందం మీ గ్రామాలకు వచ్చిన నేపథ్యంలో సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, తహసీల్దార్ సుబ్బారావు, ఈవోఆర్డీ అజిత, గృహనిర్మాణ శాఖ ఏఈ భగవాన్, విద్యుత్‌శాఖ ఏఈ సురేష్, వెలుగు ఏపీఎం కోటేశ్వరరావు పాల్గొన్నారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న కానుక, చంద్రన్న బీమా పత్రాలను పంపిణీ చేశారు. ఒంగోలు డివిజన్ ప్రత్యేకాధికారి విజయమోహన్ పాదర్తిలో జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై అధికారులకు సూచనలు చేశారు. రంగాయపాలెంలో కొందరు రైతులు వ్యవసాయ బోర్లకు ఉచిత విద్యుత్తును ఉపయోగించుకుని ట్యాంకర్ల ద్వారా హేచరీలకు నీటిని అమ్ముకుంటున్నారని, దీనివల్ల భూగర్భజలాలు అడుగంటుతున్నాయని రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు.



పాతపాడులో చంద్రన్న సరకులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ చిరంజీవి

● పాతపాడు(ఒంగోలు గ్రామీణం) : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల తహసీల్దార్ చిరంజీవి అన్నారు. మండలంలోని పాతపాడు గ్రామంలో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్‌కార్డుల్లో తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామన్నారు. భూ సమస్యలపై వచ్చిన అర్జీలను ఇప్పటికే పరిష్కరించామని వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వేణుగోపాల్, పీఆర్ ఏఈ శివప్రసాద్, గృహనిర్మాణ



దేవరంపాడులో లబ్ధిదారులకు పత్రాలను అందచేస్తున్న మండల ప్రత్యేకాధికారి రవికుమార్

శాఖ ఏఈ నరసింహారావు, వెలుగు ఏపీఎం విజయకుమారి, సాంకేతిక సహాయకురాలు శాంతి, పంచాయతీ సర్పంచి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న కానుక, చంద్రన్న బీమా పత్రాలు పంపిణీ చేశారు.



రంగాయపాలెం: మాట్లాడుతున్న నియోజవర్గ ప్రత్యేకాధికారిణి అన్నపూర్ణ

ఒంగోలు

తెరపై ఈనాడు

రత్నమహల్ - ఇన్‌సిడియస్, గోరంట్ల కాంప్లెక్స్ - ఒక్క క్షణం, జ్యుమంజి, అడ్వంచర్, ఇన్‌సిడియస్, గోపి - ఎంసీఏ, సరోజ్‌మయూరి - 2 కంట్రీస్, తులసీరామ్ - జ్యుమంజి, సత్యం - హలో, జయరామ్- గరుడవేగ.

కార్పొరేషన్ ఖాళీ...

- పనుల కోసం పది రోజులు ఆగాల్సిందే
- ఉద్యోగులంతా జన్మభూమిలో...
- రోజువారీ పనులకు ఆటంకం



గురువారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఖాళీ కుర్చీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థలో ఏదైనా పని కావాలంటే పది రోజులు ఆగాల్సిందే. సిబ్బంది మొత్తం జన్మభూమి కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. గత మూడు రోజులుగా కార్యాలయంలోని దాదాపు అన్ని విభాగాల్లో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ఈ నెల రెండో తేదీన ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమం 11 వరకు కొనసాగుతుంది. ఈ సారి ఉదయం, సాయంత్రం వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించేలా మార్గదర్శకాలు ఇచ్చారు. ఉదయం పూట గ్రామసభలు, సాయంత్రం అన్ని డివిజన్లలో ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో బాటు ముఖ్యమంత్రి ప్రసంగం వీక్షించడానికి టీవీలు ఏర్పాటు చేసి ప్రజల్ని సమీకరించాలి. రోజులకు ఒక అంశం చొప్పున మొత్తం 10 అంశాలపై ప్రతి రోజూ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుంది. గతంలో ఉదయం పూట సభలు జరిగేవి. సాయంత్రం ఉద్యోగులు కార్యాలయంలో పనులకు హాజరయ్యేవారు. ఈసారి ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు జన్మభూమి షెడ్యూలు కొనసాగుతోంది. దీంతో నగరపాలకసంస్థలో మూడొంతుల మంది సిబ్బందికి జన్మభూమి బాధ్యతలు అప్పగించారు. కమిషనర్‌తో పాటు అన్ని విభాగాల ముఖ్య అధికారులంతా జన్మభూమి విధుల్లో ఉండటంతో కార్యాలయం బోసిపోయింది.

115 మందికి 96 మంది జన్మభూమికే....

నగరపాలక సంస్థ కార్యాలయంలో దాదాపు 115 మంది ఉద్యోగులు ఉండగా వారిలో 80 మంది రెగ్యులర్ ఉద్యోగులను, 16 మంది కాంట్రాక్టు సిబ్బందిని జన్మభూమి విధులకు కేటాయించారు. వాస్తవానికి సాయంత్రం జరిగే కార్యక్రమాలకు అంతమంది అవసరం లేకపోయినా జన్మభూమి పేరుతో సాయంత్రం విధులకు ఎవరూ కార్యాలయం వైపు రావడంలేదు. 50 డివిజన్లకు 50 మంది నోడల్ అధికారులను నియమించారు. జూనియర్, సీనియర్ సహాయకులు, ఆర్ఐలు, బిల్ కలెక్టర్లు ఈ విధుల్లో ఉన్నారు. గతంలో ఏ డివిజన్‌లో గ్రామ సభ ఉంటే ఆ డివిజన్ నోడల్ అధికారి ఆ రోజు హాజరయ్యేవారు. ఈసారి అన్ని డివిజన్లలో సాయంత్రం పూట కార్యక్రమాలు జరపాలని ఆదేశాలివ్వడంలో సిబ్బంది మొత్తం క్షేత్రంలో కాలం గడిపేస్తున్నారు. నోడల్ అధికారులు కాక ప్రత్యేకంగా అయిదు బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ఆరుగురు ఉద్యోగులు ఉంటారు. సభలు జరిగే చోట అర్జీల స్వీకరణ, పురసేవ యాప్ డౌన్‌లోడ్ చేయించడం, వచ్చిన అర్జీలను అక్కడికక్కడే ఆన్‌లైన్ చేయడం తదితర పనుల కోసమని కార్యాలయంలో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్లకు కూడా విధులు అప్పగించారు.



ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలో ఇలా...

పేరుకుపోతున్న పనులు...

నగరపాలకసంస్థకు నిత్యం సుమారు 200 మంది వివిధ పనుల మీద వస్తుంటారు. 20 నుంచి 30 వరకు అర్జీలు అందుతాయి. కుళాయిలకు డిపాజిట్లు చెల్లించడానికి, ఇంటి పన్ను పేరు మార్పు కోసం, ఇంటి హద్దుల సర్వే, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల సమాచారం కోసం, ఇంటి నిర్మాణ అనుమతులు ఇలా రోజువారీ పనుల కోసం ప్రజలు కార్యాలయానికి వస్తుంటారు. జన్మభూమి కార్యక్రమంలో కూడా ప్రజలు సమస్యలు చెప్పుకొనే అవకాశం కల్పించినా, కార్యాలయంలో చేయాల్సిన పనుల కోసం వచ్చే వారికి అక్కడ కనీస సమాచారం చెప్పేవారు కూడా లేరు. ప్రతినెలా అయిదో తేదీ లోపు పింఛన్ల పంపిణీ జరుగుతుంది. గ్రామసభల వద్దనే పింఛన్ల పంపిణీ చేపట్టారు. అయితే ఎవరికైనా పెన్షన్ ఆగిపోతే సమాచారం తెలుసుకోడానికి కార్యాలయానికి రావాలి. ఈ విధంగా రోజువారీ పనుల కోసం వచ్చే వారు ఖాళీ కుర్చీలు చూసి నిరాశతో వెనుతిరుగుతున్నారు. జన్మభూమి కార్యక్రమం ముగిశాక సంక్రాంతి సెలవులు వస్తున్నందున పనులు పేరుకుపోతాయని ఉద్యోగులే అభిప్రాయపడుతున్నారు. దీనిపై కమిషనర్ వెంకటకృష్ణతో మాట్లాడగా సాయంత్రం 6 గంటల తరువాత కార్యాలయానికి వచ్చి అత్యవసర పనులు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో 50 డివిజన్లు ఉండటం వల్ల ఎక్కువమంది సిబ్బందిని కేటాయించవలసి వచ్చిందన్నారు. జన్మభూమి సభల వద్ద వచ్చిన సమస్యల్లో అత్యవసరమైన వాటిని వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు.

తల్లిదండ్రులు దేవతా స్వరూపాలు

డాక్టర్ గరికపాటి నరసింహారావు

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: మనల్ని కని, పెంచి పెద్ద చేసి ప్రయోజకులుగా తీర్చి దిద్ది సమాజానికి అందిస్తున్న తల్లిదండ్రులు కంటికి కనిపించే దైవాలని మహాసహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు ప్రవచించారు. వారిని గౌరవించడం బిడ్డలుగా మన ప్రథమ కర్తవ్యమని తెలిపారు. శ్రీగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయం వ్యవస్థాపకురాలు ఆలూరు సీతారామమ్మ జ్ఞాపకార్థం, గురువారం రాత్రి దేవస్థానం ప్రాంగణంలో జరిగిన వకుళారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ధార్మిక ప్రసంగం అందించారు. శ్రీనివాసుని కల్యాణం చూడటం కోసమే యశోదాదేవి వకుళ మాతగా జన్మించడాన్ని గుర్తు చేస్తూ, మహాభారతం, రామాయణంలోని ఘట్టాల ఆధారంగా తల్లిదండ్రుల ప్రాధాన్యాన్ని వివరించారు. మనం సంతానానికి భక్తి-జ్ఞాన-వైరాగ్య మార్గాల గురించి తెలిపితే, వారు ఉత్తమమైన బిడ్డలుగా వృద్ధాప్యంలో మనల్ని ఆదుకుంటారని చెప్పారు. భారతీయ సంస్కృతి మొత్తం పెద్దలను గౌరవించడం మీదనే ఆధారపడి ఉందన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆలూరు వేంకట రమణారావు, ప్రతినిధులు ఆలూరు జ్వాలారామారావు, వేంకటేశ్వరరావు, రామకృష్ణారావు, సీవీ రామకృష్ణ, ప్రరసం అధ్యక్షుడు బి. హనుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ప్రసంగిస్తున్న డాక్టర్ గరికపాటి, హాజరైన భక్తులు

జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థి



విజయకుమార్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్, తదితరులు

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: బేస్‌బాల్ జూనియర్ స్థాయి జాతీయ పోటీలకు ఏబీఎం జూనియర్ కళాశాల విద్యార్థి విజయకుమార్ ఎంపికయ్యారు. గత నెలలో పశ్చిమ గోదావరి జిల్లా నారాయణపురంలో జరిగిన పోటీల్లో విజయ్‌కుమార్ సత్తా చాటారు. ఈ నెల 8నుంచి 10వ తేదీ వరకు గుజరాత్‌లో జరిగే జాతీయ పోటీల్లో ఆంధ్ర జట్టు తరఫున ఆడనున్నాడు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మోజస్ సదానందం, పీడీ డేవిడ్‌రాజు విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం గర్వకారణమన్నారు.

సంకువాని కుంట వద్ద దెబ్బతిన్న పైప్‌లైన్

- రెండు వారాలుగా నిలిచిన నీటి సరఫరా

సంకువాని కుంట(ఒంగోలు గ్రామీణం), న్యూస్‌టుడే: కొత్తపట్నం మండలం సంకువాని కుంట గ్రామ సమీపంలో ఆర్అండ్‌బీ రహదారి వద్ద పైపులైన్ దెబ్బతింది. దీంతో గత రెండు వారాలుగా గ్రామానికి నీటి సరఫరా నిలిచిపోయింది. సంకువానికుంట గ్రామంలో ఇంటింటా నీటిసరఫరా నిమిత్తం వాటర్ ట్యాంక్ నిర్మించారు. మడనూరు గ్రామ సమీపంలో బోరు నిర్మించి, అక్కడి నుంచి గ్రామంలోని ట్యాంకుకు నీటిని పంపింగ్ చేస్తారు. రెండు వారాల క్రితం గ్రామ సమీపంలో ఉన్న ఆర్అండ్‌బీ రహదారిపై వంతెన నిర్మాణం జరుగుతున్న క్రమంలో పైపులైన్ దెబ్బతింది. దీంతో గ్రామానికి నీటి సరఫరా నిలిచిపోయింది. రెండు వారాలైనా అధికారులు పట్టించుకోలేదు. దీంతో గ్రామస్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలంలో కూడా తరచూ పైపులైన్ మరమ్మతులు జరుగుతున్న దృష్ట్యా శాశ్వత పైపులైన్ నిర్మాణం చేపట్టి పరిష్కరించాలని వారు కోరుతున్నారు. గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈ కాలేషాను వివరణ కోరగా, మరమ్మతుల నిమిత్తం పైపులను తరలించామని, వెంటనే నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.



గ్రామస్థులకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా



బలరాం కాలనీ వద్ద మరమ్మతుల కోసం తీసిన గుంత

ఆగని లీకులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పైపులైన్ల నిర్మాణంలో లోపాల కారణంగా తరచూ లీకులు పడి నీరు వృథా కావడంతోబాటు, తాగునీరు సక్రమంగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇస్లాంపేటలోని ఓవర్‌హెడ్‌ట్యాంకు వద్ద నుంచి బలరాంకాలనీ మీదుగా కేశవరాజు కుంట వరకు వేసిన పైపులైన్ తరచూ లీకవుతోంది. అయిదేళ్ల కిందట వేసిన ఈ పైపులైనులో జాయింట్ల వద్ద లోపాల వల్ల పదే పదే లీకులు ఏర్పడుతున్నాయి. తాజాగా బలరాం కాలనీ సమీపంలో పెద్దలీకు ఏర్పడి నీరు వృథా అవుతోంది. ఇప్పటికి రెండుసార్లు మరమ్మతులు చేసినా ఫలితం లేదు. రెండు రోజుల క్రితం మరోసారి బాగు చేశారు. శుక్రవారం గుంతను పూడ్చివేస్తామని, నీటికి ఇబ్బంది లేకుండా విడుదల చేస్తున్నట్లు సిబ్బంది తెలిపారు.

బిల్లుకు వ్యతిరేకంగా నేడు ధర్నాలు

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: రోడ్డు భద్రత బిల్లును వ్యతిరేకిస్తూ ఈ నెల 5వ తేదీన కలెక్టరేట్, అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించనున్నట్లు సీఐటీయూ అనుబంధ సంఘమైన అఖిల భారత రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు గంటినపల్లి శ్రీనివాసులు, టి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా రంగ కార్మికులు జీవనోపాధిని దెబ్బతీసే బిల్లుకు వ్యతిరేకంగా కార్మికులందరూ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మద్యం మత్తులో యువకుడి వీరంగం



బస్సుకు అడ్డంగా పడుకున్న యువకుడు

ఒంగోలు నేర విభాగం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఓ యువకుడు వీరంగం సృష్టించాడు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించాడు. ఈ ఘటన స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద సాగర్ కూడలిలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. సుమారు 30ఏళ్ల వయసు కలిగిన యువకుడు మద్యం మత్తులో బస్టాండ్‌కు వచ్చే బస్సుల్లో ఎక్కడానికి ప్రయత్నించాడు. పోలీసులు వారించి అతన్ని కిందకు దించగా.. చొక్కా విప్పేసి రోడ్డుకు అడ్డంగా పడుకున్నాడు. పలుమార్లు పోలీసులు పక్కకి తప్పించినా మళ్లీ అదే తరహాలో బస్సులను అడ్డుకున్నాడు. సుమారు పావుగంట పాటు శ్రమించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని మందలించి వదిలేశారు.

పర్చూరు

నేడు డిజిటల్ తరగతి గది ప్రారంభం

జొన్నతాళి(మార్టూరు),న్యూస్‌టుడే: మండలంలోని జొన్నతాళి పాఠశాలల్లో విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన డిజిటల్ తరగతి గదిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశిరావు శుక్రవారం ప్రారంభిస్తారని జన్మభూమి కమిటి సభ్యుడు శివరాత్రి శ్రీనివాసరావు వెల్లడించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు జొన్నతాళి విచ్చేస్తారని చెప్పారు.

డబ్బుల విషయంలో ఘర్షణ

చీరాల పట్టణం: డబ్బుల విషయంలో జరిగిన ఘర్షణలో మహిళపై వ్యక్తి దాడిచేసి గాయపరిచారు. ఇంకొల్లుకు చెందిన గోపి అనే వ్యక్తి అదేప్రాంతానికి చెందిన అనిల్‌కు కొంత డబ్బులు ఇవ్వాలి. ఈ విషయంలో ఇరువురు మంగళవారం రాత్రి ఘర్షణ పడ్డారు. దీంతో తన కుమారుడిపై ఎందుకు దాడిచేశావని ప్రశ్నించిన గోపి తల్లి రమాదేవిపై అనిల్ దాడిచేసి గాయపరిచాడు. ఈమె నుంచి అవుట్‌పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసుకున్నారు.

పల్లె ప్రగతికే గ్రామసభలు

జొన్నతాళి, బొబ్బేపల్లి(మార్టూరు),న్యూస్‌టుడే: పల్లె ప్రగతికే జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తోందని జడ్పీటీసీ సభ్యురాలు శివరాత్రి ఈశ్వరమ్మ, తహసీల్దార్ మధుసూదనరావు, డీఏ ఎఫ్రాయిమ్, ఎంపీడీవో శ్రీరామచంద్రమూర్తి, ప్రత్యేక అధికారి ఆర్.ప్రభాకర్‌లు తెలిపారు. మండలంలోని బొబ్బేపల్లి, జొన్నతాళి గ్రామాల్లో గురువారం జన్మభూమి, మాఊరు గ్రామసభలను నిర్వహించారు. మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వారి నుంచి వినతులు స్వీకరించి పరిష్కార మార్గాలను సూచించారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీచేశారు. స్వచ్ఛతకు పెద్దపీట వేయాలని గ్రామాల్లో ప్రదర్శన, చెంబు శవయాత్ర నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఏవో వెంకటకృష్ణ, కొండ్రగుంట వెంకటరావు, ఏపీఎం సురేంద్ర సర్పంచులు పెంటేల రామారావు, శివరాత్రి సుబ్బరత్తమ్మ తదితరులు పాల్గొన్నారు. జొన్నతాళిలో ఏర్పాటుచేసిన పశువైద్యశిబిరాన్ని జడ్పీటీసీ సభ్యురాలు ఈశ్వరమ్మ ప్రారంభించారు.


జొన్నతాళి సభలో ప్రతిజ్ఞ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


బొబ్బేపల్లిలో చెంబు శవయాత్ర చేపట్టిన అధికారులు

చినగంజాంలో...

గొనసపూడి, (చినగంజాం): మహిళల సంక్షేమం కోసం తెదేపా ప్రభుత్వం కృషి చేస్తోందని మండల జన్మభూమి కమిటీ సభ్యులు పొద వీరయ్య, సర్పంచి బత్తుల కల్యాణిలు అన్నారు. గొనసపూడి వాసుల కష్టాలు తీర్చేందుకు అప్పేరు వాగుపై వంతెన నిర్మాణానికి రూ.1.17 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, సహకరించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులకు గ్రామస్థుల తరపున వీరయ్య, కల్యాణిలు కృతజ్ఞతలు తెలిపారు. గొనసపూడి పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం సర్పంచి కల్యాణి అధ్యక్షతన జన్మభూమి- మా ఊరు గ్రామసభ జరిగింది. రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహాల కోసం 20 మంది అర్జీలు ఇచ్చారు. పది పొదుపు సంఘాలకు చెందిన డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాల కింద వచ్చిన రూ.96 లక్షల మంజూరు పత్రాలను అందజేసినట్లు అధికారులు తెలిపారు. 83 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. ముగ్గుల పోటీల్లోని విజేతైన విద్యార్థిని బి.దీపికాచౌదరి, వరస స్థానాల్లో నిలిచిన రాధికాఅశోక్, వలివేటి పద్మావతిలకు బహుమతులను జడ్పీటీసీ మాజీ సభ్యురాలు యార్లగడ్డ లక్ష్మి, ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప అందజేశారు. యూపీ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పలు రకాల ఆటలపోటీల్లో విజేతలకు బహుమతులను మండల ప్రత్యేకాధికారి గణేష్, సర్పంచి కల్యాణి, పొద వీరయ్య, తహసీల్దారు నిర్మల, గ్రామ తెదేపా అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరావు, వి.సత్యనారాయణ, అందజేశారు.


సభలో మాట్లాడుతున్న సర్పంచి బత్తుల కల్యాణి

గంగవరంలో...

గంగవరం (ఇంకొల్లు): ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ లక్ష్మీకుమారి అన్నారు. గురువారం గంగవరంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆమె మాట్లాడారు. సభకు సర్పంచి ఆడె విజయకుమారి అధ్యక్షత వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ సమస్యల సత్వర పరిష్కారానికి గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మండల ప్రత్యేకాధికారి సత్తార్ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారం కోసమే సభలు జరుగుతున్నాయన్నారు. సభలో 110మంది వివిధ సమస్యలపై వినతులు అందచేశారు. 94మంది విద్యార్థులకు రూ.1200వంతున రూ.1.12లక్షలను అందజేశారు. తొలుత ప్రధానోపాధ్యాయుడు కమలేశ్వరరావు ముఖ్యమంత్రి సందేశం వినిపించి జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఆరోగ్యకేంద్రం సిబ్బంది వైద్యశిబిరం నిర్వహించి పరీక్షలు చేసి మందులు అందచేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. చంద్రన్నకానులను పంపిణి చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గుంజి వెంకట్రావు, ఎంపీడీవో స్వరూపరాణి,, వివిధ శాఖల అధికారులు కిరణ్‌కుమార్, వంశీకృష్ణ, రామకృష్ణ, శ్రీనివాసరావు, సుబ్బారావు, మహలక్ష్మి, కార్యదర్శులు పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు

నూతలపాడు (పర్చూరు) న్యూస్‌టుడే: పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రమీలాదేవి కోరారు. పర్చూరు మండలం నూతలపాడులో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివిధ శాఖల అధికారులు వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన పోషకాలు కలిగిన వంటలను అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా మేలు జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన 215 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలను సభలో పంపిణీ చేశారు. పేదలకు రేషనుకార్డులు, సంక్రాంతి చంద్రన్నకానుక పంపిణీ చేశారు. పింఛన్లు, రేషనుకార్డులు, తదితర పథకాలకు 90 అర్జీలొచ్చినట్లు ఉప తహసీల్దార్ జి.ప్రభాకరరావు తెలిపారు. నూతలపాడు జన్మభూమి సభలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. అనంతరం చింతగుంటపాలెంలో జన్మభూమి సభ నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచులు సుమలత, బ్రహ్మచారి, ఆర్ఐ నాగార్జున, దేవాదాయ శాఖ ఈవో రవి, ఏపీఎం రామకృష్ణ, ఉద్యానశాఖాధికారిణి శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం గ్రామంలో ఓడీఎఫ్‌పై చెంబుయాత్ర నిర్వహించారు.

కారంచేడులో...

పర్చూరు, న్యూస్‌టుడే: దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రన్న బీమా వంటి పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని కొనియాడుతూ విద్యార్థులు కారంచేడులో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుంచి కాలువ సెంటర్ వరకు జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.బాలసుబ్రహ్మణ్యం, డి.ఉషారాణి, ఎస్.తారా జ్యోతి, సీహెచ్‌వీ.కుమారి, మల్లేశ్వరరావు, నరసింహారెడ్డి, రజనీకాంత్, బెనర్జీ, ఓంప్రకాష్, పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

కొడవలివారిపాలెంలో...

కొడవలివారిపాలెం, జరుబులవారిపాలెం (కారంచేడు) న్యూస్‌టుడే: పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జడ్పీటీసీ సభ్యురాలు దగ్గుబాటి నాగజ్యోతి కోరారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా కారంచేడు మండలంలోని కొడవలివారిపాలెం, జరుబులవారిపాలెంలో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను అధికారులు వివరించారు. పేదలకు రేషను కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు. స్త్రీశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు జెడ్పీటీసీ సభ్యురాలు నాగజ్యోతి, ఎంపీపీ మాదాసు మరియమ్మ, తదితరులు సీమంతం చేశారు. కార్యక్రమాలలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు జాగర్లమూడి అనిల్‌బాబు, మండల తెదేపా అధ్యక్షులు తిరుమశెట్టి శ్రీహరి, తహసీల్దార్ సీహెచ్ రమేష్, ఎంపీడీవో ఎన్.ఉమ, ఏపీవో లక్ష్మీదేవి, గృహనిర్మాణ శాఖ ఏఈ రాజశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ ఆదినారాయణ, సర్పంచులు కొసరాజు దిలీప్‌కుమార్, కె.ఆదెమ్మ, తదితరులు పాల్గొన్నారు.


గొనసపూడి : పిండి వంటలను పరిశీలిస్తున్న జన్మభూమి బృందం అధికారులు, నాయకులు


సీమంతం నిర్వహిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు నాగజ్యోతి, ఎంపీపీ మరియమ్మ


కారంచేడులో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


గంగవరం సభలో ప్రసంగిస్తున్న తహసీల్దార్ లక్ష్మీకుమారి

దేవాదాయ శాఖ నిర్లక్ష్యంతో వేదన: తహసీల్దార్ బిత్రా

పర్చూరు, న్యూస్‌టుడే: దేవాదాయశాఖ నిర్లక్ష్యంతో వేదన అనుభవిస్తున్నా.. మీరు చేసిన తప్పిదాల కారణంగా ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. రిజిస్ట్రేషన్లు నిలిచిపోతున్నాయంటూ తహసీల్దార బిత్రా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. పర్చూరు మండలం నాగులపాలెం జన్మభూమి సభలో మా భూమి దేవాదాయశాఖకు చెందినదని ఎందుకు నమోదు చేశారని స్థానికులు గురువారం ప్రశ్నించారు. ఆలయం కింద 6 సెంట్లు భూమి ఉంటే ఊరంతా దేవాదాయశాఖకు చెందినదిగా నమోదు చేసి మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సమాధానం చెప్పాలంటూ పట్టుబట్టారు. అభ్యంతరాలను జన్మభూమి సభలలో లిఖితపూర్వకంగా ఇస్తే పరిశీలించి సరిచేసేందుకు చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు తెలియజేసినట్లు ఈఓ రవికుమార్ తెలిపారు. గతంలో ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చాం..మళ్లీ మళ్లీ ఎన్నిసార్లు ఇవ్వాలంటూ గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. నాగులపాలెంలో 3 సెంట్లు ఉన్నట్లు నమోదు చేశారు. రెవెన్యూ దస్త్రాల ప్రకారం 6 సెంట్లు ఉంది.. సరి చేద్దామంటే ఎవరూ ఎందుకు రావడంలేదని తహసీల్దార్ దేవాదాయశాఖ అధికారిని ప్రశ్నించారు. జన్మభూమి సభలు ముగిసిన వెంటనే దేవాదాయశాఖ ఉద్యోగిని తనకు అప్పగిస్తే నెలాఖరులోపు సబ్ డివిజన్ ప్రక్రియ సర్వేయర్ పూర్తి చేస్తారని చెప్పడంతో ప్రజలు శాంతించారు.


ఈవోతో మాట్లాడుతున్న తహసీల్దార్

ఆరోగ్యకర జీవనంపై విద్యార్థుల ర్యాలీ

కోలలపూడి, మార్టూరు, అనంతవరం, యద్దనపూడి, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో విద్యార్థులు ప్రముఖపాత్ర పోషించారు. గ్రామీణప్రాంత ప్రజలు ఆరోగ్యకరమైన జీవనం సాగించాలంటూ ప్రదర్శనలు నిర్వహించారు. మార్టూరు జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎమ్మెస్సెన్ ఉన్నత పాఠశాల బాలలు బ్యానర్లుచేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. కోలలపూడిలో ఖోఖో ఆటఆడారు. ఆయా కార్యక్రమాల్లో డి.డేవిడ్, బాషా, కె.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. అనంతవరం గ్రామంలో ఉన్నత పాఠశాల బాలికలు రంగవల్లులతో స్థానికులను ఆకట్టుకున్నారు.


మార్టూరులో విద్యార్థుల ప్రదర్శన


కోలలపూడిలో ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

పర్చూరు

కూరగాయల ధరలు

వంకాయ: 26, దొండకాయ: 24, బీరకాయ: 40, బెండకాయ: 30, చిక్కుళ్లు: 30, క్యాబేజి: 26, దోసకాయ: 24, దుంప: 22, టమాట:16, క్యారెట్: 60, కాకరకాయ: 36, మిరపకాయ: 30, గోంగూర కట్ట: 5

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

పర్చూరు	8008574100
ఇంకొల్లు	8008574102
చినగంజాం	8008574103
మార్టూరు, యద్దనపూడి	8008574106

గ్యాస్ సమాచారం

పర్చూరు: 01.01.18; చినగంజాం: ఇండేన్ గ్యాస్: 04.01.18; ఇంకొల్లు: ఇండేన్ గ్యాస్: 3.1.18. మార్టూరు: ఇండేన్ గ్యాస్ .01.01.18, భారత్ గ్యాస్ 01.01.18

నేడు జన్మభూమికి మంత్రి సునీత రాక

వీరన్నపాలెం (పర్చూరు): రాష్ట్ర మంత్రి పరిటాల సునీత శుక్రవారం పర్చూరు మండలం వీరన్నపాలెంలో జరిగే జన్మభూమి సభలో పాల్గొంటారని సర్పంచి మక్కెన శేఖరబాబు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో సభ జరుగుతుందని చెప్పారు.

తక్షణం వినియోగంలోకి నీటి పథకాలు

• అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే ఏలూరి

ఇసుకదర్శి(మార్టూరు),న్యూస్‌టుడే: గ్రామీణులకు రక్షిత నీరు అందించేందుకు మరమ్మతులకు గురైన రక్షిత నీటి పథకాలను వినియోగంలోకి తీసుకురావాలని, దీనికోసం మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకశ్రద్ధ చూపుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివారావు తెలిపారు. మండలంలోని ఇసుకదర్శి క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో మరమ్మతులకు గురైన, అసంపూర్తిగా ఉన్న తాగు నీటి పథకాలను గుర్తించి వివరాలు ఇవ్వాలని తెలిపారు. అవసరమైన నిధులను, తాగునీరు అవసరమైన ప్రాంతాల్లో కొత్త పథకాల కోసం అంచనాలు రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఆరు మండలాలకు చెందిన ఏఈలు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి



నాగులపాలెంలో చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు, సర్పంచి గంగాభవాని

మీ సేవా కేంద్రాల్లో ఈ-పాస్‌బుక్‌లు

నాగులుపాలెం (పర్చూరు) న్యూస్‌టుడే: ఈపాస్‌బుక్‌లు మీసేవా కేంద్రాల ద్వారా తీసుకోవచ్చని, రెవెన్యూ కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేదని తహసీల్దార్ బిట్రా శ్రీనివాసరావు తెలిపారు. తాజాగా జరిగే క్రయ, విక్రయాలు, పొరపాట్లు ఉంటే సరిచేయించుకునేందుకు సంబంధించి మాత్రమే రెవెన్యూ అధికారులు విచారణ జరుపుతారన్నారు. తాజాగా కొనుగోలు జరిగిన భూములకు సంబంధించి కొత్తగా పాసుపుస్తకాలు రెవెన్యూ అధికారుల ద్వారా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. భూములు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఆధార్, చరవాణి నంబరు అనుసంధానం చేసినందున మీసేవా కేంద్రాల ద్వారా తీసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించినట్లు వివరించారు. ఇందుకోసం కేవలం రూ. 25లు రుసుం చెల్లిస్తే సరిపోతుందన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా పర్చూరు మండలం నాగులపాలెంలో సర్పంచి కొల్లా గంగాభవాని అధ్యక్షతన గురువారం గ్రామ సభ జరిగింది. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఈ పాస్ పుస్తకాలను తహసీల్దార్ పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. రేషనుకార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక సర్పంచి గంగాభవాని, తహసీల్దార్ శ్రీనివాసరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వరరావు, సర్వేయర్ యు.శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఏఈఈ శివన్నారాయణ, గృహనిర్మాణశాఖ ఏఈ ఖాదర్‌వలి, విద్యుత్ ఏఈ ఘననారాయణ, ఏపీఓ రేణుక, ఈఓఆర్డీ శ్రీలక్ష్మి, ఉపసర్పంచి కొల్లా సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి

పర్చూరు, న్యూస్‌టుడే: కనిగిరిలో ఈనెల 8 నుంచి జరిగే సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ నాయకులు గురువారం పర్చూరులో సైకిల్‌యాత్ర నిర్వహించారు. స్థానిక బొమ్మల కూడలి నుంచి బయలుదేరి ప్రధాన వీధులలో కొనసాగింది. ప్రాంతీయ కన్వీనర్ జి.ప్రతాప్ ఈ సందర్భంగా మాట్లాడారు. సీపీఎం నాయకులు బండి శంకరయ్య, కె.ప్రభుదాసు, బి.ఉదయభాస్కర్, చిమటా వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాసరావు, జూపూడి రోశయ్య, డేవిడ్, యోహాను, తదితరులు పాల్గొన్నారు.



పర్చూరులో సీపీఎం సైకిల్‌యాత్ర

రాత పుస్తకాల పంపిణీ

ఉప్పుటూరు (పర్చూరు) న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి పేద రైతు ఇస్తున్న చేయూత ఆదర్శనీయమని ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదం షఫి అన్నారు. పర్చూరు మండలం ఉప్పుటూరు ఉర్దూ పాఠశాల విద్యార్థులకు నూతలపాడుకు చెందిన రైతు చిమటా వెంకటేశ్వర్లు గురువారం రాత పుస్తకాలను అందజేశాడు.



పుస్తకాలు అందజేస్తున్న రైతు చిమటా వెంకటేశ్వర్లు

సమాచారం

మార్టూరు: మార్టూరు కూరగాయల మార్కెట్‌లో గురువారం రైతుల నుంచి 10 కిలోల కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. వంకాయలు (130 - 150), బెండకాయలు (180 - 230), దొండకాయలు (90-100), కాకరకాయలు (180-200), గోరుచిక్కుళ్లు (140-160), బీరకాయలు (160-200), క్యారెట్ (270-300), బీట్‌రూట్ (200-230), క్యాబేజి (80-100), క్యాలీఫవర్ (100-120), మిర్చి (120-190), మునగకాయలు (1200-1300), పొట్లకాయలు (100-130), బంగాళదుంపలు (100-120), ఉల్లిపాయలు (300-330), టమాటా (26 కిలోలు రూ. 100- 150), దోసకాయలు (50 కిలోలు రూ.500-6000), సొరకాయ (ఒకటి రూ.4- 6).

ప్రజా సహకారంతోనే స్వచ్ఛత సాధ్యం

యనమదల(యద్దనపూడి),న్యూస్‌టుడే: గ్రామాల్లో స్వచ్ఛత నెలకొల్పేందుకు ప్రజల సహకారం, తోడ్పాటు ఎంతో ముఖ్యమని ఎంపీపీ వేల్పుల దేవమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు ఇంటూరి సౌజన్య కోరారు. మండలంలోని యనమదలలో గురువారం జన్మభూమి- మాఊరు గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వం నూరు శాతం బహిరంగ మలవిసర్జనలేని గ్రామాల స్థాపనే లక్ష్యంగా పనిచేస్తోంద న్నారు. ఇందుకు ప్రజలు తమవంతు సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా సభలో జన్మభూమి ప్రతిజ్ఞ నిర్వహించారు. మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీచేశారు కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఉపసర్పంచి మక్కెన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జంపని దంపతులకు పౌర సన్మానం

జంపని లక్ష్మీనారాయణ, కస్తూరి దంపతులను యనమదల పంచాయతీ పాలకవర్గం గురువారం పౌర సన్మానం నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని చింతపల్లిపాడు గ్రామ శ్మశానం అభివృద్ధికి రూ. 5 లక్షలు వితరణగా జంపని దంపతులు అందజేశారు. జన్మభూమి సందర్భంగా ఉపసర్పంచి డాక్టర్ మక్కెన రాంబాబు నేతృత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు లక్ష్మీనారాయణ దంపతులను ఘనంగా సత్కరించారు. ఆయన దాతృత్వాన్ని కొనియాడారు.



జంపని లక్ష్మీనారాయణ, కస్తూరి దంపతులను సన్మానిస్తున్న యనమదల పంచాయతీ పాలకులు

పరిశుభ్రతపై ప్రదర్శన

మున్నంవారిపాలెం, (చినగంజాం), న్యూస్‌టుడే: జన్మభూమి- మన ఊరు కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ మున్నంవారిపాలెంలో గురువారం ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు సిద్ధం నాగమల్లేశ్వరరావు, నరహరి చంద్రశేఖరరావు, పి. హిమంతేశ్వరీ, నాగకుమారి, గ్రామస్థులు, విద్యార్థులు, చంద్రన్న సంచార చికిత్స కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన తగదు

పర్చూరు, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన తగదని, దీన్ని విడనాడాలంటూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని ఉప్పుటూరు సమీపంలో ఉన్న రాష్ట్ర గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల నుంచి నినాదాలు చేస్తూ గురువారం ప్రదర్శన నిర్వహించారు. బొమ్మల కూడలి వరకు కొనసాగింది. బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన వల్ల ఏర్పడే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. పరిశుభ్రతను పాటిద్దాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అంటూ విద్యార్థులు నినదించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చినగంజాం: ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



పర్చూరులో ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల విద్యార్థులు

సంతనూతలపాడు

గ్రామాభివృద్ధే ముఖ్యమంత్రి ధ్యేయం



నృత్య ప్రదర్శనలో చిన్నారులు

మద్దిపాడు, న్యూస్‌టుడే: పల్లెలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ పేర్కొన్నారు. గార్లపాడు, అన్నంగిలో ఎంపీడీవో సీహెచ్ కృష్ణ ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. విజయకుమార్ మాట్లాడుతూ గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు, పక్కా ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అన్నంగిలో శ్మశానవాటిక, రహదారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెదేపా నాయకుడు రావిపాటి శ్రీనివాసరావు కోరారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. గార్లపాడులో 22 అర్జీలు రాగా పది అక్కడే పరిష్కరించారు. అన్నంగిలో 19 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేశారు. ముందుగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముగ్గులు, చిన్నారులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు చినరామాంజమ్మ, సర్పంచి మస్తానమ్మ, తెదేపా మండలాధ్యక్షుడు జయంత్‌బాబు, కార్యదర్శి శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షుడు పోతినేని శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్లు రఘురాం, రామలింగం, బీసీ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ, మండలస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎన్ విజయ్‌కుమార్

ఉచిత పశువైద్య సేవలు

ఎండ్లూరు (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: ఎండ్లూరులో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ముందుగా శిబిరాన్ని సర్పంచి బొమ్మినేని సుబ్బారావు ప్రారంభించారు. పశు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. గురువారం.. . నాగులుప్పలపాడు, ఓబన్నపాలెం, చవటపాలెంలో జన్మభూమి- మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. నాగులుప్పలపాడు సభలో ఆయన మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. మండలంలో తాగు, సాగు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో 15 వేల మంది రైతులకు రూ.63 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బీఎన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛను, రేషన్‌కార్డు, ఎన్టీఆర్ గృహాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చంద్రన్న బీమాలో ప్రతి ఒక్కరు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మండలంలో రూ.27 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మరో రూ.15 కోట్లతో చెక్‌డ్యామ్ నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. త్వరలోనే ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. నాయకులు మారెళ్ల వెంకట శేషయ్య... గ్రామంలో తాగు నీటి సమస్య ఉందన్నారు. ఆర్వో ప్లాంటు రెండేళ్లగా నిరుపయోగంగా మారిందన్నారు. చెరువుకు వర్షం నీరు వచ్చే మార్గాలు పూడిపోయాయన్నారు. గ్రామంలో రెండు వేల ఎకరాల మాగాణి ఉందని... నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. స్పందించిన విజయ్‌కుమార్ నీరు-చెట్టు కార్యక్రమంలో భాగంగా చెరువులో పూడికతీత పనులను చేపడతామన్నారు. తాగునీటి విషయమై మంత్రి లోకేష్‌తో మాట్లాడామన్నారు. అన్ని సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. సభలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ముందుగా పరిశీలించారు. అనంతరం ఉపకార వేతనాలను, చంద్రన్న సరకులు, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. చిన్నారులకు ఎమ్మెల్సీ బలరాం అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎంపీపీ వీరయ్య చౌదరి, ఎంపీడీవో కవితా చౌదరి, పలుశాఖాధికారులు పాల్గొన్నారు.



పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ బలరాం, విజయ్‌కుమార్

సమాంతర పాలన సాగిస్తున్నారు...

సర్పంచి మారెళ్ల రాజ్యలక్ష్మి, ఆమె భర్త, సొసైటీ అధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు (శాంత)... సభ నుంచి అర్ధంతరంగా వెళ్లిపోయారు. ముందుగా సర్పంచి అనుమతితో వెంకటేశ్వర్లు గ్రామంలోని సమస్యలను వివరించారు. సర్పంచికి తెలియకుండా పనులు జరుగుతున్నాయన్నారు. పంచాయతీకి సమాంతరంగా మరో పాలన కొనసాగుతోందని వాపోయారు. పలు సమస్యలను ప్రస్తావించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అడ్డు చెప్పారు. ఇందుకు వెంకటేశ్వర్లు నిరసన తెలిపారు. సమస్యలు చెబుతుంటే తనను ఎలా అడ్డుకుంటారంటూ ప్రశ్నించారు. నిరసన తెలుపుతూ సభ నుంచి వెళ్లిపోయారు.

ఓబన్నపాలెంలో రెండు గంటలు నిలిపివేత...

ఓబన్నపాలెంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలంటూ రెండు గంటల పాటు జన్మభూమి కార్యక్రమాన్ని గ్రామస్థులు నిలిపివేశారు. శ్మశాన సమస్య, భూముల ఆన్‌లైన్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. వాటికి పరిష్కారం చూపాకే గ్రామసభ జరపాలని డిమాండ్ చేశారు. తహసీల్దారు సుజాత... శ్మశానవాటిక సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. అనంతరం జన్మభూమి సభ కొనసాగింది.

పేదల సంక్షేమానికి కృషి

రుద్రవరం (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి తెదేపా ప్రభుత్వం కట్టుబడి ఉందని నియోజకవర్గ తెదేపా బాధ్యుడు బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం... రుద్రవరం, ఎండ్లూరులో జన్మభూమి - మాఊరు గ్రామసభలు నిర్వహించారు. రుద్రవరంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేస్తున్నామన్నారు. దేశంలోనే రాష్ట్రాన్ని ప్రథమంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రుద్రవరంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు, ఎన్టీఆర్ గృహాల మంజూరుతో పాటు రహదారులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. చీమకుర్తి నుంచి గురవారెడ్డిపాలెం, మద్దిపాడు వరకు రహదారి నిర్మాణాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గురవారెడ్డిపాలెం-రుద్రవరం రహదారి సమస్యను పాఠశాల విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకురాగా... సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎండ్లూరులో ఎంపీపీ మాదాల అనిత మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి జన్మభూమి సభలను వినియోగించుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి పథకం అందరికీ అందేలా చూస్తున్నట్లు తెలిపారు. రుద్రవరంలో పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. చంద్రన్న సరకులు, ఉపకార వేతనాలు, నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి మురళీకృష్ణ, సర్పంచి బొమ్మినేని సుబ్బారావు, కూకట్ల విజయమ్మ, తహసీల్దారు నీలకంఠేశ్వరరావు, సూపరింటెండెంట్ దేవసేనకుమారి, నాయకులు, ఆయా శాఖాధికారులు పాల్గొన్నారు.



ఎండ్లూరులో చంద్రన్న సరకులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అనిత, జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు

పథకాల మంజూరుకు అర్జీలు

చీమకుర్తి (గోనుగుంట), న్యూస్‌టుడే: రేషన్ కార్డులు, పింఛన్లు జారీ చేయాలంటూ పలువురు జన్మభూమి - మా ఊరు గ్రామసభలో అర్జీలు అందజేశారు. గోనుగుంటలో గురువారం జరిగిన సభకు సర్పంచి కె.వెంకాయమ్మ అధ్యక్షత వహించారు. తహసీల్దారు యు.అశోకవర్ధన్ కార్యక్రమం ప్రాధాన్యాన్ని వివరించారు. రేషన్ కార్డులు, పింఛన్లు, భూముల సర్వే తదితరాల కోసం 33 అర్జీలు అందాయి. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కె.ప్రశాంతి, ఉమాశంకర్, కృపా వరప్రసాద్, నాగమణి, ఎం.మూర్తి, డి.వెంకటేశ్వర్లు, శ్రీహరి, వెంకట్రావు, వెంకటేశ్వరరెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దారు అశోకవర్ధన్

7న ముగ్గుల పోటీలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: రోటరీ బాలోత్సవ్-2018లో భాగంగా ఈ నెల 7న బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు చీమకుర్తి రోటరీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకూరి రఘుకిరణ్, అధ్యక్ష, కార్యదర్శులు శిద్దా సురేష్‌కుమార్, ముప్పూరి చలమయ్య తెలిపారు. చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు జరగనున్నాయని చెప్పారు. ఆసక్తిగల వారు ఆ రోజు ఉదయం తొమ్మిది గంటల్లోగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. 7న స్థానిక డాక్టర్ చెరుకూరి వెంకటేశ్వర్లు ఇండోర్ క్రీడా ప్రాంగణంలో క్విజ్ ఫైనల్ పోటీలు జరగనున్నాయని చెప్పారు. తుది పోరుకు 11 జట్లు అర్హత సాధించినట్లు వెల్లడించారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేలా నిర్వహిస్తున్న బాలోత్సవ్ పోటీలను గత రెండేళ్లుగా తిలకిస్తున్న చైనా గ్రానైట్ వ్యాపారి జంగ్ షావో మింగ్ ఈ ఏడాది బాలోత్సవ్ కార్యక్రమాల్లో భాగస్వామి అయ్యేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు.

రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



చీమకుర్తిలో మోటారును అందజేస్తున్న దృశ్యం

చీమకుర్తి, న్యూస్‌టుడే: అధికారికంగా విద్యుత్తు మోటార్లు ఉన్న రైతులకు ఈఈఎస్ఎల్ సంస్థ వారు అందజేస్తున్న అయిదు నక్షత్రాల మోటర్లను సద్వినియోగం చేసుకోవాలని ఒంగోలు విద్యుత్తు డీఈ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఉచితంగానే ఈ మోటార్లను అందజేస్తున్నట్లు చెప్పారు. చీమకుర్తిలోని గోగినేని వెంకటేశ్వర్లు, రావిపాటి వెంకట సుబ్బారావు అనే రైతుల పొలాల వద్ద ఏర్పాటు చేసిన మోటార్లను గురువారం డీఈ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జీపీఎస్ వ్యవస్థ అనుసంధానంతో ఏర్పాటు చేస్తున్న ఈ మోటార్లను చోరీ చేసేందుకు అవకాశం ఉండదన్నారు. సాధారణ మోటర్లతో పోల్చుకుంటే 30 శాతం విద్యుత్తు ఆదా అవుతుందన్నారు. ఇంటి నుంచే రిమోట్ సెల్ ద్వారా వీటిని నిర్వహించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈలు డి.వెంకటేశ్వర్లు, మురళి, గాలి సుబ్రహ్మణ్యం చౌదరి తదితరులు పాల్గొన్నారు.



గాలిపంకాలు అందజేస్తున్న దాతలు

గాలి పంకాల వితరణ

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తిలోని షిర్డీ సాయి ఆలయానికి కొణిజేటి కాశీవిశ్వనాథం, వేమా వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులు గురువారం పది గాలి పంకాలను అందజేశారు. ఆలయ ధర్మకర్త మారం వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో... ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

తెరపై ఈనాడు

ఒంగోలు: రత్నమహల్ - ఇన్‌సిడియస్, గోరంట్ల కాంప్లెక్స్ - ఒక్క క్షణం, జుమంజీ, అడ్వంచర్, ఇన్‌సిడియస్, గోపి - ఎంసీఏ, సరోజ్ మయూరి - 2 కంట్రీస్, తులసీరామ్ - జ్యుమంజీ, సత్యం - హలో, జయరామ్ - గరుడవేగ.

సంతనూతలపాడు

స్వచ్ఛాంధ్ర సాకారం చేద్దాం



బండ్లమూడిలో ర్యాలీలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.వి.సుబ్బారావు



స్వచ్ఛాంధ్ర ప్రాముఖ్యతను వివరిస్తున్న విద్యార్థిని

బండ్లమూడి (చీమకుర్తి), న్యూస్‌టుడే: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాముఖ్యతనిస్తూ అందరూ స్వచ్ఛాంధ్ర సాకారంలో భాగస్వాములు కావాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.వి.సుబ్బారావు పేర్కొన్నారు. చీమకుర్తి మండలం బండ్లమూడి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బహిరంగ మల, మూత్ర విసర్జన లేకుండా వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకునేలా విద్యార్థులు తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. అందరూ కచ్చితంగా మరుగుదొడ్లు వినియోగించుకోవాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచి వై.శేషిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి - మా ఊరు గ్రామ సభలో ఆయా సమస్యలపై 30కి పైగా అర్జీలు వచ్చాయి. ఎంపీడీవో కె.కుసుమకుమారి, ఎంఈవో టి.కిశోర్‌బాబు, ప్రధానోపాధ్యాయిని కె.ఉషావాణి, ఎ.వీరారెడ్డి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

- జన్మభూమి కార్యక్రమంలో భాగంగా చీమకుర్తి పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలల విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. బహిరంగ మల మూత్ర విసర్జన వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు అంతా పాటుపడాలని నినాదాలు చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఛైర్మన్ కొత్రపు రాఘవరావు ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని పలు వీధుల్లో ప్రదర్శన సాగింది. కమిషనర్ బి.శ్రీనివాసులు, వైస్ ఛైర్మన్ గంగాధరరావు, ప్రధానాచార్యులు కె.వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.



చంద్రపాడులో ఖోఖో ఆడుతున్న విద్యార్థులు



చీమకుర్తి కళాశాల విద్యార్థుల ర్యాలీ

వరి పంటను కాపాడాలని వినతి



ఎండిపోతున్న వరి పంట

దొడ్డవరప్పాడు (మద్దిపాడు), న్యూస్‌టుడే: నీరిచ్చి తమ ప్రాంతంలోని వరి పంటను కాపాడాలని దొడ్డవరప్పాడు, పెదకొత్తపల్లి గ్రామాల రైతులు కోరుతున్నారు. గతంలో కురిసిన వర్షాలతో ముదిగొండిలో నీరు చేరింది. ఆ నీటి ఆధారంగా రెండు గ్రామాల్లో 500 ఎకరాలకు పైగా వరి సాగు చేశారు. పంట పొట్టకు వచ్చే దశలో వాగులో నీళ్లు నిండుకున్నాయి. దీంతో పది కిలోమీటర్ల దూరం నుంచి మోటార్లతో నీటిని తోడుకుని కొంత పంటను కాపాడుకున్నారు. ఇటీవల గుండ్లకమ్మ కుడి కాలువ నుంచి ఆరుతడికి నీరు అందించినా... ఎగువ రైతులు మోటార్లు పెట్టుకోవడంతో దిగువకు నీళ్లు అందలేదు. వచ్చిన కొద్దిపాటి నీటిని కొందరు జామాయిల్, సుబాబుల్ తోటలకు పెట్టుకున్నారు. ప్రస్తుతం దొడ్డవరప్పాడు, పెదకొత్తపల్లిలో సాగులో ఉన్న వరి పంట పూర్తిగా ఎండిపోయే స్థితికి చేరింది. ఒక్క తడి అందిస్తే పంట చేతికొచ్చే అవకాశం ఉందని... లేదంటే రైతులంతా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని మాజీ సర్పంచి గోరంట్ల చిరంజీవి, ఇతర రైతులు పేర్కొన్నారు. అధికారులు తగిన చర్యలు చేపట్టి చివరిదశలో ఉన్న వరి పంటకు నీరిచ్చి కాపాడాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.



సరకులు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు షేక్ ఇమాంమ్‌బీ, తెదేపా మండలాధ్యక్షుడు ఖాజావలి

చంద్రన్న సరకుల పంపిణీ

మద్దిరాలపాడు (నాగులుప్పలపాడు), న్యూస్‌టుడే: మద్దిరాలపాడులో చంద్రన్న సంక్రాంతి కానుక సరకులను గురువారం పంపిణీ చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు షేక్ ఇమాంబీ, తెదేపా మండలాధ్యక్షుడు ఖాజావలి చేతుల మీదగా వీటిని అందజేశారు. సరకులతో పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి వెంకట్రావు, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్లూరి కృష్ణారావు, నాయకులు అంజయ్య పాల్గొన్నారు.

రహదారి పనులకు శంకుస్థాపన

గంగవరం (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: గంగవరం నుంచి బొడ్డువారిపాలెం వరకు నిర్మించనున్న రహదారి పనులకు ఎంపీపీ మాదాల అనిత గురువారం శంకుస్థాపన చేశారు. రూ.2 లక్షలతో మట్టి రహదారి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి మంచికంటి వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఖాజా శ్రీనివాసరెడ్డి, సర్పంచులు వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నీళ్లు లేక వసతిగృహం విద్యార్థుల ఇక్కట్లు!



బయట నుంచి నీరు తెచ్చుకుంటున్న విద్యార్థులు

మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడులోని ఎస్సీ వసతి గృహంలో నీళ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు వారాలుగా నీరు రాకపోవడంతో బయట ఉన్న చేతిపంపు నుంచి నీళ్లు తీసుకెళుతున్నారు. వసతిగృహంలో బోరు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నా... గత నెల రోజులుగా సంబంధిత గుత్తేదారు మోటారు ఏర్పాటు చేయలేదని వసతిగృహం సిబ్బంది చెబుతున్నారు. కనీస అవసరాలకూ నీళ్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు చేపట్టి... నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాల్సి ఉంది.



గులాబీ మొక్క అందజేస్తున్న వెంకట సురేష్, రోహిణీ లక్ష్మి దంపతులు

గులాబీ మొక్కల పంపిణీ

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు), న్యూస్‌టుడే: వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఉప్పుగుండూరులో గులాబీ మొక్కలను గురువారం పంపిణీ చేశారు. క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు కొంజేటి వెంకట సురేష్ భార్య రోహిణీ లక్ష్మి జన్మదిన వేడుక సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. స్థానిక ప్రాథమిక పాఠశాలకు పంకాలు అందజేశారు. వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఒక్కో గులాబీ మొక్క అందజేశారు. వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభాకర్, అమరా వేణు, సుబ్బారావు, శ్రీరాములు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

సంతనూతలపాడు	80085 52692
మద్దిపాడు	70939 81622
చీమకుర్తి	80085 74078

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

నిడమానూరు (నాగులుప్పలపాడు), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని దాత, పూర్వ విద్యార్థి డాకా వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం... నిడమానూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు, ఆట వస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 30 జతల క్రీడా దుస్తులు, రూ.25 వేల విలువ చేసే క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయిని ఈదర దేవసేన, విశ్రాంత పీడీ సుబ్బారావు, పాఠశాల పీడీ గడ్డం వెంకటరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పాఠశాలకు క్రీడా దుస్తులు అందజేస్తున్న వెంకటకృష్ణారెడ్డి

యర్రగొండపాలెం

విద్యార్థులకు టై, బెల్టుల అందజేత

నడిగడ్డ(త్రిపురాంతకం):నడిగడ్డ పాఠశాల విద్యార్థులకు ఎంఈవో కె.తులసి మల్లికార్జున నాయక్ ఏకరూప దుస్తులు, టై, బెల్టులను, గుర్తింపు కార్డులను గురువారం అందజేశారు. వీటితో పాటు ఎస్‌ఏ-రెండో పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కిరణ్‌కుమార్, సర్పంచి చిన్నకుమార్, ఎస్‌ఎంసీ ఛైర్మన్ జి.ఆవులయ్య పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం నమోదు చేయించుకోవాలి

పుల్లలచెరువు, న్యూస్‌టుడే: ఈ నెల ఆరవ తేదీ లోపు పంట నష్టపరిహారం నమోదు చేయించుకోవాలని వ్యవసాయశాఖ అధికారి జవహర్‌లాల్‌నాయక్ తెలిపారు. ఇప్పటివరకు మండలంలో సుమారు 80 శాతం మేర నష్టపరిహారం నమోదు చేయడం పూర్తయినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



చంద్రన్న బీమా పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, రవీంద్ర, పీడీ పోలప్ప



రైతురథం పథకం కింద ట్రాక్టర్‌ను పంపిణీ చేస్తున్న ఈవోఆర్డీ వెంకటరెడ్డి



రామచంద్రకోటలో ప్రసంగిస్తున్న మండల ప్రత్యేక అధికారి జయచంద్రారెడ్డి



మొగుళ్లపల్లెలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పథకాలు అర్హులకు చేరేందుకే 'జన్మభూమి'

● ఎమ్మెల్యే డేవిడ్‌రాజు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరేందుకే జన్మభూమి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డేవిడ్‌రాజు అన్నారు. గురువారం మండలంలోని గంగపాలెం గ్రామంలో జన్మభూమి-మా ఊరు గ్రామ సభ జరిగింది. కార్యక్రమానికి సర్పంచి మాగులూరి చిన్నయోగయ్య అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగపాలెం గ్రామంలో సుమారు రూ.80 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ.30 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. తెదేపా జిల్లా పరిషత్తు మాజీ ఉపాధ్యక్షుడు మన్నె రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నడూ లేనంతగా ఈ గ్రామాన్ని అభివృద్ధి పరిచిందన్నారు. ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీడీ పోలప్ప మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న బీమా పత్రాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు, మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి, ఏపీవో సాంబశివరావు, ఏవో బాలాజీ గంగాధర్, హౌసింగ్ ఈఈ తారక రామారావు, ఐకేపీ ఏపీఎం సాగర్, తెదేపా నాయకులు చేకూరి ఆంజనేయులు, ఎస్కే జిలాని, వేగినాటి శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడపిలో...

మేడపి(త్రిపురాంతకం), న్యూస్‌టుడే: ప్రజాసాధికార సర్వేలో నమోదైన వారే ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హులవుతారని తహసీల్దారు జి.జయపాల్ తెలిపారు. మండలంలోని మేడపిలో గురువారం 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలు నిర్వహించారు. జడ్పీ హెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు బి.భీమశేఖరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఏవో డి.బాలాజీ నాయక్ పర్యవేక్షణలో ప్రభుత్వం రాయితీ కింద రైతు రథం ద్వారా మంజూరు చేసిన ట్రాక్టర్‌ను లబ్ధిదారులకు అందజేశారు. డీలర్ గుర్రం ఆదినారాయణ ఆధ్వర్యంలో కార్డు దారులకు సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. అనంతరం గణపవరం, ఎండూరివారిపాలెం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.మాణిక్యరావు, తెదేపా మండల పార్టీ కన్వీనర్ ఊట్ల సీతారామయ్య, మండల ప్రత్యేకాధికారి పి.చిన్నబాబు, ఎంపీడీవో కె.మాణిక్యరావు, ఎంపీపీ నీలం చెన్నమ్మ, వైస్ ఎంపీపీ కె.మాధవి, సర్పంచులు కోటమ్మ, డి.నభెమ్మ, సుబ్బారావు, ఎన్.జయప్రకాష్, జి.గురవయ్య, కె.నాగేశ్వరావు, కె.ఆంజనేయులు అధికారులు పాల్గొన్నారు.

పుల్లలచెరువులో...

ఇసుకత్రిపురవరం(పుల్లలచెరువు), న్యూస్‌టుడే: ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న రాయితీలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఈవోఆర్డీ వెంకటరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఇసుకత్రిపురవరం, మానేపల్లి పంచాయతీల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. రైతురథం పథకం కింద ఎస్.పెద్ద వెంకటేశ్వర్లుకు రూ.5.50 లక్షలు విలువ కలిగిన ట్రాక్టర్‌ను ఈవోఆర్డీ పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుక కింద నిత్యావసర సరకులు, రేషన్‌కార్డులను తహసీల్దారు సులోచన పంపిణీ చేశారు. వెలుగు శాఖ ఆధ్వర్యంలో 141 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గత జన్మభూమి గ్రామసభలో ఇచ్చిన అర్జీలకు పరిష్కారం లభించలేదని, వాటిపై వివరణ ఇవ్వాలని అధికారులను ప్రశ్నించారు. ఐ.టి.వరంలో 47, మానేపల్లిలో 129 అర్జీలు అందినట్లు ఈవోఆర్డీ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు శీలం వెంకటరమణ, బాలీబాయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాలలో...

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి డీఎఫ్‌వో జయచంద్రారెడ్డి ప్రజలకు సూచించారు. మండలంలోని రామచంద్రకోట, కటకానిపల్లె గ్రామాల్లో గురువారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన రేషన్‌కార్డులు, సంక్రాంతి చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. రెండు పంచాయతీలో 472 మంది తమ సమస్యలపై అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దారు వేణుగోపాల్, ఎంఈవో బి.మస్తాన్‌నాయక్, ఎస్సై రామకోటయ్య, కటకానిపల్లె సర్పంచి వెన్నా సుబ్బమ్మ, మండల వ్యవసాయాధికారి వసంతంరావు, పశువైద్యాధికారి రాము, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, నీటిపారుదలశాఖ ఏఈలు శ్రీనివాసరావు, భ్రమరాంబిక, పోలురాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో...

మొగుళ్లపల్లె(యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఉపయోగపడుతుందని తహసీల్దారు రత్నకుమారి అన్నారు. గురువారం మండలంలోని మొగుళ్లపల్లె గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. స్థానిక సమస్యలతో పాటు ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఎంఈవో ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకుని స్వచ్ఛగ్రామాన్ని నిర్మించుకోవాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి నాగేంద్రబాబు, మాజీ సర్పంచి సుబ్బారావు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దారు జయపాల్

అధికారులతో గ్రామస్థుల వాగ్వివాదం... వెళ్లిపోయిన ఎమ్మెల్యే

పెద్దారవీడు, న్యూస్‌టుడే: మండలంలోని తంగిరాలపల్లిలో గురువారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డేవిడ్‌రాజు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతున్న సమయంలో గ్రామస్థులు అడ్డుతగిలి పంచాయతీలోని తమ భూములు ఇతరులకు ఆన్‌లైన్ చేసి పాసు పుస్తకాలు మంజూరు చేసి చాలా రోజులుగా ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకే పరిష్కారం చూపలేదని, అవినీతి చేసిన అధికారులు ఎవరూ కార్యక్రమాలకు రాకుండా ఇన్‌ఛార్జి అధికారులను తీసుకువచ్చి ఏ సమస్య అడిగినా తెలియదని సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అవినీతికి పాల్పడిన నాయకులు ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాసు పుస్తకాలు ఆన్‌లైన్ చేసిన వారి పేర్లను తొలగించి గ్రామానికి చెందిన రైతులకు వర్తింపచేసేలా చేస్తానని అన్నారు. అయినప్పటికీ శాంతించని రైతులు అధికారులతో వాగ్వివాదం చేయగా ఎమ్మెల్యే ఆగ్రహించి కార్యక్రమం మధ్యలోనే వెళ్లిపోయారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. తర్వాత అధికారులు కూడా కార్యక్రమాన్ని ముగించి వెళ్లిపోయారు.



ఎమ్మెల్యే సమక్షంలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు

ఉపాధి కూలీలకు నగదు ఇచ్చేందుకు చర్యలు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: కూలీలకు అందని వేతనాలపై తదుపరి చర్యలు తీసుకొనేందుకు స్థానిక పంచాయతీ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్ణయించారు. మండలంలో ఉపాధిహామీ పథకం, వాటర్‌షెడ్, వెలుగు పథకాల ద్వారా కూలీలుగా పని చేసిన వారికి రూ.36 లక్షల నిధులు సస్పెండ్ అకౌంట్లలో ఉన్నాయి. వై.పాలెం పంచాయతీలో రూ.11 లక్షలు కూలీలకు అందలేదు. ఈ సమస్య తీర్చేందుకు ఏపీవో సాంబశివరావు ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ నరసింహచారి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి నగదు అందని కూలీల జాబ్‌కార్డు నెంబర్, ఆధార్‌నంబర్లు, బ్యాంకు ఖాతాల జెరాక్స్‌లు సేకరించారు. నిధులు కూలీల ఖాతాల్లో జమ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



కూలీల ఆధార్, ఖాతానంబర్లను సేకరిస్తున్న ఉపాధి సిబ్బంది

పింఛన్ల కోసం తప్పని నిరీక్షణ

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: పింఛను నగదు తీసుకునేందుకు పండుటాకులకు నిరీక్షణ తప్పడం లేదు. ఓ పక్క బ్యాంకుల్లో సరిపడా నగదు లేకపోవడం.. మరోపక్క ఇచ్చిన నగదును పంచేందుకు సర్వర్ పనిచేయకపోవడంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. అన్ని గ్రామాల్లోనూ పింఛను పంపిణీ కేంద్రాల వద్ద వృద్ధులు పడిగాపులుగాస్తున్నారు. నియోజకవర్గంలోని వై.పాలెం, పుల్లలచెరువు మండలాల్లో ఇదే సమస్య నెలకొంది. గురువారం సాయంత్రానికి వై.పాలెం మండలంలో 39.79 శాతం, పుల్లలచెరువు మండలంలో 28.94 శాతం మాత్రమే పంపిణీ జరిగింది. జిల్లాలో అతి తక్కువ పంపిణీ ఇక్కడే జరిగింది. ఈ రెండు మండలాలకు వై.పాలెం బ్యాంకు ప్రధాన బ్రాంచి కావడంతో నగదు కొరత ఏర్పడింది. సర్వర్ మొరాయించడంతో పొద్దుపోయే వరకూ పంపిణీ జరుగుతోంది. నాలుగురోజులుగా పింఛనుకోసం లబ్ధిదారులు తిరుగుతున్నారు.



వీరభద్రాపురంలో కేంద్రం వద్ద వేచిఉన్న వృద్ధులు

యర్రగొండపాలెం

తెరపై ఈనాడు

యర్రగొండపాలెం పట్టణం: శ్రీవెంకటేశ్వర:(ఎంసీఏ): శ్రీశ్రీనివాస: (హలో): గాయత్రి: (2 కంట్రీస్)

పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన


చెంబు శవయాత్ర చేస్తున్న అమానిగుడిపాడు గ్రామస్థులు

అమానిగుడిపాడు(యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకుని ఆరుబయట మల విసర్జన చేయకుండా నిర్మూలించాలని పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం అమానిగుడిపాడులో మంచంపై చెంచులు ఉంచి గ్రామస్థులతో 'చెంబుకు శవయాత్ర' కార్యక్రమం చేశారు. ఉదయాన్నే చెంబు పట్టుకు వెళ్లే అలవాట్లకు స్వస్తిపలికి మరుగుదొడ్డిని వినియోగించుకోవాలంటూ గ్రామంలో ర్యాలీ చేపట్టారు.

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌పై గురువారం యర్రగొండపాలెంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని గురుకుల, మినీగురుకుల, ప్రభుత్వ జూనియర్ కళాశాల తదితర పాఠశాలకు చెందిన విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, శుభ్రత పాటించాలని కోరుతూ ఈ ర్యాలీ జరిగింది. అనంతరం అంబేద్కర్ కూడలిలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పి. అంజయ్య, రాంప్రసాదు, రవికుమార్, బ్రహ్మనాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకంలో...

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: మొక్కలను నాటి వాటిని సంరక్షించడం వల్ల మన భావితరాలకు ఎంతో మేలును చేకూర్చుతాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె. స్వరూపరాణి అన్నారు. విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం త్రిపురాంతకంలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సమన్వయకర్త ఎన్. ఖాశింపీరా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో...

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: పేద విద్యార్థులకు చక్కటి విద్యాబోధన అందిస్తూ వారి ఉన్నతికి పునాదులు వేస్తున్న ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి స్థానికులు, పూర్వ విద్యార్థులు సహాయసహకారాలు అందించాలని ఎంఈవో పి. ఆంజనేయులు కోరారు. గురువారం మొగుళ్లపల్లెలోని పాఠశాలల్లో స్వచ్ఛభారత్, బడిరుణం తీర్చుకుందాం కార్యక్రమాలను నిర్వహించారు. పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్మాణంపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పాఠశాలల పూర్వవిద్యార్థులకు పోస్టుకార్డులు రాశారు. అనంతరం ఎస్సీ కాలనీలోని 'ఆనంద లహరి' పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దారు రత్నకుమారి, సర్పంచి నాగేంద్రబాబు, ఏఆర్సై బట్టు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాలలో...

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన చేయరాదంటూ పెద్దదోర్నాలలో విద్యార్థులు గురువారం ప్రదర్శన నిర్వహించారు. ఏకలవ్య రెసిడెన్షియల్, గిరిజన బాలుర, బాలికల గురుకుల పాఠశాలలు, వసంత జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్లేకార్డులు చేత బట్టి ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మల విసర్జనతో వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి. శ్రీనివాసులు ఆయా పాఠశాలలు, కళాశాలలకు చెందిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


త్రిపురాంతకం: జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రదర్శన


వై.పాలెం: పోస్టుకార్డులు చూపిస్తున్న చిన్నారులు


ర్యాలీ చేస్తున్న విద్యార్థులు


మాట్లాడుతున్న శామ్యూల్ జోబ్

ఆంగ్ల భాషా నైపుణ్యం పెంపుపై పోటీలు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఏపీ గిరిజన గురుకుల కార్యదర్శి దేవర వాసు ఆదేశాల మేరకు గురుకుల పాఠశాలలో జరుగుతున్న ఆంగ్లంలో స్పెల్-బీ, సైన్స్, మ్యాథ్స్ ఒలంపియాడ్ కార్యక్రమాల పోటీలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా యర్రగొండపాలెం ఏపీ గిరిజన గురుకుల పాఠశాల్లో గురువారం జిల్లా స్థాయి ఆంగ్ల స్పెల్-బీ పోటీలు జరిగాయి. వీటిని జోనల్ కో ఆర్డినేటర్ శామ్యూల్ జోబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాబుల్‌నాయక్, ఉపాధ్యాయులు నాగరాజ్యం, విజయకుమార్, మౌనిక, జాన్సన్ పాల్గొన్నారు.


వై.పాలెం వ్యవసాయ కార్యాలయంలో ఉంచిన ఫసల్ బీమా దరఖాస్తులు

ఘనంగా లూయి బ్రెయిల్ జయంతి



బ్రెయిల్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంఈవో తులసి మల్లికార్జున నాయక్, ఐఈఆర్టీ ఉపాధ్యాయులు

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: బ్రెయిలీ లిపి కర్త లూయి బ్రెయిల్ జయంతి వేడుకలను స్థానిక భవిత కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో కె. తులసి మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ చిన్నతనంలో కళ్లను కోల్పోయిన లూయి బ్రెయిల్ కష్టపడి సమాజంలో ఉన్నతమైన వ్యక్తిగా ఎదిగారని ఆయన కృషిని కొనియాడారు. అంధులకు ప్రత్యేక లిపిని కనుగొని ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అలాంటి ఉన్నతమైన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నతమైన వ్యక్తులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్టీ ఉపాధ్యాయులు బాల విజయ, వెంకటేశ్వర్లు, సీఆర్పీ చాంద్‌వలి, దివ్యాంగులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫసల్ బీమాకు వేలల్లో దరఖాస్తులు

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: 2017-18 రబీ పంటకాలంలో వేసిన పలు రకాల పంటలకు ఫసల్ బీమా యోజనలో బీమా చేసేందుకు రైతుల నుంచి వందల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. వరికి మినహా మిగతా పంటలైన జొన్న, మొక్కజొన్న, మిరప, పొద్దుతిరుగుడు పంటలకు బీమా కట్టేందుకు డిసెంబరు 31కి గడువు ముగిసింది. ఈలోపు డీడీలు తీసిన రైతులు గురువారం వరకు దరఖాస్తులు వ్యవసాయ కార్యాలయంలో అందించారు. వీటిని బీమా కంపెనీకి అప్పగించేందుకు అధికారులు పంటలవారీగా వాటిని వేరుచేస్తున్నారు. దాదాపు 2 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. అత్యధింగా మొక్కజొన్న పంటలకు బీమా చెల్లించారు.

భక్తిశ్రద్ధలతో యోగయ్య స్వామి తిరునాళ్ల


అలంకరణలో యోగయ్యస్వామి మూలవిరాట్

చెన్నంపల్లి(పుల్లలచెరువు), న్యూస్‌టుడే: మండలంలోని చెన్నంపల్లిలో గురువారం యోగయ్యస్వామి తిరునాళ్లను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి పొంగళ్లు వండి నైవేద్యాలు సమర్పించారు. అదేవిధంగా ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు ఏర్పాటుచేసిన విద్యుత్తు ప్రభలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

విద్యార్థులకు అభ్యసన సామగ్రి అందజేత

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: సాధన విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు అభ్యసన సామగ్రిని గురువారం అందజేశారు. 167 మందికి వీటిని ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో కె. తులసి మల్లికార్జున నాయక్, హెచ్.ఎం టి. రాజశేఖరరెడ్డి, సాధన విద్యాసంస్థల ప్రతినిధి కొండారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన నమూనా


క్రీడలను ప్రారంభిస్తున్న డేవిడ్‌రాజు

విద్యతోపాటు క్రీడలు ముఖ్యం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని స్థానిక ఎమ్మెల్యే డేవిడ్‌రాజు అన్నారు. జన్మభూమి సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో ఆయన క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరుగు పందెం, కబడ్డీ, ఖోఖో, షాట్‌పుట్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుభాని, పీఈటీలు, తెదెపా నాయకులు షేక్ జిలాని, వేగినాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెద్దారవీడులో...

పెద్దారవీడు, న్యూస్‌టుడే: పరిశుభ్రతతోనే ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే డేవిడ్‌రాజు అన్నారు. తంగిరాలపల్లి స్పెషల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓడీఎఫ్ నమూనాను ప్రారంభించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అచ్యుత సుబ్బారావు, ఉపాధ్యాయులు మౌలాలి, బాలాజీ నాయక్, నరసింహారావు, నాయకులు వెన్నా వెంకటరెడ్డి, సర్పంచి భూమిరెడ్డి సబ్బమ్మ పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

యర్రగొండపాలెం పట్టణం: స్థానిక భవాని హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో సిలిండర్ బుక్ చేసుకున్న వారికి శుక్ర, శనివారాల్లో సిలిండర్ సరఫరా చేయనున్నట్లు నిర్వాహకులు మహేశ్వరరెడ్డి తెలిపారు. **పెద్దదోర్నాల:** స్థానిక శివమణికంఠ భారత్ గ్యాస్ ఏజెన్సీ వినియోగదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వెంటనే సిలిండర్ సరఫరా చేయనున్నట్లు నిర్వాహకులు రావిక్రింది లక్ష్మీనరసింహారావు తెలిపారు. **పుల్లలచెరువు:** శ్రీ శ్రీనివాస భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలోని వినియోగ దారులు రీఫిల్లింగ్ కోసం సిలిండర్ బుక్ చేసుకున్న వెంటనే సిలిండర్ సరఫరా చేస్తున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు. **త్రిపురాంతకం:** స్థానిక త్రిపుర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల రెండు వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు ఎం. బాలగురవారెడ్డి తెలిపారు.

పెద్దారవీడు: స్థానిక జయదీప్ భారత్ గ్యాస్ ఏజెన్సీలో వినియోగదారులకు గ్యాస్ బుక్ చేసుకున్న వెంటనే సిలిండర్ పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.